RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

సోమవారం 15.04.2024 | సంపుటి : 10 సంచిక : 276 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్







# ఇంటింటికీ గ్యాస్

## పెట్రో ఉత్పత్తుల ధరలు తగ్గిస్తాం • మేనిఫెస్టో విడుదల చేసిన భాజపా

ముద్ర రుణ పరిమితి రూ.20 లక్షలకు పెంపు • వ్యవసాయ అవసరాల నిమిత్తం ప్రత్యేక ఉపగ్రహం

దేశ ఉత్తర, దక్షిణ, తూర్పు ప్రాంతాల్లోనూ బుల్లెట్ రైలు • జాబితాలో 14 అంశాలను చేర్చిన అధిష్టానం

అంబేడ్కర్ జయంతినాడు విడుదల చేయడం సంతోషంగా ఉంది • కీలకమైన 4 స్తంభాలపై మేనిఫెస్టో: మోదీ



దిల్లీ(జనంసాక్షి): సార్వత్రిక ఎన్నికలకు 'సంకల్ప పత్రం' పేరుతో భాజపా మేనిఫెస్టోను విడుదల చేసింది. దిల్లీలోని పార్టీ కార్యాలయంలో ప్రధాన మంత్రి మోదీ, ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, నిర్మలా సీతారామన్ దీన్ని ఆవిష్కరించారు. మోదీ గ్యారంటీ, 2047 నాటికి వికసిత భారత్ థీమ్‌తో రూపొందించారు. రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని 27 మంది సభ్యుల కమిటీ సంకల్ప పత్రాన్ని రూపొందించింది. మేనిఫెస్టో కోసం దాదాపు 15 లక్షల సలహాలు సూచనలు పరిశీలించింది. దేశ ప్రగతి, యువత, మహిళలు, పేదలు, రైతులే అజెండాగా దీనిని రూపొందించినట్లు భాజపా వర్గాలు వెల్లడించాయి. మేనిఫెస్టోలో 14 అంశాలను చేర్చారు. అందులో విశ్వ బంధు, సురక్షిత భారత్,

మిగతా 2లో..

### చరిత్ర పునరావృతం అవుతుంది

అప్పుడు 'షైన్ ఇండియా'.. ఇప్పుడు 'వికసిత్ భారత్'

ఈ సారి కూడా 2004 ఫలితాలే.. : సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి):సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సంకల్ప పత్ర పేరుతో బీజేపీ విడుదల చేసిన మేనిఫెస్టోపై సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా స్పందించారు. 'విఫలమైన బ్యాంకులో డ్రా చేసిన పోస్ట్

మిగతా 2లో..

### మాటల గారడీ

పదేళ్ల పాలనపై క్షమాపణ పత్రంలా ఉంది

భాజపా మేనిఫెస్టోపై ఇండియా కూటమి విమర్శలు

దిల్లీ(జనంసాక్షి): భాజపా లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోను తప్పుడు హామీల పత్రంగా కాంగ్రెస్ పార్టీ కొట్టిపారేసింది. గతంలో ఇచ్చిన హామీలనే ప్రధాని మోదీ నేతృత్వంలోని భాజపా ప్రభుత్వం నెరవేర్చలేకపోయిందని ఆరోపించింది. తాజాగా 'సంకల్ప పత్ర'లో పేర్కొన్న గ్యారెంటీలన్నీ మోదీ తప్పుడు హామీలకు వారెంటీలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎద్దేవా చేశారు. ఉద్యోగ కల్పన, రైతుల ఆదాయ రెట్టింపు, ధరల పెరుగుదల కట్టడి వంటి హామీలను మోదీ నెరవేర్చలేదని ఖర్గే

మిగతా 2లో..

# అన్నంత పనిచేసిన ఇరాన్

# బాంబుల మోతతో దద్దరిల్లిన ఇజ్రాయెల్

## 200లకు పైగా డ్రోన్లు, మిస్సైళ్లు, బాలిస్టిక్ క్షిపణులతో బాంబుల వర్షం



ఇజ్రయెల్‌పై దాడిని హర్షిస్తూ ఇరాన్‌వీధుల్లో ప్రజల సంబరాలు



ఇజ్రాయెల్‌లో గగనతనం నుంచి దూసుకొస్తున్న ఇరాన్ ప్రయోగించిన మిస్సైళ్లు

దాడులు చేస్తే ప్రతిదాడులకు వెరవం

ప్రత్యర్థి వ్యూహాల్ని సమర్థవంతంగా ఎదుర్కొంటాం:నెతన్యాహు

రంగంలోకి దిగిన అమెరికా..

70కిపైగా డ్రోన్లు కూల్చివేత

ఇజ్రాయెల్‌కు ఇనుప కవచంలా ఉంటామని బైడెన్ హామీ

దాడులతో ఇరాన్‌లో సంబరాలు

జెరూసలెం(జనంసాక్షి):ఇరాన్ అన్నంత పనీ చేసింది. సిరియాలోని తమ కాన్సులేట్ భవనం ఘటన తర్వాత ప్రతీకారంతో రగిలిపోతున్న ఇరాన్ చెప్పినట్లే ఇజ్రాయెల్‌పై దాడికి

మిగతా 2లో..

### సంయమనం పాటించాలి

శాంతి మార్గంలో సమస్యలను పరిష్కరించుకోవాలి

ఇజ్రాయెల్,ఇరాన్‌ల మధ్య శత్రుత్వం పెరగడం ఆందోళనకరం

భారతీయులు అప్రమత్తంగా ఉండాలి.. ఆందోళన చెందొద్దు:భారత్

2లో

# కేసీఆర్‌వి పచ్చి అబద్ధాలు:భట్టి

విద్యుత్ వ్యవస్థను చిన్నాభిన్నం చేసింది మీరే..

తిరిగి మాపై విమర్శలా? • డిప్యూటీ సీఎం ఆగ్రహం



ఖమ్మం(జనంసాక్షి): విద్యుత్ రంగాన్ని భ్రష్టు పట్టించిన కేసీఆర్.. చేవెళ్ల సభలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. ఖమ్మంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని రూ.7 లక్షల కోట్ల అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. అదనంగా ఎకరం భూమికి కూడా నీరు ఇవ్వని కాళేశ్వరానికి ఏడాదికి రూ.10 వేల కోట్ల విద్యుత్ బిల్లులు కట్టేలా చేశారని ఆరోపించారు. "ఒక్క గంట కూడా కరెంట్ పోకుండా సరఫరా చేస్తున్నాం. యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ ప్లాంట్లలో అవినీతికి పాల్పడ్డారు. కమిషన్ల కోసం కక్కుర్తిపడి విద్యుత్ రంగాన్ని భ్రష్టు పట్టించారు. విద్యుత్ వ్యవస్థను అల్లకల్లోలం చేసి.. తిరిగి మాపై విమర్శలు చేస్తారా" అని మండిపడ్డారు.


### అంబేడ్కర్‌కు సీఎం నివాళులు



అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని సీఎం రేవంత్‌రెడ్డి నివాళులర్పించారు. ట్యాంక్‌బండ్‌పై ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేశారు. ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేందర్, పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు

# విపక్షాలకు ఐక్యత లేకపోవడం వల్లే

బలహీనపడుతున్నాయ్ : ప్రముఖ ఆర్థికవేత్త గ్రహీత అమర్త్య సేన్



కోల్‌కతా(జనంసాక్షి): ఐకమత్యం లేకపోవడం వల్లే భారత్‌లో విపక్షాలు బలహీనపడ్డాయని ప్రముఖ ఆర్థికవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్య సేన్ అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి అనేక సంస్థాగత సమస్యలు ఉన్నాయని.. వాటిని పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వార్తాసంస్థ పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆదివారం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కులగణన పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశమే అని అమర్త్య సేన్ అన్నారు. కానీ, అంతకంటే ముందు మెరుగైన విద్య, ఆరోగ్య సంరక్షణ, లింగ సమానత్వం వంటి అంశాల్లో వెనుకబడిన వారికి మరింత సాధికారత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. భారత్ వంటి ప్రజాస్వామ్య దేశ పౌరుడినైనందుకు చాలా గర్విస్తున్నానని తెలిపారు. కానీ, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి ఇంకా చాలా కృషి జరగాలన్నారు.

మిగతా 2లో..

# పదేళ్ల హామీలు నీటిమూటలేనా?

ఇప్పుడు మళ్లీ కొత్త హామీలతో మోసం చేస్తున్న ప్రధాని మోదీ

కేంద్ర వైఫల్యాలపై చేపట్టిన నిరసన దీక్షలో మంత్రి పొన్నం విమర్శలు



కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి): 10 సంవత్సరాలు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రానికి చేసిన అన్యాయంపై , కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం రోజు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిరసన దీక్ష చేపట్టడం జరిగింది. పొన్నం ప్రభాకర్ మొదట అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ... భారత రాజ్యాంగం నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ జయంతి ఆదివారం రోజున ఈ దీక్ష చేపట్టడం జరిగిందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, బిఆర్ఎస్ నాయకుడు కేటీఆర్ కాంగ్రెస్ గ్యారంటీ ల గురించి అడుగుతున్నారని మేము అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అయింది. మీరు 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఇచ్చిన హామీలు ప్రజలకు తెలవడానికి ఆదివారం రోజు ఈ దీక్ష చేస్తున్న అని తెలిపారు.బిజెపి వారు అధికారంలోకి వస్తే నల్లధనాన్ని బయటకు తీసుకువచ్చి15 లక్షల రూపాయలు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని చెప్పి జమ చేయకుండా ప్రజలను మోసం చేసింద్రు అని దేశంలో రైతులకు పెన్షన్ ఇస్తామన్నారు. రైతులకు సంబంధించి నల్ల చట్టాలను

మిగతా 2లో..

మే 10 కల్లా పూర్తిస్థాయిలో

# భారత బలగాలు వెనక్కి

అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు వెల్లడి



మాలె(జనంసాక్షి): మాల్దీవుల నుంచి భారత్ సైనికులు వెనక్కి వచ్చే కార్యక్రమం కొనసాగుతోంది. ఈ క్రమంలో రెండో విడతగా మన బలగాలు వెనక్కి వచ్చాయి. వీరిలో భారత్ బహుమతిగా ఇచ్చిన హెలికాప్టర్‌లో విధులు నిర్వహిస్తున్న సైనిక సిబ్బంది ఉన్నట్లు ఆ దేశ అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు వెల్లడించారు. "ఇప్పటికే మొదటి బృందం వెళ్లిపోయింది. ఏప్రిల్ 9న రెండో విడతలో మరో సైనికుల బృందం ఉపసంహరించుకుంది. ఇక ఒక బృందం మాత్రమే ఉంది. ఇరు దేశాలు గతంలో చేసుకున్న ఒప్పందం ప్రకారం వాళ్లు కూడా మే 10లోపు వెళ్లిపోతారు" అని అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు పేర్కొన్నట్లు స్థానిక

మిగతా 2లో..

నటుడు సల్మాన్‌ఖాన్ ఇంటి వద్ద

# కాల్పుల కలకలం

నాలుగు రౌండ్ల కాల్పులు జరిపిన ఇద్దరు దుండగులు



ముంబయి(జనంసాక్షి): ప్రముఖ బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్ ఇంటి వద్ద కాల్పులు కలకలం సృష్టించాయి. ఇద్దరు దుండగులు నాలుగు రౌండ్ల కాల్పులు జరిపారు. ముంబయిలో సల్మాన్ నివాసముండే బాంద్రా ప్రాంతంలోని గెలాక్సీ అపార్ట్‌మెంట్స్ ముందు ఈ ఘటన జరిగింది. ఆదివారం తెల్లవారుజామున

మిగతా 2లో..

# ఎన్ఐఏ కస్టడీలో బెంగళూరు పేలుళ్ల నిందితులు

ఫోన్ రిపేరుకు ఇచ్చి పోలీసులకు చిక్కిన వైనం

బెంగళూరు(జనంసాక్షి): బెంగళూరులోని రామేశ్వరం కెఫే బాంబు పేలుడు కేసులో ఇద్దరు కీలక నిందితులను జాతీయ విచారణ సంస్థ ఇటీవల అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అయితే,

మిగతా 9లో..






# గేట్లెత్తేద్దాం

• కాంగ్రెస్‌పార్టీలోకి ఎవరు వచ్చినా చేర్చుకుందాం • ముఖ్య నేతల నిర్ణయం

• 15 ఎంపీ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా వ్యూహాలు

హైదరాబాద్(జనంసాక్షి) తెలంగాణలో 15 ఎంపీ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ నేతలు వ్యూహాలు రచిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం రాత్రి హైదరాబాద్ చేరుకున్న ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నోవాటెల్‌లో పార్టీ ముఖ్యనేతలతో సమావేశమయ్యారు. తాజా రాజకీయ పరిణామాలు, ప్రచార వ్యూహాలపై చర్చించారు. వచ్చే నెల రోజుల్లో లోక్‌సభ ఎన్నికల ప్రచారం ఎలా ఉండాలి, ఏ ఏ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనే అంశాలపై దిశానిర్దేశం చేశారు. కొత్తగా పార్టీలోకి ఎవరు వచ్చినా చేర్చుకోవాలని, స్థానిక నేతలతో సంప్రదించాలని సమావేశంలో నిర్ణయించారు."కాంగ్రెస్‌లోకి వచ్చే నేతలను అడ్డుకోవద్దు. జిల్లా స్థాయిలో చేరికలకు నియంతలా కొందరు అడ్డొస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల వేళ పార్టీ

మిగతా 9లో..

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
15.04.2024

# పదేళ్ల హామీలు నీటిమూటలేనా?

తీసుకువస్తా అని చెప్పి ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు దీక్ష చేస్తే 1000 మంది రైతులు చనిపోతే స్పందించని వారు ఈరోజు ఏ ముఖం పెట్టుకొని రైతుల గురించి మాట్లాడుతున్నారని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, రెండు కోట్ల ఉద్యోగాలు ఇచ్చిండా అని ఈరోజు ఈ దీక్ష ద్వారా అడుగుతా ఉన్ననని కాంగ్రెస్ పార్టీ పంచవర్ష ప్రణాళికల ద్వారా పరిశ్రమలు తీసుకువస్తే ఈరోజు ఆదానే అంబానీలకు దార దత్తం చేస్తా ఉన్నారని తెలంగాణ అమరవీరుల గురించి పార్లమెంటులో మోడీ అవమానకరంగా మాట్లాడుతుంటే పార్లమెంటులో ఉన్న నువ్వెందుకు నోరు మెదపలేదు బండి సంజయ్, బిజెపి ప్రభుత్వ హయాంలో తెలంగాణ విభజన హామీలు అమలు కాలేదు. స్వాతంత్రం వచ్చిన తర్వాత వస్త్ర పరిశ్రమపై 12 శాతం జీఎస్టీ వేసిన ప్రభుత్వ ఏదైనా ఉందంటే అది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే అన్నారు. ఎస్ఐడిపి కింద అనేక రాష్ట్రాలకు నిధులు వస్తే స్థానిక పార్లమెంటు సభ్యుడు మాత్రం ఒక్క రూపాయి కూడా తీసు కురాలేదని నా తల్లి గురించి మాట్లాడిన బండి సంజయ్ ఆయన సమాధి ఆయనే కట్టుకుండన్నారు. నేను పార్లమెంటు సభ్యుడుగా ఉన్న సమయంలో పాస్పోర్టు కార్యాలయం, తిరుపతికి రైలు, ఎఫ్ఎం రేడియో స్టేషన్, కేంద్రీయ విద్యాలయం, మోడల్ స్కూల్ తీసుకువచ్చిన, నువ్వు ఏం తీసుకోవచ్చావో ప్రజలకు చెప్పి ఓట్లు అడుగు బండి సంజయ్ నిన్ను అధ్యక్ష పదవి నుండి తప్పించడానికి కారణం నీవు చేసిన అవినీతి కాదా? ఈరోజు చేసే ఈ దీక్ష బిజెపి 10 సంవత్సరాల తెలంగాణ ప్రయోజనాలు కాపాడటానికి ఆకాంక్షకు అనుగుణంగా ఏమి చేసినారో చర్చకు సిద్ధమా అని అడుగుతా ఉన్నాను. బిజెపికి.2014 సంవత్సరంలో 105 సీట్లకు డిపాజిట్లు రాలేదు, 2018 లో 100 సీట్లకు డిపాజిట్లు రాలేదు, అలాంటిది కాంగ్రెస్ పార్టీతోనా మీకు పోటీ అని శ్రీరాముడు పేరుతో ఇంటింటికి అక్షింతలు పంచుతూ దేవుడి పేరుతో ఓట్లు అడిగి రాజకీయం చేయడం ఎంత వరకు సబబు అన్నారు. కాంగ్రెస్ పార్టీ త్యాగాల పార్టీ దేశ ఐక్యత కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించిన్రు మీరేం చేసింద్రు చెప్పండి. బండి సంజయ్ నువ్వు చేసిన పని ఒక్కటి చూపించు, నేను చేసిన 20 పనులు చూపిస్తా అన్నారు. బిజెపి తెలంగాణ విధానాన్ని వ్యతిరేకించిన పార్టీ తెలంగాణకు నిధులు ఇవ్వలేదని బండి సంజయ్ హిందూ గాడ్ని అని చెప్పుకుంటాడు కానీ ముక్క చుక్క లేనిదే ఆయనకు రోజు గడవదన్నారు. దేశంలోనే అన్ని దేవాలయాలకు నిధులు ఇస్తే ఉమ్మడి జిల్లాలోని వేములవాడ, కొండగట్టు, ధర్మపురి, కాళేశ్వరం దేవాలయాలకు బండి సంజయ్ ఎందుకు నిధులు తీసుకురాలేదన్నారు. ఈ నిరసన దీక్ష లో మానకొండూరు శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ , వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్, కోడూరి సత్యనారాయణ గౌడ్, జిల్లా ఇన్చార్జి నరసింహారెడ్డి, పురుమల్ల శ్రీనివాస్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఒడితల్ల ప్రణవ్ బాబు, వైద్యుల అంజన్ కుమార్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్, పులి ఆంజనేయులు గౌడ్, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, పడాల రాహుల్, మునిగంటి అనిల్, నాయక్, లింగంపల్లి బాబు, ఆకారపు భాస్కర్ రెడ్డి, సంగీతం శ్రీనివాస్, ఎం. రాజేందర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## నటుడు సల్మాన్‌ఖాన్ ఇంటి వద్ద కాల్పుల కలకలం

5 గంటల సమయంలో తమకు సమాచారం అందినట్లు పోలీసులు వెల్లడించారు. క్రైం బ్రాంచితో పాటు స్థానిక పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. ఫోరెన్సిక్ నిపుణులు సైతం అక్కడికి చేరుకున్నారు.గత ఏడాది మార్చిలో సల్మాన్‌ను బెదిరిస్తూ ఆయన ఆఫీసుకు ఈమెయిల్స్ వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన ముంబయి పోలీసులు.. గ్యాంగ్‌స్టర్లు లారెన్స్ బిష్ణోయ్, గోల్డీ బ్రార్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. వీరు టార్గెట్ చేసిన జాబితాలో సల్మాన్ పేరున్నట్లు ఎన్ఐఏ వెల్లడించింది. కృష్ణజింకలను వేటాడిన కేసు విచారణ జరుగుతున్న సమయంలో బిష్ణోయ్‌ల మనోభావాలను సల్మాన్ దెబ్బతీశారంటూ 2018లో లారెన్స్ బిష్ణోయ్ వ్యాఖ్యానించాడు. ఇదే విషయంపై ఆయనకు మెయిల్‌లో బెదిరింపులు వచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. 2023 ఏప్రిల్‌లోనూ ఇదే తరహా బెదిరింపుల రావటంతో మహారాష్ట్ర ప్రభుత్వం ఆయన 'ఎక్స్' గ్రేడ్ భద్రతను 'జ+'గా అప్‌గ్రేడ్ చేసింది. దీంతో ఇద్దరు సాయుధ గార్డులు సల్మాన్‌కు నిత్యం భద్రతగా ఉంటున్నారు.

## వీఐపీల భద్రతా వైఫల్యాలపై వివరాలివ్వండి


### కేంద్ర ఎన్నికల సంఘం ఆరా

**అమరావతి(జనంసాక్షి):** సీఎం జగన్‌పై రాయి దాడి ఘటనపై కేంద్ర ఎన్నికల సంఘం ఆరా తీసింది. ఘటనకు సంబంధించి వివరాలు కోరినట్టు సమాచారం. వీఐపీల భద్రతలో వరుస వైఫల్యాలపై కేంద్రం ఎన్నికల సంఘం దృష్టి సారించినట్టు తెలుస్తోంది.చిలకలూరిపేటలో ప్రధాని సభ, సీఎం రోడ్ షోలో భద్రతా వైఫల్యంపై ప్రశ్నలు సంధించినట్టు తెలుస్తోంది. రాజకీయ హింసాత్మక ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈసీ సూచించింది. ప్రధాని సభలో భద్రతా వైఫల్యంపై ఇప్పటికే ఐజీ, ఎస్పీపై బదిలీ వేటు పడిన విషయం తెలిసిందే. జగన్ రోడ్ షోలో భద్రతా వైఫల్యంపై అధికారులపై చర్యలు తీసుకునే అవకాశమున్నట్టు తెలుస్తోంది.రాయి దాడి ఘటనపై విజయవాడ సీపీ.. ఈసీకి నివేదిక సమర్పించారు. దర్యాప్తునకు 20 మంది సిబ్బందితో ఆరు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని, టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో దర్యాప్తు జరుగుతోందని పేర్కొన్నారు. ఘటనా స్థలంలో సీసీ ఫుటేజీ పరిశీలించిన పోలీసులు.. సెల్ టవర్ డేటాను కూడా సేకరిస్తున్నారు.

## కోటా హాస్టల్‌లో అగ్నిప్రమాదం

### ఏడుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలు

**కోటా(జనంసాక్షి):** రాజస్థాన్, కోటాలోని కున్హాడీ వద్ద ఉన్న ఓ హాస్టల్‌లో ఆదివారం ఉదయం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ట్రాన్స్‌ఫార్మర్‌లో షాట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగడంతో ఏడుగురు విద్యార్థులు తీవ్రంగా గాయపడినట్లుగా అధికారులు తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ప్రమాదం జరిగిన సమయంలో హాస్టల్‌లోని 61 గదుల్లో సుమారుగా 75 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ ఘటన ఉదయం 6గంటలకు చోటుచేసుకుంది. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ట్రాన్స్‌ఫార్మర్ పేలడంతో మంటలు నిమిషాల్లో హాస్టల్‌లోని మూడు అంతస్తులకు వ్యాపించాయి. ఒక్కసారిగా మంటలు, పొగలు వ్యాపించడంతో భయభ్రాంతులకు గురైన విద్యార్థులు తప్పించుకోవడానికి పరుగులు పెట్టారు. మరికొందరు విద్యార్థులు తమను తాము రక్షించుకోవడానికి మొదటి, రెండో అంతస్తులోని బాల్కనీ నుంచి దూకడంతో గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మిగిలిన విద్యార్థులను రక్షించారు. అగ్నిమాపక యంత్రాలు 3గంటల పాటు శ్రమించి మంటలను ఆర్పివేశాయి. ఆరుగురు విద్యార్థులకు కాలిన గాయాలవ్వగా, ఓ విద్యార్థి మొదటి అంతస్తు బాల్కనీ నుంచి దూకేందుకు ప్రయత్నిస్తున్నప్పుడు గాయపడినట్లు పోలీసులు తెలిపారు. స్వల్పగాయాలతో బయట పడిన వారికి ప్రాథమిక చికిత్స అందించామన్నారు.



# బాంబుల మోతతో దద్దరిల్లిన ఇజ్రాయెల్

దిగింది. ఆపరేషన్ ట్రూ ప్రామిస్ పేరుతో 200కుపైగా కిల్లర్ డ్రోన్లు, బాలిస్టిక్ మిస్సైళ్లు, క్రూయిజ్ క్షిపణులతో విరుచు కుపడింది. ఇరాక్ గగనతలం నుంచి ఇజ్రాయెల్‌వైపుగా అవి దూసుకెళ్లాయి. అయితే కొన్నింటిని మధ్యప్రాచ్యంలోని అమెరికా దళాలు మధ్యలోనే కూల్చి వేయగా మరికొన్నింటిని సిరియా, జోర్డాన్ గగనతలం మీదుగా ఇజ్రాయెల్ నేలమట్టం చేసినట్లు తెలుస్తున్నది. ఇక ఇజ్రాయెల్ ఎయిరోస్పేస్‌పై మరికొన్నింటిని ఆ దేశ గగనతల రక్షణ వ్యవస్థ అడ్డుకుంది. దీంతో జెరూసలెం లో ఉన్న అలారంలు మార్మోగాయి. గగణ తలం నుంచి గగణ తలంలోకి మిస్సైళ్లను తమ భూభాగంపైకి ప్రయోగించినట్లు ఇజ్రాయెల్ ఆర్మీ ప్రకటించింది. అయితే వాటిని నిలువరించామని పేర్కొంది. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపింది.ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇజ్రాయెల్, జోర్డాన్, లెబనాన్, ఇరాక్ తమ గగనతలాలను మూసివేశాయి. సిరియా, జోర్డాన్ దేశాలు తమ వైమానిక దళాలను అప్రమత్తం చేశాయి. కాగా, ఇజ్రాయెల్‌పై దాడిని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ ఖండించారు. ప్రపంచం మరో యుద్ధాన్ని భరించే స్థితిలో లేదని తేల్చిచెప్పారు. ఇరు దేశాలు తక్షణమే కాల్పుల విరమణ పాటించాలన్నారు. ఐరాస భద్రతా మండలి అత్యవసర సమావేశానికి పిలుపునిచ్చారు.ఐరాస చార్టర్‌లోని ఆర్టికల్ 51 ప్రకారమే తాము దాడి చేసినట్లు తెలిపింది. మళ్లీ ఇజ్రాయెల్, అమెరికాలు తమపై దాడులు చేస్తే మాత్రం ఈసారి పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది. ఈ దాడుల నేపథ్యంలో ఇరాన్ ప్రజలు సంబరాలు చేసుకున్నారు. ఇరాన్ జాతీయ జెండాలు పట్టుకుని రహదారులపై ర్యాలీలు నిర్వహించారు.

**దాడులు చేస్తే ప్రతిదాడులకు వెరవం:నెతన్యాహు**

ఇరాన్ దాడులపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహు ఘాటుగా స్పందించారు. శనివారం డ్రోన్‌లు, మిసైళ్లతో ఇజ్రాయెల్‌పై ఇరాన్ జరిపిన దాడులను తిప్పికొట్టామని ఆయన చెప్పారు. ఇరాన్ దాడుల నేపథ్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన వార్ క్యాబినెట్ భేటీకి వెళ్లే ముందు నెతన్యాహు మాట్లాడారు. ఇరాన్ దాడులను తాము సమర్థంగా అడ్డుకున్నామని, తమ దేశంపైకి పంపిన డ్రోన్‌లను కూల్చేశామని, తాము కలిసికట్టుగా గెలుస్తామని వ్యాఖ్యానించారు.'మేం అడ్డుకున్నాం. కూల్చివేశాం. కలిసికట్టుగా గెలుస్తాం' అని నెతన్యాహు అన్నారు. ఇరాన్ డ్రోన్‌లు, మిసైళ్లను అమెరికా, బ్రిటన్ సహకారంతో కూల్చివేసిన సందర్భాన్ని గుర్తుచేస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ ఏ క్షణమైనా ప్రత్యక్ష దాడులకు దిగవచ్చు అనే విషయాన్న పసిగట్టి తాము కొన్నేళ్లుగా సిద్ధమవుతున్నామని చెప్పారు. మా రక్షణ వ్యవస్థను విస్తరించామని తెలిపారు.'ఇరాన్ ఏ క్షణమైనా ప్రత్యక్ష దాడులకు పాల్పడవచ్చనే ఉద్దేశంతో మేం ఆ దాడులను తిప్పికొట్టేందుకు సిద్ధమై ఉన్నాం. ఇటీవల మా సన్నద్ధతను మరింత తీవ్రం చేశాం. మా రక్షణ వ్యవస్థను విస్తరించాం. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధమయ్యాం. ఇప్పుడు ఇజ్రాయెల్ బలంగా ఉంది. ఇజ్రాయెల్ సైన్యం బలంగా ఉంది. ఇజ్రాయెల్ ప్రజలు బలంగా ఉన్నారు' అని నెతన్యాహు వ్యాఖ్యానించారు. తమకు హాని తలపెట్టే వారికి తాము తిరిగి హాని చేసేందుకు సిద్ధమని హెచ్చరించారు.కాగా శనివారం అర్ధరాత్రి ఇరాన్.. ఇజ్రాయెల్‌పై వందల కొద్ది డ్రోన్‌లు, మిసైళ్లతో దాడులు జరిపింది. సిరియాలోని ఇరాన్ రాయబార కార్యాలయంపై ఇటీవల ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇరాన్ మిలిటరీ ఉన్నతాధికారులు మరణించారు. దానికి ప్రతీకారంగా ఇజ్రాయెల్‌పై ఇరాన్ డ్రోన్‌లు, మిసైళ్లతో దాడులకు దిగింది. ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. దీంతో పశ్చిమాసియాపై యుద్ధ మేఘాలు ఉరుముతున్నాయి.ఇజ్రాయెల్‌కు రక్షణగా ఉంటామని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తాజాగా ప్రకటించారు. "భీకర దాడులను ఎదుర్కొని శత్రువును ఓడించడంలో ఇజ్రాయెల్ అద్భుతమైన సామర్థ్యాన్ని చూపించిందని నేను నెతన్యాహుకు తెలిపాను. దీంతో శత్రువులు తనను ఏమీ చేయలేరని వెల్లడించినట్లైంది. మేం ఇజ్రాయెల్‌కు ఉక్కుకవచంలా ఉండటానికి కట్టుబడి ఉన్నాం. ఇరాన్ ప్రయోగించిన అన్ని డ్రోన్లు, క్షిపణులను కూల్చివేయడానికి సాయం చేశాం. మా సైనికులు అసాధారణ నైపుణ్యాలను ప్రదర్శించారు. భవిష్యత్తులో కూడా దీనిని కొనసాగిస్తాం. ఈ దాడులను నేను ఖండిస్తున్నాను' అని పేర్కొన్నారు. అంతకు ముందే.. ఆయన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో టెలిఫోన్‌లో మాట్లాడారు. దీంతోపాటు జీ7 దేశాధినేతలతో కూడా బైడెన్ సంభాషించనున్నారు. ఇరాన్ దాడిపై సమన్వయంతో దౌత్యమార్గంలో స్పందించే అంశంపై చర్చించే అవకాశం ఉంది. ఇజ్రాయెల్ నేతలతో తన బృంద సభ్యులు టచ్‌లో ఉంటారని పేర్కొన్నారు.ఇరాన్ దాదాపు 300 డ్రోన్లు, క్షిపణులను ప్రయోగించిందని ఇజ్రాయెల్ పేర్కొంది. వాటిల్లో అతి స్వల్ప సంఖ్యలో మాత్రమే తమ భూభాగాన్ని తాకాయని వెల్లడించింది. ఈ దాడిలో దక్షిణ ఇజ్రాయెల్‌లోని ఐడీఎఫ్ స్థావరం తీవ్రంగా దెబ్బతినగా.. ఒక వ్యక్తి గాయపడ్డాడు. ఇరాన్ తన భూభాగంపై నుంచి నేరుగా ఇజ్రాయెల్‌పై దాడి చేయడం ఇదే తొలిసారి.తాజాగా ఇరాన్ దాడిపై ఐరాసలో ఆ దేశ శాశ్వత ప్రతినిధి అమీర్ సయీద్ ఇర్వానీ మాట్లాడుతూ "అవసరమైన ప్రతిసారి మాకు ఉన్న ఆత్మరక్షణ హక్కును వినియోగించుకుంటాం. ఇజ్రాయెల్ ప్రభుత్వం ఏదైనా సైనిక దుస్సాహసానికి పాల్పడితే ఈ సారి స్పందన మరింత బలంగా ఉంటుంది" అని హెచ్చరించారు

## సంయమనం పాటించాలి

ఇజ్రాయెల్‌పై ఇరాన్ డ్రోన్‌లను ప్రయోగించడంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తత వాతావారణం నెలకొంది. దీంతో అక్కడున్న మన దేశ పౌరులపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది.ఈ క్రమంలోనే భారతీయులు అప్రమత్తంగా ఉండాలంటూ పలు సూచనలు జారీ చేసింది. టెల్అవీవ్–టెహ్రాన్ మధ్య శత్రుత్వం పెరగడంపై ఆందోళన చెందుతున్నట్లు న్యూఢిల్లీలో విదేశాంగ శాఖ పేర్కొంది.దాడుల నేపథ్యంలో ఆందోళన చెందొద్దని పౌరులకు ధైర్యం చెప్పింది. స్థానిక అధికారులు జారీ చేసిన భద్రతా ప్రొటోకాల్‌ను అనుసరించాలని సూచించింది. ఇజ్రాయెల్‌లోని భారత రాయబార కార్యాలయం హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించి తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరింది.పశ్చిమాసియాలోని ప్రస్తుత పరిస్థితులను మన విదేశాంగశాఖ జాగ్రత్తగా గమనిస్తోంది. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య పెరుగుతున్న ఘర్షణ వాతావరణంపై ఆందోళన వ్యక్తం చేసిన భారత్.. ఇరుదేశాలు సంయమనంతో శాంతి మార్గంలో సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చింది. ఈ ప్రాంతంలో భద్రత, స్థిరత్వం ఎంతో ముఖ్యమని.. దౌత్య మార్గంలో ముందుకు సాగడమే మేలని హితవు పలికింది. మరోవైపు.. హర్మూజ్ జలసంధి సమీపంలో స్వాధీనం చేసుకున్న నౌకలోని 17 మంది భారతీయుల విడుదల కోసం ఇరాన్ అధికారులతో సంప్రదింపులు జరుపుతోంది. ఇరాన్ చర్యపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇజ్రాయెల్‌కు తమ మద్దతు తెలియజేశారు. తాము టెల్అవీవ్‌కు పూర్తి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తమ పౌరులను రక్షించుకునేందుకు ఎలాంటి చర్యలకైనా వెనకాడబోమన్నారు. ఇరాన్ దుందుడుకు చర్యకు ప్రతిస్పందనకు సంబంధించి చర్చించేందుకు జీ7 సభ్య దేశ నేతలతో త్వరలో భేటీ కానున్నట్లు బైడెన్ తెలిపారు.

## చరిత్ర పునరావృతం అవుతుంది

డేటెడ్‌చెక్ గా మేనిఫెస్టో ఉందని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. 2004లో షైన్ ఇండియానే ఇప్పుడు వికసిత్ భారత్‌గా తీసుకువస్తున్నారన్నారు. అయితే అప్పుడు ప్రజలు సోనియాగాంధీ నాయకత్వంలో తిరస్కరించారని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా రెండు దఫాల్లో విఫలమైన బీజేపీని రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ప్రజలు వ్యతిరేకిస్తున్నారని, కాంగ్రెస్ ప్రజల కష్టాలను తీరుస్తుందని రేవంత్ పేర్కొన్నారు. దేశంలో 20 ఏళ్ల కిందటి చరిత్ర పునరావృతమవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు. ఈసారి బీజేపీ ఓడిపోతుందని, ఇండియా కూటమి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈసారి బీజేపీ ప్రకటించిన మేనిఫెస్టో చెల్లని బ్యాంకు ఇచ్చిన చెక్కులా ఉందని ఆయన ఎద్దేవా చేశారు.2004లో షైన్ ఇండియా మేనిఫెస్టోతో పోటీకి దిగిన బీజేపీ, ఇప్పుడు 2024లో వికసిత్ భారత్ పేరుతో అదే పాత ప్రయోగం చేసింది. అప్పుడు వరుసగా రెండుసార్లు అధికారంలో ఉన్న కమలం పాలనను సోనియాగాంధీ నేతృత్వంలో దేశ ప్రజలు తిరస్కరించారు. ఇప్పుడు కూడా అప్పుడున్న పరిస్థితి పునరావృతమవుతుంది. అప్పటి లాగే వరుసగా రెండుసార్లు అధికారంలో ఉన్న కాషాయ పార్టీని తిరస్కరించి, రాహుల్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్?ను గెలిపిస్తారు. అప్పుడే తమ కష్టాలు తీరుతాయని ప్రజలు ఆశగా చూస్తున్నారు అని అన్నారు.

## మాటల గారడీ

తెలిపారు. పైగా వీటన్నింటినీ 2047కు వాయిదా వేస్తున్నారని ఆరోపించారు. గత పదేళ్ల పాలనలో యువత, రైతులు సహా దేశ ప్రజల ప్రయోజనాల కోసం మోదీ ఏమీ చేయలేదని విమర్శించారు. యువత ఉపాధి అవకాశాల కోసం ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు. నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. వీటి పరిష్కారంపై భాజపా మేనిఫెస్టోలో (ఏఖ ఓజీనితిటవబబినీ) ఒక్క హామీ లేదని ఆరోపించారు.2014 మేనిఫెస్టోలో నల్లధనాన్ని వెనక్కి తీసుకొస్తామని మోదీ హామీ ఇచ్చారని కాంగ్రెస్ అధికార ప్రతినిధి పవన్ ఖేడా అన్నారు. కానీ, చివరకు ఎన్నికల బాండ్లను తీసుకొచ్చారని ఎద్దేవా చేశారు. ఈశాన్య భారత్‌లో భద్రతను కట్టుదిట్టం చేస్తామని భాజపా హామీ ఇచ్చిందని.. కానీ, అక్కడ ప్రస్తుతం హింస చెలరేగుతోందన్నారు. 100 జిల్లాల్లో పేదరికాన్ని పూర్తిగా తొలగిస్తామన్న గత హామీని పూర్తిగా విస్మరించారన్నారు. 'ప్రపంచ ఆకలి సూచీ'లో భారత్ స్థానమే అందుకు నిదర్శనమన్నారు. ఈ నేపథ్యంలో భాజపా తప్పుడు హామీలపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు.ఎలాంటి సంప్రదింపులు లేకుండా కేవలం 13 రోజుల్లోనే భాజపా మేనిఫెస్టోను రూపొందించిందని కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనేత్ ఆరోపించారు. మోదీ ప్రభుత్వం 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చిందనే వాదనలో వాస్తవం లేదన్నారు. భాజపా తప్పుడు హామీలతో ప్రజలు విసిగి పోయారని.. కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమయ్యారని చెప్పుకొచ్చారు.






# ఇంటింటికీ గ్యాస్

సమృద్ధ భారత్, ఈజ్ ఆఫ్ లివింగ్, గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, సాంస్కృతిక వికాసం, సుపరిపాలన, స్వస్థ భారత్, అత్యుత్తమ శిక్షణ, క్రీడావికాసం, సంతులిత అభివృద్ధి, సాంకేతిక వికాసం, సుస్థిర భారత్ ఉన్నాయి.

**కీలకమైన 4 స్తంభాలపై భాజపా మేనిఫెస్టో: మోదీ**

కీలకమైన నాలుగు స్తంభాలపై భాజపా మేనిఫెస్టో 'సంకల్ప పత్ర'ను తయారు చేశామని ప్రధాని మోదీ అన్నారు. గరీబ్, యువశక్తి, అన్నదాత, నారీశక్తిని దృష్టిలో ఉంచుకొని దీన్ని రూపొందించారని చెప్పారు. దేశ యువత ఆకాంక్షలను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. అంబేడ్కర్ జయంతి రోజున మేనిఫెస్టోను విడుదల చేస్తుండడం సంతోషంగా ఉందన్నారు. చైత్ర నవరాత్రులు కొనసాగుతున్న సమయంలో ఆవిష్కరించడం ఆశీర్వాదంగా భావిస్తున్నామన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మోదీ, హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సహా పార్టీ ప్రముఖులంతా ఆయనకు నివాళులర్పించారు. భాజపా మేనిఫెస్టో కోసం యావత్తు దేశం వేచిచూసిందని మోదీ అభివర్ణించారు. పదేళ్లలో తమ ప్రభుత్వం సాధించిన పురోగతే అందుకు కారణమన్నారు. రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని కమిటీ మేనిఫెస్టో కోసం చేసిన కృషిని అభినందించారు. దేశం నలుమూలల నుంచి సలహాలు, సూచనలు పంపిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. మౌలిక వసతుల అభివృద్ధి, ఉద్యోగ కల్పన, అంకురాలకు మద్దతు, వివిధ రంగాల్లో గ్లోబల్ సెంటర్ల ఏర్పాటుపై 'సంకల్ప పత్ర'లో దృష్టి సారించామన్నారు. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశామన్నారు. వారందరూ మరింత ఉన్నతస్థితికి చేరేందుకు మద్దతు కొనసాగిస్తామన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలో దేశం పదేళ్లుగా అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోందని భాజపా జాతీయాధ్యక్షుడు జెపీ నడ్డా అన్నారు. వచ్చే ఐదేళ్లు కూడా దాన్ని కొనసాగిస్తామని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్తున్నామని చెప్పారు. అందరి సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యమని తాము విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి రోజు మేనిఫెస్టోను విడుదల చేయడం సంతోషంగా ఉందని నడ్డా అన్నారు. సామాజిక న్యాయం కోసం ఆయన జీవితాంతం పోరాడారని కొనియాడారు. ఆయన సూచించిన మార్గంలోనే తమ పార్టీ నడుస్తోందన్నారు. 2014లో అధికారంలోకి రాగానే భాజపా (ఏఖ) సర్కార్ పేదల కోసమే పనిచేస్తుందని మోదీ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. వచ్చే ఐదేళ్లు ఎలా పనిచేస్తామో తమ మేనిఫెస్టో చెబుతుందన్నారు.మోదీ హామీలను ప్రజలు 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారంగా భావిస్తున్నారని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభివర్ణించారు. అధికరణ 370 రద్దు, రామమందిర నిర్మాణం సహా పదేళ్లలో అనేక అభివృద్ధి పథకాలు చేపట్టామన్నారు. రాజ్‌నాథ్ నేతృత్వంలోని కమిటీయే మేనిఫెస్టోను రూపొందించిన విషయం తెలిసిందే. మొత్తం 15 లక్షల సూచనలు అందాయని ఆయన వెల్లడించారు.

**మేనిఫెస్టోలోని కీలక అంశాలు..**

70 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం
మూడు కోట్ల ఇళ్ల నిర్మాణం
మరో ఐదేళ్లు ఉచిత రేషన్
పైప్‌లైన్ ద్వారా ఇంటింటికీ వంటగ్యాస్
ముద్ర రుణాల పరిమితి రూ.20 లక్షలకు పెంపు
దివ్యాంగుల ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణం
ట్రాన్స్‌జెండర్లకు సైతం ఆయుష్మాన్ భారత్
వృద్ధుల కోసం ఆయుష్ శిబిరాల నిర్వహణ
పుణ్యక్షేత్రాల పర్యటనల కోసం రాష్ట్ర ప్రభుత్వాల సాయంతో వృద్ధులకు చేయూత
మూడు కోట్ల మంది మహిళలను లక్షాధికారులుగా మార్చే ప్రణాళిక
పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ద్వారా ఉచిత విద్యుత్తు
డెయిరీ సహకార సంఘాల సంఖ్య పెద్ద సంఖ్యలో పెంపు
కూరగాయల సాగు, వాటి నిల్వ కోసం కొత్త క్లస్టర్లు
మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం
మత్స్య ఉత్పత్తి, ప్రాసెసింగ్ కోసం ప్రత్యేక క్లస్టర్లు
ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యం
చిన్నరైతుల లబ్ధి కోసం శ్రీఅన్న సాగు ప్రోత్సాహం
ఎప్పటికప్పుడు పంటల మద్దతు ధర పెంపు
వ్యవసాయ మౌలికవసతుల మిషన్ ప్రారంభం
వ్యవసాయ అవసరాల నిమిత్తం ప్రత్యేక ఉపగ్రహం
సేవారంగంతో స్వయం సహాయక సంఘాల అనుసంధానం
ప్రపంచవ్యాప్తంగా తిరువళ్లువర్ సాంస్కృతిక కేంద్రాల ఏర్పాటు
తమిళ భాష ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయడానికి కృషి
ఉపాధి అవకాశాలను మెరుగుపర్చే కొత్త శాటిలైట్ పట్టణాల ఏర్పాటు
విమానయాన రంగానికి ఊతం
విద్యుత్తు వాహన రంగానికి ప్రోత్సాహం
వందేభారత్ విస్తరణ
దేశ ఉత్తర, దక్షిణ, తూర్పు ప్రాంతాల్లోనూ బుల్లెట్ రైలు
రక్షణ, వంటనూనె, ఇంధన రంగాల్లో స్వయం సమృద్ధి
గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి, వినియోగానికి ప్రోత్సాహం
గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, సెమీ కండక్టర్, ఎలక్ట్రానిక్స్, ఇన్నోవేషన్, లీగల్ ఇన్సూరెన్స్, వాహన రంగాల్లో ప్రపంచ స్థాయి హబ్‌ల ఏర్పాటు
అంతరిక్ష రంగంలో భారత సామర్థ్యాన్ని పెంచేందుకు కచ్చితమైన ప్రణాళిక
విదేశాల్లోని భారతీయుల భద్రతకు హామీ
ఉద్యోగ నియామకాల్లో పేపర్ లీకేజీల నివారణకు కఠిన చట్టం, పారదర్శకంగా నియామక ప్రక్రియ
అంకురాలకు నిధులు, మెంటార్‌షిప్‌తో మద్దతు

## మే 10 కల్లా భారత బలగాలు పూర్తిగా వెనక్కి

మీడియా వెల్లడించింది. మాల్దీవులను భారత సైన్యం వదిలి వెళ్తుందని గతంలో తాను చేసిన హామీ దీంతో నెరవేరుతోందన్నారు.అయితే, రెండో బ్యాచ్‌లో ఎంత మంది భారత సైనికులు వెళ్లిపోయారో వెల్లడించలేదు. వారి స్థానంలో శిక్షణ పొందిన భారతీయ పౌరులను నియమించారా? లేదా అనే విషయంపై స్పష్టతనివ్వలేదు. మొదటి విడతలో భాగంగా అడ్డూ నగరం నుంచి 25 మంది సైనికులు భారత్‌కు తిరిగి వెళ్లిన విషయం తెలిసిందే.మాల్దీవుల్లో త్వరలో పార్లమెంటరీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధికార పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముయిజ్జు పాల్గొన్నారు.

## విపక్షాలకు ఐక్యత లేకపోవడం వల్లే

జేడీయూ, ఆర్ఎల్‌డీ వం టి పార్టీలు వైదొలగటంతో విపక్ష 'ఇండియా కూటమి' ఆదరణ కోల్పో యిందని సేన్ విశ్లేషించారు. ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా ఉంటే భాజ పాను ఓడించడానికి కావాల్సిన బలం లభించి ఉండేదన్నారు. వ్యవస్థాగత సమస్యలతో సతమతమవుతున్న కాంగ్రెస్.. తన ఘనమైన గతం నుంచి స్ఫూర్తి పొందాలని హితవు పలికారు. భాజపా నేతృత్వం లోని ఎన్‌డీయే ప్రభుత్వ ఆర్థిక విధానాలపై అమర్త్య సేన్ విమర్శలు గుప్పించారు. భార త్ అభివృద్ధికి నిరక్షరాస్యత, లింగ అసమానత్వం అడ్డంకులుగా మారా యని తెలిపారు.



## పరపతి సంఘాలతో సామాన్యులకు తోడ్పాటు

**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 14 (జనం సాక్షి) :** రంగశాయి పేట లోని వినాయక పరపతి సంఘం అధ్యక్షుడు బత్తిని వీరభద్రయ్య అధ్యక్షతన 13 వ సర్వ సభ్య సమావేశం 26 వ వార్షికోత్సవం ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పి ఏ సి ఎస్ ఖిలా వరంగల్ అధ్యక్షులు కెడల జనార్ధన్ మాట్లాడుతూఈరోజుల్లో కష్టాల విలువ తెలిసి సామాన్య సభ్యునికి1 రూపాయి వడ్డీకి ఒక్క జమనతు అప్పు ఇచ్చి అవసరాలు తీర్చడానికి సహకరిస్తున్న వినాయక పరపతి సంఘం ఆదర్శనీయం అని అన్నారునూతనంగా ఎన్నికైన కార్యవర్గం చేత ప్రమాణం చేయించారుగౌరవ అధ్యక్షులుగా వడ్లకొండ మల్లికార్జున్ అధ్యక్షులుగా బతిని వీరభద్రయ్య ఉపాధ్యక్షులుగా అదుప ప్రభాకర్ ప్రధాన కార్యదర్శి కెదల మల్లేశం సహాయ కార్యదర్శి పెరుమండ్ల రమేష్ క్యాషియర్ గా కోల రాము సహాయ క్యాషియర్ అడ్డగట్ల సంపత్ఆదాయ వ్యయాల విషయాలు అనుమాండ్ల రమేష్ చదువగా అందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు.

# అంబేద్కర్ స్మరణలో సాయి భోజన్



- బెల్లంపల్లి పట్టణంలోని పలుచోట్ల మధ్యాహ్నం అన్నదానం
- అన్నార్తులు, అనాథలు, యాచకులకు భోజనం పంపిణీ
- బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్యక్రమం

**బెల్లంపల్లి, ఏప్రిల్ 14, (జనంసాక్షి) :** ప్రపంచ మేధావి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బహుముఖ ప్రజ్ఞాశాలి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం సాయి భోజన్ అన్నదానం నిర్వహించారు. ముందుగా బెల్లంపల్లి పట్టణంలోని కాంటా ఏరియాలో గల అంబేద్కర్ విగ్రహానికి ట్రస్ట్ వ్యవస్థాపకులు, సభ్యులు, సేవకులు పూలమాల వేసి అంబేద్కర్ గారికి ఘన నివాళులు సమర్పించారు. సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకుల ఆర్థిక సహకారంతో ఆదివారం మధ్యాహ్నం సాయి భోజన్ అన్నదానం పంచినట్లు వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్- రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని పలు చోట్ల యాచకులు, మానసిక వికలాంగులు, వృద్ధులు, అనాథలు, పేదవారు, అన్నార్తులు మధ్యాహ్నం భోజనాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

### మహనీయుని మననలో..

బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను మననం చేసుకుంటూ సేవా కార్యక్రమం చేపట్టామని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు. ప్రపంచాన్ని భారతదేశం వైపు తలెత్తి చూసేలా చేసిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆచరించిన బాట మనుషులందరూ ఒక్కటే. తమ ట్రస్టు ఆధ్వర్యంలో కూడా మనుషులంతా సమానమే అన్న భావనతో ముందుకు సాగుతున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

### అన్నదానంలో భాగస్వామ్యమవుదాం

బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం అని బాయిజమ్మ సాయి సేవ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం సేవే మార్గంగా, ట్రస్ట్ కొనసాగుతుందని మానవసేవే మాధవసేవ అని త్రవిద్య త్రవిద్య త్రయాక్షర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేవా ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్ ట్రస్ట్ సభ్యులు, సేవకులు దాగం తిరుపతి, కాడపాక మహేందర్ పాల్గొన్నారు. ట్రస్ట్ మేనేజర్-8106550532, ట్రస్ట్ ఫౌండర్స్-9959269975 ,9949041595 ఫోన్ నెంబర్లలో సంప్రదించి అన్నార్తులకు అన్నదానం చేయదలుచుకున్న వారు సేవలో భాగస్వామ్యం కావాలని కోరారు.

## ప్రతి నియోజకవర్గంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం!



- ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ముందుకు వెళ్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. పెద్దపెల్లి జిల్లా మంథని పట్టణంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంథని చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా పోటీ పరీక్షల్లో వారి ప్రావిణ్యతను పెంచడం కోసం ప్రత్యేకంగా నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ఎన్నికల నియమావళి అనుసరించి ఆలస్యం జరుగుతున్నదని అన్నారు. హైదరాబాద్ నుండి ప్రతి నియోజకవర్గంలో కోచింగ్ సెంటర్లకు వీడియోలు, ఆడియోల ద్వారా కోచింగ్ ప్రక్రియను ఏర్పాటు చేయాలనే ఆలోచన చేస్తున్నామన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరున విద్యను అందించాలనే ఆలోచన మేరకు ఈ నాలెడ్జ్ సెంటర్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవతో ఏర్పాటు చేయబోతున్నాం అన్నారు. కొన్ని పార్టీలు రాజ్యాంగాన్ని వారికి అనుగుణంగా మార్చాలనే ఆలోచన చేస్తున్నాయన్నారు. పది సంవత్సరాలపాటు అంబేద్కర్ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవస్థను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. రాజ్యాంగ స్ఫూర్తితో, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ పిలుపు మేరకు ఈ రాష్ట్రంలో నవసమాజం, సమానత్వంతో పరిపాలనలో పూర్తిస్థాయిలో ముందుకు వెళు_న్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

# అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 14 (జనం సాక్షి) :** అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఆదివారం హనుమకొండ అగ్నిమాపక కేంద్రం లో కామ్ మెమోరేషన్ పరేడ్ నివహిస్తు అగ్నీ నీ ఆర్పుతూ అశువులు బాసిన అగ్నీ మాపక సిబ్బంది కొరకు నిమిషం పాటు మౌనం పాటిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా చనిపోయిన వారి పేర్లను గుర్తు చేసుకుంటూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నాము. దీనితో పాటు స్టేషన్ లో అగ్నిమాపక పరికరాల యొక్క స్టాల్ ఏర్పాటు చేసి వాటియొక్క పని తీరు వచ్చిన వారికి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఫైర్ ఆఫీసర్ నాగరాజు, సిబ్బంది తో పాటు పదవి విరమణ పొందిన అగ్ని మాపక అధికారులు, సిబ్బంది మరియు ఆప్దమిత్ర వాలంటీర్లు, అగ్నిమాపక సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సిల్వర్ జూబ్లీ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**చెన్నూర్, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** నియోజకవర్గంలోని జైపూర్ మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రభుత్వ పాఠశాల 1998 -99 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు 80 మంది విద్యార్థుల్లో 73 మంది హాజరు కావడం జరిగింది. ముందుగా కోల్పోయిన పూర్వ విద్యార్థులకు శ్రద్ధాంజలి ఘటించి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు జ్ఞప్తికాలు అందించి శాలువాతో సత్కరించినారు. చదువుకున్న రోజుల్లో చేసిన చిలిపి పనులు తీపి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ పాఠశాల భవనములోని తరగతి గదిలో కూర్చుని ఆనందోత్సవాల మధ్య ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో కొన్ని గంటలు గడిపారు. ఈ కార్యక్రమంలో డి దివాకర్ పిఈటి, కెవిఎం ప్రకాష్ రావు ఇంగ్లీష్ టీచర్, జ్ఞాన లీల ఇంగ్లీష్ టీచర్, కే సురేష్ లెక్కల టీచర్, కే శ్రీదేవి తెలుగు టీచర్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్ట్ ఐలమ్మ ఇక లేరు



(ప్రత్యేక ప్రతినిధి, జనం సాక్షి)

కమ్యూనిస్ట్ పార్టీ మహిళా విభాగం లో ఒకప్పటి నాయకురాలు, సారా వ్యతిరేక పోరు లో కీలక పాత్ర పోషించిన బియ్యపు ఐలమ్మ (75) తీవ్ర అనారోగ్యంతో మరణించారు. మందమర్రి పట్టణ 2వ జోన్ భగత్ సింగ్ భవన్ ఏరియా కు చెందిన ఐలమ్మ కూతురు పద్మ సిపిఐ లో చాలా యాక్టివ్ గా ఉంటూ వస్తున్నారు. ఐలమ్మకు కుమారులు బియ్యపు శ్రీనివాస్, బియ్యపు రవి, కూతురు బియ్యపు పద్మ ఉన్నారు. బియ్యపు శ్రీనివాస్ కూడ ఏఐటీయూసీలో సీనియర్ నాయకుడిగా ఉన్నారు. ఐలమ్మ అంతిమ యాత్రలో పార్టీ కార్యకర్తలు నేతలు పాల్గొన్నారు. ఆమె మృతికి సీనియర్ పాత్రికేయులు ఎండి. మునీర్ సంతాపం తెలిపారు. కుటుంబం సభ్యులను పరామర్శించారు. ఐలమ్మ కామ్యూనిస్ట్ పార్టీ కార్యకర్తలను తన కడుపులో పెట్టుకుని కాపాడుకునే వారన్నారు. అన్యాయం ఏదైనా తన గొంతు ఎత్తి, బాధితుల వైపు నిలబడే వారన్నారు.

# అంధకారంలో దళిత కాలనీ

- రెండు రోజులుగా విద్యుత్ లేక ఇబ్బంది పడుతున్న కాలనీ వాసులు
- కన్నెత్తి చూడని విద్యుత్ అధికారులు
- త్వరగా డిటిఆర్ మరమ్మతు చేయాలని బాధితుల డిమాండ్



**రేగొండ,ఏప్రిల్14(జనం సాక్షి) :** రెండు రోజులుగా కాలనీలో విద్యుత్ సరఫరా లేక అంధకారంలో జీవనం గడుపుతున్నామని మండలంలోని భాగిర్తిపేట గ్రామానికి చెందిన దళిత కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలోని సింగిల్ ఫేస్ డిటిఆర్ లో సాంకేతిక సమస్య తలెత్తడంతో గత రెండు రోజులుగా విద్యుత్ సరఫరా ఆగిపోయింది. గమనించిన కాలనీవాసులు సంబంధిత విద్యుత్ అధికారికి ఫిర్యాదు చేయగా నిర్లక్ష్యంగా వ్యవహరింస్తున్నారని ఆవేదన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు తనిఖీ చేసే బాధ్యత విద్యుత్ అధికారులకే ఉంటుంది అలాంటిది సమస్య తీర్చే అధికారులే సంబంధం లేనట్లు వ్యవహరిస్తున్నారని వారు ఫిర్యాదు చేస్తున్నారు.ఏమైనా సాంకేతిక సమస్య తలెత్తినప్పుడు కాలనీవాసులే ఇంటికి కొంత డబ్బు చెల్లించి సమస్యను తీర్చుకోవాలని సంబంధిత లైన్ మెన్ ఉచిత సలహా ఇస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. కనీస జీవనం కొనసాగించే స్థితిలో దళితులు లేరని ప్రభుత్వాలు సహకరిస్తున్నప్పటికీ దేవుడు వరమిచ్చినా పూజారి అడ్డుకున్నట్లు స్థానిక అధికారుల వ్యవహారం ఉందని వారు భావిస్తున్నారు. రెండు రోజులుగా విద్యుత్ అంతరాయంతో ఇబ్బంది పడుతున్నామని ఇప్పటికైనా స్థానిక లైన్మెన్ పై అధికారులు చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు. లేనిపక్షంలో మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బాధిత కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మంచిర్యాలలో మార్వాడీ యూనివర్సిటీ ప్రారంభం





**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 14, (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని ఎస్వీ కాంప్లెక్స్ రెండవ అంతస్తు(బైపాస్ రోడ్)లో మార్వాడి యూనివర్సిటీ మంచిర్యాల బ్రాంచ్ శనివారం ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథులు, ప్రిన్సిపల్ ఫ్యాకల్టీ ఆఫ్ ఇంజనీర్ రాజేష్ కుమార్ పటేల్ చేతుల మీదుగా యూనివర్సిటీని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేష్ కుమార్ మాట్లాడుతూ దేశంలోనే మార్వాడి యూనివర్సిటీ 23వ స్థానంలో నిలవడంతో పాటు న్యాక్ ఏ ప్లస్ గుర్తింపు పొందిందని అన్నారు. అదేవిధంగా సెంట్రల్ ఆఫ్ ఎక్సెన్సి పొంది 53 దేశాల విద్యార్థులు యూనివర్సిటీలో చదువుతున్నారని వివరించారు. ఈ యూనివర్సిటీలో ప్రపంచ స్థాయి ప్రమాణాలు కలిగిన సౌకర్యాలు, ఇప్పుడున్న పరిస్థితులను బట్టి మధ్య తరగతి విద్యార్థులు చదువుకోవాలని విధంగా ఫీజులు నిర్ణయించామని తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఉత్తీర్ణులై 50 శాతం మార్కులు పొందిన విద్యార్థులు అర్హులని అన్నారు. మార్వాడి యూనివర్సిటీలో కోర్సులు, డిప్లమా,బిటెక్, ఎంబీఏ, ఫార్మసీ, బీఎస్సీ అగ్రికల్చర్, పియోతెరపి, ఎల్ఎల్బి లా, వివిధ కోర్సుల్లో అడ్మిషన్లు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ వెంకట వినయ్ చౌదరి, హర్షవర్ధన్, భాను తదితరులు పాల్గొన్నారు. ఇతర వివరాలకు 9059068253, 9059077253 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# హరిపురంలో పారిశుధ్యం అస్తవ్యస్తం!

- నెలలు గడిచిన తియ్యని చెత్త
- దళిత వాడపై అధికారులు చిన్నచూపు?
- అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కాలనీవాస్తులు





**ముత్తారం, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారు కావడంతో ఎంతోమంది గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివరాల్లోకి వెళ్తే..ముత్తారం మండలం హరిపురం గ్రామంలో అపారిశుద్ధ్యంతో ఎంతోమంది ప్రజలు నిత్యం నరకయాతన పడుతున్నారు.రోడ్డుపై నీరు వృధాగా పోవడంతో పాటు పారిశుధ్యం నిర్లక్ష్యం చేయడంతో బురదమయంగా మారి వాహనదారులతో పాటు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కొన్ని గత సంవత్సరం నుండి ఈ సమస్యలు తలెత్తుతున్న పట్టించుకునే వారు లేకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యలపై గ్రామ పంచాయితీ కార్యదర్శికి దళిత కాలనిలో చెత్త చేదారం పేరుకుపోతుంది అని ఎన్ని సార్లు చెప్పినకూడా చేపిస్తాం చేస్తాం అని సమాధానం చెప్పడం జరుగుతుందని అంతే కాకుండా ట్రాక్టర్ బాగాలేదు అనే సమాధానం చెప్పుతూ దటేస్తుందని కాలనీ వాసులు అనుకుంటున్నారు.5 సంవత్సరాల పాలనలో ఒక్కరోజుకూడా కాలనీ లోని రోడ్లను ఉడ్చిన రోజు లేదని ఆ. బి సి కాలనిలో మాత్రమే శుభ్రం చేయడంపైన ఎస్ సి కాలనీ అంటే పంచాయతీ కార్యదర్శికి ఎలాంటి అభిప్రాయం ఉందొ తెలుస్తుందని కాలనీ వాసులు మండిపడుతున్నారు. సంవత్సరాల తరబడి బోరింగ్ పంపు వద్ద ఇనుకుడు గుంత తవ్వించాలని ఎన్ని సభల్లో చెప్పిన కూడా చేయకుండానే వదిలిపెట్టారని నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సమస్యలు పరిష్కరిస్తాలనుకుంటే ఈ ప్రభుత్వంలో కూడా నిర్లక్ష్య వైఖరి వస్తున్నారని వారు మండిపడుతున్నారు. గ్రామ సర్పంచుల పదవి కాలం పూర్తవడంతో గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారుల పాలన రావడంతో కాలనీలో పరిశుద్ధంపై శ్రద్ధవహిస్తారని అనుకుంటే గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి గా బాధ్యతలు చేపట్టిన అప్పటినుండి ఒక్కరోజు కూడా గ్రామంలో వార్డుల పర్యవేక్షణ చేసిన రోజు లేదని వారు మండిపడుతున్నారు. అంతేకాకుండా బీసీ కాలనీ నుండి ఎస్సీ కాలనీకి వస్తున్న మార్గమధ్యలో రోడ్డుపై నీరు ఏరులై పారుతున్న కనీసం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని అనుకుంటున్నా. హరిపురం గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా మండల పంచాయతీ అధికారి బాధ్యతలు చేపట్టి ఒక్క ఊరునే పారిశుధ్యం పై శ్రద్ద చూపడం లేదని మండలంలోని 14 గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలను పర్యవేక్షిస్తున్నార అనే అనుమానాలు బలంగానే వ్యక్తం అవుతున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని పలువురు కాలనీ వాసులు కోరుతున్నారు.

## గుల్బర్గా పరిశీలకులుగా ఎస్.కె. సిరాజ్ హుస్సేన్ నియామకం



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 14 (జనం సాక్షి) :** త్వరలో లోక్ సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కర్ణాటక రాష్ట్రానికి సంబంధించి అఖిలభారత కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఇమ్రాన్ ప్రతాప్గరీ కర్ణాటక రాష్ట్రంలో మైనారిటీ ఓటర్లను ఆకర్షించే కార్యాచరణలో భాగంగా లోక్ సభ నియోజకవర్గాలకు పరిశీలకులను నియమించడం జరిగింది. కరీంనగర్ నియోజకవర్గానికి చెందిన జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎస్.కె సిరాజ్ హుస్సేన్ ని గుల్బర్గా నియోజకవర్గానికి పరిశీలకులుగా నియమించారు. గుల్బర్గా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడం లక్ష్యంగా మైనారిటీ ఓటర్లను ఆకర్షించడానికి, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ నియోజకవర్గంలో ప్రచారం చేపట్టి మైనారిటీ ఓట్ పెంచడానికి శక్తివంతం లేకుండా కృషి చేస్తానని, నాకు అప్పచెప్పిన ఈ బాధ్యత పట్ల పూర్తి నిజాయితీతో పని చేస్తానని తనకు అవకాశం ఇచ్చిన జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున కరిగే కి, జాతీయ కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఇమ్రాన్ ప్రతాప్ ఘగరి కి, తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కి, జాతీయ కాంగ్రెస్ సమన్వయకర్త జీనల్ ఎన్. గాల కి సిరాజ్ హుస్సేన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
15 ఏప్రిల్ 2024

# ప్రజాస్వామ్య సిద్ధాంతవేత్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు జోహార్లు

బ్రిటిష్ సైన్యంలో సుబేదార్ మేజర్ ర్యాంకు కలిగిన ఉపాధ్యాయుని కుమారుడైన బి అర్ అంబేద్కర్ మహరు కులంలోనే మొట్టమొదటి పట్టభద్రుడు. బరోడా మహారాజు ఆర్థిక సాయంతో ఉన్నత విద్యాభ్యాసం కోసం ఆయన అమెరికాకు వెళ్లి 1916 లో డాక్టరేట్ పట్టా పొందాడు. ఆ తర్వాత బరోడా మహారాజు దివాణంలోనూ కళాశాల ప్రొఫెసర్‌గానూ పని చేస్తూ ఇంగ్లాండ్‌కు వెళ్లి లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో థిసిస్ తో పాటు లా డిగ్రీని కూడా పూర్తిచేసి 1923 లో భారతదేశానికి తిరిగి వచ్చాడు. డా .బి ఆర్ అంబేద్కర్ జ్యోతిబాపూలే సత్యశోధక్ సమాజ్ ఉద్యమం నుండి స్ఫూర్తి పొందాడు. మహారాష్ట్రలో అంబేద్కర్ నాయకత్వాన దళిత ఉద్యమం ఆవిర్భవించింది. ఆయన దళితుల విముక్తిని ఆశించి తాను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి వారి ప్రయోజనాల కోసం జీవితాంతం కృషి చేశాడు.

అంబేద్కర్ 1920 ల రెండవ భాగంలో అంటరానివారి పౌర హక్కుల కోసం మతపరమైన సమానత్వం కోసం చేసిన అనేక పోరాటాల్లో క్రియాశీలకంగా పాల్గొని నాయకత్వం వహించాడు. ఇందులో ముఖ్యమైనవి- కొంకణ్ ప్రాంతంలోని మహాపట్టణంలో ఊరి చెరువును అన్ని కులాలు ఉపయోగించుకోవడం కోసం 1927 లో జరిగిన మహద్ సత్యాగ్రహము, పెద్ద మహాసభ, మనుస్మృతి దహనం చేయడము , 1928, 1930 లలో అమరావతి, నాసిక్ లలో దేవాలయ ప్రవేశ కార్యక్రమం. ఇందులో నాసిక్ పోరాటం ఐదేళ్లపాటు సాగింది. ఈ ప్రజా పోరాటాలు దళితులలోని మిలిటెంట్ యువ సేక్షన్లకు ఉత్తేజాన్నిచ్చి మొత్తం దళితుల్లో సామూహిక చైతన్యాన్ని కలగజేశాయి. ఈ కాలమంతా డాక్టర్ అంబేద్కర్ ప్రధానంగా బ్రాహ్మణిజాన్ని ప్రధాన శత్రువుగా ఎంచుకుని దీనికి వ్యతిరేకంగా, అభివృద్ధి నిరోధక కుల వ్యవస్థకు వ్యతిరేకంగా అనేక సాంఘిక ఉద్యమాలు నిర్వహించి సాంఘిక ఉద్యమ కారుడిగా ఒక ముఖ్య పాత్రను పోషించాడు. ఆ తదుపరి ఆయన కుల సమస్యపై సాంఘిక సంస్కరణల కోసం కృషి చేస్తూనే, ప్రధానంగా రాజకీయ కార్యకలాపాలను చురుకుగా ప్రారంభించాడు.

1936 లో అంబేద్కర్ ఇండిపెండెంట్ లేబర్ పార్టీని(ఐయల్‌పి)ని స్థాపించాడు. కమ్యూనిస్టుల , సోషలిస్టుల సహకారంతో ఇండిపెండెంట్ లేబర్ పార్టీ జౌళి కార్మికుల సమ్మె లోను, ఖోట్ ల(కొంకణ్‌లోని భూస్వాములు) వ్యతిరేక పోరాటంలో పాల్గొంది. అంబేద్కర్ కార్యక్రమాల్లో అధిక భాగం పోరాటాలకు, ప్రజా సమీకరణల కే వెచ్చించినప్పటికీ, బ్రిటిష్ పరిపాలన యంత్రాంగం నుండి దళితులు సదుపాయాలు, రాయితీలు పొందడం కోసం కృషి చేశాడు. దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, స్కాలర్షిప్ లాంటి డిమాండ్ లు దళిత, మధ్య తరగతి వర్గ పెరుగుదలకు, అభివృద్ధికి తోడ్పడినవి. దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, స్కాలర్షిప్ లు వంటి డిమాండ్లు ప్రధానంగా యావత్ సమాజంలోనూ, దళిత సముదాయంలోనూ దళిత, మధ్యతరగతి యొక్క రాజకీయ, ఆర్థిక స్థానాన్ని గట్టిపరిచాయి.అంబేద్కర్ చివరి వరకు వివిధ రూపాల్లో దళితుల ప్రయోజనాలను ఆశించి పనిచేస్తూ వారి కోసం కొన్ని సంస్కరణలు సాధించగలిగాడు.

అంబేద్కర్ కొనసాగించిన ప్రజా ఉద్యమాలు ఆరంభంలో సామాజిక పౌర హక్కుల కోసం కాగా, ఆ తదుపరి దళితుల, రైతుల, కార్మికుల, ప్రజాస్వామిక హక్కుల కోసం కూడా జరిగాయి. భూస్వామ్య వ్యతిరేక పోరాటంలో ముఖ్యభాగమైన( ప్రధానంగా భూ ఉపరితలానికి సంబంధించినవైనప్పటికీ )అనేక కుల వ్యతిరేక పోరాటాలకు ఆయన నాయకత్వం వహించాడు. ఆ విధంగా ఆయన, ఆయన నాయకత్వం వహించిన ఉద్యమం, ప్రజాస్వామిక శక్తులలో ఉద్యమాలలో ఒక ముఖ్య భాగము అవుతుంది. ఆయన తన జీవిత కాలంలో హిందూ మతం పైన, కులంపైన చేసిన పరిశోధనలు, విశ్లేషణలు చాలా ప్రముఖమైనవి. ఈ విషయాలపై అనేక సిద్ధాంత గ్రంథాలు రాశాడు. నెహ్రూ ప్రధానిగా కాంగ్రెస్ ప్రభుత్వం లో అంబేద్కర్ న్యాయ శాఖ మంత్రి గా పని చేసిన కాలంలో కాంగ్రెస్ బూర్జువా వర్గ వైఖరులు చేదు అనుభవమే మిగిల్చింది.నూతన రాజ్యం బ్రాహ్మణ ఆధిపత్య పెట్టుబడి దారి వర్గాల పాలన అంబేద్కర్ ను తీవ్రంగా నిరాశ పరిచింది.ఫలితంగా మంత్రి వర్గం నుండి వైదొలగి అంబేద్కర్ సమాజం కోసం సంఘర్షణ పడుతున్న తక్కువ కాలం లోనే మరణించడం భారత పీడిత ప్రజలకు విషాద కరమైంది. అంబేద్కర్ ఒక సాంఘిక సంస్కర్తగా సాంఘిక ఉద్యమ నేతగా నిర్వహించిన ప్రజా అనుకూల ప్రజాస్వామిక పాత్ర గొప్ప నైనది.ఆధునిక భారత చరిత్రలో ఆయన ఒక సాంఘిక సంస్కర్తగా, రాజకీయవేత్తగా భారత రాజ్యాంగ నిర్మాతగా సుప్రసిద్ధుడే కాకుండా దళితుల ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిపోయాడు. బ్రాహ్మణ వాద కుల వ్యవస్థ కొనసాగించుతున్న అణిచివేతను ,వివక్షతను తన సిద్ధాంత రచనల ద్వారా బహిర్గత పరుస్తూ పీడిత ప్రజల ఆయుధంగా మార్గ దర్శకుడుగా చివరి వరకు సంఘర్షణ పడిన మహనీయుడు అంబేద్కర్ గొప్ప ప్రజాస్వామ్య సిద్ధాంత వేత్త గా భారత ప్రజల్లో చిరస్థాయిగా నిలిచి పోతాడు. వేల సంవత్సరాల నుండి ఆధిపత్య కులం లోని సంపన్న వర్గాల ఆధిపత్యంలో మాత్రమే అస్తి అధికారం వుంది ఫ్యూడల్ సమాజంలో రాజరికపు పాలన వుంటే నేడు ప్రజాస్వామ్య పరిపాలన పేరుతో ధన స్వామ్యం బూర్జువా ప్రజాస్వామ్యం కొనసాగుతున్నది .75 సంవత్సరాల స్వతంత్ర్య భారతంలో అస్తి అధికారం లో మౌలిక మార్పులు ఏమి రాలేదు.


బ్రాహ్మణ వాద ఆధిపత్యం కలిగిన పెట్టుబడి దారి విధానం 130 కోట్లు గా వున్న కార్మిక రైతాంగం తో పాటు గా సాధారణ ఉద్యోగులు చిన్న ఉత్పత్తి వ్యాపార వర్గాలైనా శ్రామిక ప్రజలను దోపిడీ చేస్తున్నది.అణిచి వేస్తున్నది వివక్షతకు గురి చేస్తున్నది. బ్రాహ్మణ వాద ఆధిపత్య బూర్జువా పార్టీ లతో రాజీలు కుమ్మక్కు లు కమ్యునిజాన్ని అంబేద్కర్ ఆశయాలను నాశనం చేస్తాయి.బూర్జువా పార్టీ లకు మద్దతు చేయడం అంటే బ్రాహ్మణ వాదాన్ని ,పెట్టుబడి దారి విధానాన్ని కాపాడే పార్టీ లకు మద్దతు చేయడం ద్వారా ఎప్పటికీ కుల ఆధిపత్యం పోదు. శ్రామిక వర్గాల అధికారం రాదు.సమానత్వం రాదు.శ్రామిక వర్గ ప్రజాస్వామ్యం రాదు. అంబేద్కర్ స్ఫూర్తి తో అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుక పోవడం అంటే బ్రాహ్మణ వాదానికి వ్యతిరేకంగా పెట్టుబడి దారి విధానానికి వ్యతిరేకంగా శ్రామిక వర్గ ప్రజలు సంఘటిత పడి స్వతంత్ర్య శక్తిగా పోరాడటం ద్వారా మాత్రమే సాధ్యం అవుతుంది. శ్రామిక ప్రజలకు అన్ని రకాల సమానత్వం ప్రజాస్వామ్య సాధన కోసం బూర్జువా వర్గాల కు మద్దతు చేయకుండా కమ్యునిస్ట్ లు అంబేద్కర్ వాదులు ఐక్యంగా పోరాడాలి. సమానత్వం ప్రజాస్వామ్యం కోసం చివరి వరకు తన రచనల ద్వారా కృషి చేసిన సిద్ధాంత వేత్త డా.భీమ్ రావు అంబేద్కర్ కు వినమ్రంగా జోహార్లు .

- జంపన్న (మార్క్సిస్ట్ లెనినిస్ట్ నాయకుడు)

ఏప్రిల్ 14-2024

# పదే పదే అబద్దాలు ఎందుకు?

*దేశంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పాలకులు మరోసారి అధికారం కోసం ఎన్ని అబద్దాలు చెబుతారు. పదే పదే అబద్దాలు, చర్విత చరణంగా అబద్దాలు! ప్రత్యర్థుల మీద విషం కక్కడం, తప్పుడు ప్రచారం చేయడం షరా మాములు అయిపోయింది. ఈ పది ఏండ్ల పాలన స్టార్టర్ లాంటిదట, రానున్న రోజుల్లో ప్లేట్ లో అసలు భోజనం వస్తుందంటారు, పీఎం నరేంద్ర మోడీ!ఉక్రైన్ లో చదువుతున్న ఇండియన్ విద్యార్థులను రప్పించడం కోసం రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉక్రైన్ అధ్యక్షులు జెలెన్స్కీ, అమెరికా అధ్యకుడు బైడెన్ తో మన పీఎం మోడీ ఫోన్ లో మాట్లాడి నాలుగున్నర గంటలు యుద్ధం కు విరామం ఇప్పించి నట్లు ఇటీవల రాజస్థాన్ లో జరిగిన ఎన్నికల సభలో మాట్లాడుతూ కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ పేర్కొంటారు. ఎంత పెద్ద అబద్దం! గతంలోనే మన విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ విషయం లో నిజం లేదని ప్రకటించిన దాఖలా ఉన్నది.అప్పట్లో సోషల్ మీడియా లో ఇదో నవ్వులాట కూడ అయ్యింది. ప్రపంచం నవ్వుకున్నది. నిజానికి అక్కడ యుద్ధం ఇప్పటిదాకా ప్రారంభం అయిన నాటినుంచి ఒక్క నిమిషం కూడ ఆగిన దాఖలా లేదు!*






## అగ్నివీర్ అవసరమా?

ఇక దేశం అంతా వ్యతిరేకం గా ఉన్నా, సైన్యధికారులు వద్దు అని చెప్పినా అమలు చేసిన, ప్రధాన మంత్రి మోడీ ఏడాదిన్నర కాలం స్టడీ చేసి అమలు చేసిన అగ్నివీర్ కింద నాలుగేండ్ల సైన్యం భర్తీ స్కీమ్ మీద కూడ మరో సారి సమీక్ష చేస్తామని చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ స్కిం ను రద్దు చేసి, గతంలో మాదిరి అన్నీ సౌకర్యాల తో సైన్యం భర్తీ ఉంటుందని, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రకటించడం,కాంగ్రెస్ పార్టీ మ్యాను ఫాస్టో లో పెట్టడం తో, ఆవిషయం మీద బీజేపీ నేతలు అలా మాట్లాడుతున్నారు. సమీక్ష చేస్తాము అంటున్నారు. పీఎం మోడీ పరోక్షంగా రాహుల్ గాంధీ శ్రావణమాసం లో మాంసం వండి నారని, ఆర్జెడి నేత శ్రీరామనవమి లో చేప కూర తిన్నారని, దేశం లో ప్రజల మనోభావాలను దెబ్బతీసారని, అనవసరమైన వ్యక్తిగత విషయాలను ఎత్తి చూపుతూ ఓట్ల ను పొందే మాటలు మాట్లాడారు.

## నేవి మాజీ అధికారి బీజేపీలోకి!

ఒక వైపు మాజీ సైనికాధికారి ఎంఎం నార్మణే రాసిన 'ఫోర్ స్టార్ అఫ్ డిస్టిని ' పుస్తకం ను బయటకు రానీయకుండా నిలిపి వేశారు.( అగ్ని వీర్ మీద) జనవరి 15 న ఆ బుక్ రావాల్సి ఉండే! దానికి అనుమతి ఇవ్వడం లేదు! అమెజాన్ లో ఈ పుస్తకం బుకింగ్ ను ఉంచి, ఇటీవలే తీసేసారు. ఒక వైపు వాయు సేన మాజీ అధికారి ఆర్ కే. బదౌరియా బీజేపీ లో చేరి పోతారు.మణిపూర్ లో మొత్తం ప్రశాంతత వచ్చేసిందట, అలా అయితే పీఎం మోడీ అక్కడికి ఎందుకు వెళ్లడం లేదు? మణిపూర్ లో ఉన్న ఒక్క పార్లమెంట్ సీటుకు ఎన్నికలు రెండు దశల్లో జరపడం ఏమిటి? సమాధానం చెప్పాలి! ఒక వైపు 'బోల్తా హిందూస్తాన్ ' 'ఆర్టికల్ నైన్ ' నేషనల్ దస్తక్ ' లాంటి యూట్యూబ్ ఛానల్ లకు బ్లాక్ చేస్తున్నట్లు నోటీసు లు ఇస్తారు.ఎన్నికల్లో ప్రచారానికి బీజేపీ కి మందిర్, మస్జీద్, హిందూ, ముస్లిం విభజన ద్వారా లబ్ధి పొందే రాజ కీయం కు ఇప్పుడు స్కోప్ తక్కువ అయిపోయింది.

## పెరిగిన నిరుద్యోగం, ధరలు!

పీఎం మోడీ పది ఏండ్ల పాలనలో నిరుద్యోగం, అధిక ధరలు, రైతుల సమస్యలు గత నలభై ఏండ్లలో ఎన్నడూ లేని విధంగా పెరిగాయి. ఈ విషయాల మీద పీఎం ఎన్నడూ దృష్టి పెట్టలేదు, పెట్టే ప్రయత్నమూ చేయలేదు. ఏమైనా స్వంత డబ్బా కొట్టుకునే ప్రయత్నం,చేసిన దాన్ని ఎగ్జాక్రెట్ చేసుకుని, తిమ్మిని బమ్మి చేసి చెప్పడం, పదే పదే తాను చేసింది ఏమిటో చెప్పకుండా, విపక్షాల మీద ద్వజం ఎత్తడం, వారిని అవినీతి పరులు గా ఫోకస్ చేయడం,ద్వారా తన మీద ఫోకస్ పెంచుకునే ప్రయత్నం ఇప్పుడు పీఎం కు ఎక్కువ అయిపోయింది. ఒక్క ముచ్చట లోనూ నిజం పాలు కనిపించదు. అన్నీ అబద్దాలే!2019 లో పుల్వామా దాడి, సైనికుల మరణాలను, పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్ల కోసం బహిరంగంగా వాడుకున్న పీఎం మోడీ, ఆ దాడి మీద అప్పటి జమ్మూ - కాశ్మీర్ గవర్నర్ సత్యపాల్ మల్లిక్ పుల్వామా సంఘటన మీద, పీఎం మీద చేసిన ఆరోపణలకు ఇప్పటిదాకా సమాధానం ఇవ్వలేదు.

## 160 లక్షల కోట్ల అప్పులు?

ఇలా పీఎం మోడీ దేశం కోసం చేసిన ఐఎంఎఫ్, వరల్డ్ బ్యాంక్ అప్పుల గురించి అవి 160 లక్షల కోట్లకు చేరిన విషయం మీద మాట్లాడరు. దేశంలో పెరుగుతున్న అసమానతలు, పేదరికం, నిరుద్యోగం, అధిక ధరలు మీద అసలు ఏమాత్రం కేంద్రికరణ లేదు. ఇక ఉండే అవకాశము లేదు. నిజం ఏంటి? అబద్ధం ఏంటి? తెలుకునే, అర్థం చేసుకునే సోయి ఇప్పుడు అవసరం! ముఖ్యంగా ఆ పరిజ్ఞానం భారీగా ఓటర్ లు గా నమోదు అయి ఉన్న యువత కు, ఈ పది ఏండ్లలో ఎన్నో దాష్టికాలను ఎదురుకున్న భారీ ఓటర్లు మహిళ లకు అవసరం! ఈ రోజు కాకుంటే, రేపు అసాధ్యం అయిపోతుంది!



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

# హిందూత్వ ఫాసిజం నేటి నేపథ్య తరుణంలో
# డాక్టర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



14 ఏప్రిల్ 2024న, భారత ప్రజలు "భారత రాజ్యాంగ పితామహుడు" డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జన్మదినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. 1927 డిసెంబరు 25న మనుస్మృతిని దహనం చేశారు.తర తరాలుగా అణచివేతకు గురైన అంటరాని కులాలు మరియు మహిళలను అవమానకరంగా అమానుషంగా అణగారిన జీవులుగా, వర్ణాశ్రమ ధర్మం గా వర్గీకరించిన మనుస్మృతిని దహనం చేయడం ద్వారా అంబేద్కర్ హిందూ మత సామ్రాజ్యంపై తమ నిరసనను తెలియజేశారు. 6 ఏప్రిల్ 1948న రాజ్యాంగ అసెంబ్లీకి హిందూ కోడ్ బిల్లును ముందుకు తీసుకురావడంలో ఉదాహరణగా, డాక్టర్ అంబేద్కర్ అత్యంత ప్రసిద్ధ మరియు వివాదాస్పద రహిత నాయకుడిగా ముందున్నాడు. మహిళా సాధికారత కొరకు మరియు స్త్రీలు మరియు పురుషుల లింగ సమానత్వం కోసం ఆయన అత్యంత అంకితభావంతో వారి కోసం పోరాడారు. స్త్రీ, పురుషులు కలిసి కాయకష్టం చేస్తూ శ్రమించే ప్రజలలో అత్యధికులు కలిగి ఉన్న భారతదేశంలో మహిళలు అణగారిన వర్గాలు అత్యంత అణచివేతకు గురవుతున్నారు. అంబేద్కర్ ప్రకారం, మను స్మృతి ప్రకారం, బ్రాహ్మణిజం అంటరానివారి జీవితాలను మరియు స్త్రీల జీవితాలను జంతువుల కంటే అధ్వాన్నంగా చేసింది. చాలా తార్కికంగా, అంబేద్కర్ హిందుత్వాన్ని శ్రమజీవులకు మహిళలకు గొప్ప సైద్ధాంతిక శత్రువుగా కూడా గుర్తించాడు.

ఈ రోజు మనం డాక్టర్ అంబేద్కర్‌ను స్మరించుకుంటున్నప్పుడు, ప్రపంచంలోనే అతిపెద్ద మరియు సుదీర్ఘకాలంగా నడుస్తున్న ఫాసిస్ట్ సంస్థ అయిన ఆర్ఎస్ఎస్ తన రాజకీయ సాధనం భాజపా ద్వారా ఇప్పటికే భారతదేశ రాజ్యాధికారం మరియు మారుమూల వీధులలోకూడా అధికార పగ్గాలను కలిగి ఉంది. ప్రస్తుత భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేలా భారతదేశాన్ని హిందూ దేశంగా మార్చాలనే దాని అంతిమ లక్ష్యం వైపు అది ఇప్పుడు వెర్రి వేగంతో ప్రయాణిస్తున్నది . రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించి నప్పుడు, 1950లో భారతదేశం రిపబ్లిక్‌గా అవతరించినప్పుడు, ఆర్ఎస్ఎస్ అప్పటికి రెండు దశాబ్దాల క్రితం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తగలబెట్టిన మనుస్మృతిని భారత రాజ్యాంగంగా ఉండాలని ప్రతిపాదించింది.


1949లో హిందూ కోడ్ బిల్లును ప్రతిపాదించినందుకు రామ్ లీలా మైదానంలో అంబేద్కర్ దిష్టిబొమ్మను రాష్ట్రీయ స్వయంసేవక సంఘం దహనం చేసింది. అంతిమంగా భారతదేశం చివరకు అంబేద్కర్ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా ఉండి రూపొందించిన రాజ్యాంగాన్ని ఆమోదించినప్పుడు, గోల్వాల్కర్ మరియు ఇతర ఆర్ఎస్ఎస్ నాయకులు భారత రాజ్యాంగాన్ని వ్యతిరేకించారు. భారత రాజ్యాంగానికి ప్రత్యామ్నాయంగా మనుస్మృతిని ప్రతిపాదించారు. ఈ విధంగా వారు నాటి నుండి హిందూత్వ మత ఎజెండా అమలుకు ప్రయత్నిస్తున్నారనటంలో సందేహించ నవసరం లేదు. అంబేద్కర్ ఆలోచన ప్రకారం, భారత రాజ్యాంగం, అమానుషమైన కుల వ్యవస్థ చే, అంటరాని బానిసత్వం అనుభవిస్తున్న "అంటరానివారికి బానిసత్వం ను రూపుమాపే గొప్ప బైబిల్" భారత రాజ్యాంగం. ఇతర విషయాలతోపాటు, ఆర్ఎస్ఎస్ ఇంకా ఇలా చెప్పింది: "... మన రాజ్యాంగంలో, ప్రాచీన భారత్‌లో జరిగిన ప్రత్యేకమైన రాజ్యాంగ అభివృద్ధి గురించి ప్రస్తావించలేదు. మను మనువుచే రూపొందించబడిన చట్టాలు "లైకర్గస్ ఆఫ్ స్పార్టా లేదా సోలోన్ ఆఫ్ పర్షియా" కంటే చాలా కాలం ముందే వ్రాయబడ్డాయి. ఈ రోజు వరకు మనుస్మృతిలో పేర్కొన్న మనుధర్మ చట్టాలు(అతని చట్టాలు) ప్రపంచం యొక్క ప్రశంసలను అందుకోవటంతో పాటు ప్రపంచాన్ని ఉత్తేజపరుస్తాయి. మరియు మృతి పట్ల ప్రపంచం యొక్క విధేయత మరియు అనుగుణ్యతను పొందుతున్నాయి అని ఆర్ఎస్ఎస్ పేర్కొన్నది. కానీ మన రాజ్యాంగ పండితులకు అది ఏమీ అర్థం కాదు. అప్పటి ఆర్ఎస్ఎస్ నాయకులు భారత దేశాన్ని కులతత్వంతో గుర్తించిన తీరుతో ఇది సరిగ్గా సరిపోతుంది.

అంబేద్కర్ "బ్రాహ్మణ అబ్బాయిలు" అని పిలిచే స్వీయ-అభిమానం కలిగిన కమ్యూనిస్టులతో సహా వామపక్ష ఉదారవాదుల విస్తృత వర్ణపటం కోసం, మనుస్మృతి ఆధారిత కుల వ్యవస్థ మరియు/లేదా కుల-ఆధారిత హిందుత్వ దేశం అనేది కేవలం ఉపరితల అంశం మరియు 'సాంస్కృతిక' సమస్యగా చూస్తూ వచ్చారు .కానీ అంబేద్కర్ ఆలోచన ప్రకారం ఆర్ఎస్ఎస్ ముస్లింలను కళంకం చేయడం మరియు వారిని జాతికి ప్రధాన శత్రువుగా లక్ష్యంగా చేసుకోవడంతో పాటు, కుల ఆధారిత హిందుత్వ దేశం అంటే దళితులు, అణగారిన కులాలు మరియు మహిళలపై ద్విజనులు(రెండుసార్లు జన్మించినవారు)బ్రాహ్మణ కులాలు ప్రబలంగా ఉండే పరిస్థితిని అర్థం చేసుకున్నారు. అందువల్ల, మనుస్మృతి ఆధారంగా హిందూ రాజ్యం యొక్క ఆర్ఎస్ఎస్ వైఖరికి విరుద్ధంగా, డాక్టర్ అంబేద్కర్ ఇలా పేర్కొన్నాడు: "హిందూ రాజ్యంగా భారతదేశం వాస్తవంగా మారితే, అది నిస్సందేహంగా ఈ దేశానికి అతిపెద్ద దురదృష్టం అవుతుంది. హిందుత్వం గురించి ఆర్ఎస్ఎస్ వాదులు ఏది మాట్లాడినా, హిందుత్వం అనేది స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వానికి ముప్పు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం. హిందూ రాజ్యాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ స్థాపించకుండా నిరోధించాలి.

వాస్తవానికి, హిందుత్వంపై డాక్టర్ అంబేద్కర్ అభిప్రాయాలు మరియు "అసలైన కుల వ్యవస్థ బీభత్సం భయానక మైనది"గా భావించడంతోపాటు హిందూ రాజ్యం యొక్క ప్రమాదాల గురించి ఆయన చేసిన హెచ్చరికలు ఒక నిర్దిష్ట చారిత్రక సందర్భంలో ఆర్ఎస్ఎస్ ఉనికిలో ఉన్నప్పుడు, మరియుఇప్పుడు బయటకు వస్తున్నాయి. రాజకీయ ప్రాధాన్యత మసకబారుతోంది . రాష్ట్రీయ స్వయంసేవక సంఘ దాని నేతృత్వంలో హిందూరాజ్య స్థాపన అనేది ఒక రిమోట్ అవకాశం గా ఉన్నది. మనకు స్పష్టంగా కనిపిస్తున్నట్లుగా, ఇది భారత స్వతంత్ర పోరాటానికి హిందూత్వ నాయకత్వం పూర్తిగా ద్రోహం చేయడం మరియు హిందూ దేశానికి ప్రధాన శత్రువుగా ముస్లింలను దూషించడం మరియు అధికార మార్పిడి తరువాత రాజకీయ పరిణామాలలో ఆర్ఎస్ఎస్ ముఖ్యమైనపాత్రతో పాటు ఇది జరిగింది. అయితే, నేడు పరిస్థితి ప్రాథమికంగా భిన్నమైనది మరియు అత్యంత ప్రమాదకరమైనది.

నేటి తీవ్ర- మితవాద, నయాఫాసిస్ట్ ప్రపంచ పరిస్థితి యొక్క మొత్తం నేపథ్యంలో, మరియు భారతీయ కమ్యూనిస్టులు ఎదుర్కొన్న ఎదురుదెబ్బలను సద్వినియోగం చేసుకోవడం, వారి సైద్ధాంతిక-రాజకీయ దివాళాకోరుతనం కుల-వ్యతిరేక భారతీయ సమాజాన్ని నిర్దిష్టంగా విశ్లేషించడంలో విఫలమవడంలో కమ్యూనిస్టు ఉద్యమం విఫలమైంది. మితవాద ఆర్ఎస్ఎస్ మరియు సంఘ్ పరివార్ ఇప్పటికే దేశంలోని రాజకీయ, ఆర్థిక మరియు సాంస్కృతిక రంగాలలో లోతైన హిందూత్వ ఫాసిస్ట్ సామ్రాజ్యాలతో భారతీయ సమాజంలోని మొత్తం స్థూల మరియు సూక్ష్మ సంస్థలపై ప్రదేశాలపై తమ పట్టును స్థాపించాయి. మొత్తం పౌర మరియు సైనిక పరిపాలన, న్యాయవ్యవస్థ, పోలీసు, విద్య, శాస్త్రీయ పరిశోధన, చరిత్ర రచన, కళ మరియు సాహిత్యం మొదలైన వాటిపై రాష్ట్రీయ స్వయంసేవక సంఘ నియంత్రణతో, అంబేద్కర్ తన దహనంతో ప్రారంభించి దాదాపు ఒక శతాబ్దం క్రితం హెచ్చరించిన మరియు పోరాడిన "హిందూ రాజ్" 1927 నాటి మనుస్మృతి నేడు పూర్తి స్థాయిలో ఆవిష్కృతమవుతోన్నది. ఇహ హిందూ రాజ్య అధికారిక ప్రకటన మాత్రమే మిగిలి ఉంది. మరియు ఆర్ఎస్ఎస్/ భాజపా ఫాసిస్ట్ శక్తులు 18వ లోక్‌సభ ఎన్నికలలో మోడీ పాలనకు హ్యాట్రిక్ విజయం సాధించడం ద్వారా ఆ పనిని పూర్తి చేయడంలో నిమగ్నమై ఉన్నాయి. మరియు, ఇటువంటి బెదిరింపు పరిస్థితిని నివారించడానికి భారత ప్రజల ముందు మిగిలి ఉన్న ఇదే చివరి అవకాశం.

ఈ నేపథ్యంలో మనం పునరాలోచన చేసినట్లయితే, బాబాసాహెబ్ అంబేద్కర్ కుల విశ్లేషణ మరియు మనువాద హిందుత్వ వ్యతిరేక పోరాటం మరియు దానికి వ్యతిరేకంగా పోరాటం చేయడం ద్వారా, ఆచరణ ఆధారంగా హిందూ రాజ్యం యొక్క ప్రమాదకరమైన పరిణామాలను అంచనా వేయడానికి తగినంత దూరదృష్టి ఉన్న ఏకైక భారతీయ రాజకీయ నాయకుడు కావడంలో ఆయన గొప్పతనం ఉంది. కాబట్టి, ఈ క్లిష్ట తరుణంలో, అంబేద్కర్ 134వ జయంతిని భారత ప్రజలు జరుపుకుంటున్న వేళ, కుల సమస్యపై సరైన దృక్పథం ఏర్పరచుకోవడంలో ఎందుకు విఫలమయ్యారో కమ్యూనిస్టులు ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. భారతదేశంలోని అత్యధికంగా దోపిడీకి గురవుతున్న శ్రామిక మెజారిటీని కలిగి ఉన్న శ్రామికవర్గం మరియు అత్యంత అణగారిన కులాలతో అత్యంత అవసరమైన ఐక్యతతో సహా వివిధ పరిణామ దశలు, అమానవీయ కుల వ్యవస్థచే అణచివేయబడిన శ్రామికవర్గం యొక్క అటువంటి బలీయమైన పోరాట ఐక్యత మాత్రమే భారతీయ ఫాసిజాన్ని ప్రతిఘటించడానికి మరియు ఓడించడానికి వ్యూహాత్మక పునాదిని అందిస్తుంది.



పి జే జేమ్స్ సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ ప్రధాన కార్యదర్శి
తెలుగు స్వేచ్ఛానుసరణ:
మన్నవ హరిప్రసాద్, పోలిట్ బ్యూరో సభ్యుడు సిపిఐ (ఎం.ఎల్ )రెడ్ స్టార్
9346508846
email : mannavahariprasad@gmail.com

# ముక్తకం

అక్కరకురాని కవితలు
మక్కువతో చదువని
మతి మాలిన పద్యాల్
చిక్కుముడుల పలురాతలు
గ్రక్కున చదువంగ రాదు
గదరా తమ్మీ

రేడియమ్
9291527757

## అక్షర యోధుడు అంబేద్కర్

అజ్ఞాన అంధకారములో మగ్గిపోతున్న
అణగారిన వర్గాల వారి ఇంట!
జ్ఞాన దీపం వెలిగించిన
ధీరుడు అంబేద్కర్!!
బహుజనుల బాధలకు
బాసటగా నిలిచిన మహనీయుడు!
జాతి వ్యవస్థకు వ్యతిరేకంగా,
పోరాడిన విప్లవకారుడు!!
రాజ్యాంగ నిర్మాతగా చరిత్రలో
నిలిచిపోయిన మేధావి!
అణగారిన వర్గాలకు,
అండగా నిలిచిన నాయకుడు!!
విద్య ద్వారానే, విముక్తి
సాధ్యమని, బోధించిన గురువు!
స్వేచ్ఛ సమానత్వం న్యాయం కోసం
పోరాడిన యోధుడు!!
భారతదేశ అభివృద్ధికి తన జీవితాన్ని
అంకితం చేసిన మహాపురుషుడు!
అంబేద్కర్ గారి ఆలోచనలు,
మనకు మార్గనిర్దేశం!బీ
ఆయన చూపిన దారిలో,
ముందుకు సాగుదాం!
అందరికీ సమానత్వం సమన్యాయం
సాధించే వరకుపోరాటం కొనసాగించదాం!!
మహిళలకు హక్కులు కల్పించిన
మహనీయుడు!
సంపూర్ణ సమానత్వం కోసం
పోరాడిన యోధుడు!!
జై భీం! జై అంబేద్కర్!!



పూసపాటి వేదాద్రి
కవి, సాహితీ విశ్లేషకులు
9912197694

# అతడొచ్చాడు

నీ దేశంలో నీవు పరాయివైతే
నీ దేశంలో నీవు బానిసవైతే
ప్రశ్నించడానికి ప్రక్షాళించడానికి
అతడొచ్చాడు
స్వలాభాలు స్వప్రయోజనాలు
సవ్యంగా సాగే
సంఘాన్ని శిక్షించడానికి సమగ్ర
సంస్కరణలతో
అతడొచ్చాడు
అణగారిన ఆకాంక్షలకు
అనుగుణంగా
నేలకూలిన ఆశలకు ఆసరాగా
ఓటమి నుండి విజయ సోపానానికి
చేరుస్తూ
అతడొచ్చాడు
అవమానాలు ఎదుర్కొని పరీక్షలకు
నిలబడి
జీవిత సారాన్నంతా జాతికి
అంకితం చేస్తానని
అతడొచ్చాడు
పదవులకంటే విలువలకి
ప్రాణమిచ్చి
సైద్ధాంతిక నిబద్ధతతో అతడొచ్చాడు
బోయవాడు రత్నాకరుడై వాల్మీకిగా
మారి
రామాయణం రాసాడు
ఎరుకలవాడు కృషితో
ఏకలవ్యుడుగా నిలిసాడు
ఇతిహాసపాత్రలే చిరంజీవులైతే
ఈ సామాజిక ఆర్థిక రాజకీయ
న్యాయానికి రూపకర్తగా ధరిస్తే
నిలిస్తే
కాలుష్యం కబళించని
కాంతిపుంజంలా
ప్రజాస్వామ్యం ఫరిడవిల్లిన
మనోరంజంలా
అతడొచ్చాడు

కోటం చంద్రశేఖర్
9492043348

# మనం మారాలి.. వాళ్ల అడుగుజాడల్లో నడవాలి

జయంతులు రాగానే హడావిడి చేసి, ఎన్నికల సమయం లోనైతే మరి ప్రేమ ఉన్నట్లు నటించే రాజకీయ నటులు చాలా మంది ఉన్నారు.హరిజన గిరిజనులతో సహపంక్తి భోజనాలు చెయ్యడం ఫోటోలతో పోజులు మళ్ళీ 5 సంత్సరాల వరకు కూడా రారు. ఇక ఈ మధ్య మహనీయులు విగ్రహాలు పోటీ పడి నిర్మిస్తూనే ఉన్నారు.వాటిని రాజకీయంగా వాడు కోవడానికి వెనుకాడటం లేదు.వాడ వాడాలా పూలే,అంబేద్కర్ విగ్రహాలు పెడుతారు కానీ వారి ఆశయాలను మాటల్లోనే కానీ చేతల్లో ఒక్కరు అనుసరించారు.మరొక విషయం అల్పజన,బహుజన,మైనార్టీ వర్గ ప్రజలు పోటీచేస్తే ఆ వర్గం ప్రజలు కూడా మద్దతు ఉండదు.వారే ధనస్వాములు ,భూస్వాముల కొమ్ము కాసి పార్టీనీడల్లో ని పోటీ పడి గెల్పిస్తారు..మహనీయులు మావారు అని మాటల్లో గొప్ప గొప్పగా చెప్పుకుంటారు.కానీ ఆచరణలో వారి వాదం ఒంట పట్టించుకోరు.ఆధిపత్య కులాల పథనమే మా పంతం అంటారు. ఆ వర్గం లోని వారే ఆధిపత్య కులాల పార్టీల్లో ముఖ్య అనుచరులు గా కొనసాగుతారు.స్వార్ధ రాజకీయాల్లో పావులుగా వాడబడి స్వార్ధ రాజకీయ ప్రయోజనాల వైపు ఆసక్తి,మొగ్గ చూపుతారు. నేటికీ వాస్తవం లో ఆ వర్గాల ప్రజా5 కనీస అవసరాలు కూడా తీరని దైన్యమైన స్థితి లో ఉన్నవారి సంఖ్య వారిదే.వీళ్ళలో మార్పు రావాలి అంబేద్కర్, పూలే చైతన్యంతో స్వయంగా ఎదిగి రాజకీయాధికారం హక్కుగా పొందాలి భిక్ష గా కాదు. చైతన్య దీప్తులై కదులండి.హక్కుల సాధనకై వేన్నుముక గల జీవులుగా జీవించండి.అప్పుడే వారికి నిజమైన నివాళి.ఒక్కరోజు ప్రదర్శించే భక్తి కాదు. యుక్తిగా ఎదుగండి.



ఉమాశేషారావు వైద్య
ఎం.ఏ ఎల్.ఎల్.బి, లెక్చరర్
9440408080

# జిల్లాలో రూ.13,72,28,460/-నగదు సీజ్

## జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్



**హైదరాబాద్, ఏప్రిల్ 14 (జనం సాక్షి):**
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో వివిధ ఎన్ఫోర్స్మెంట్ బృందాల ద్వారా ఇప్పటి వరకు రూ.13,72,28,460/- నగదుతో పాటు ఒక కోటి 88 లక్షల 95 వేల 185 రూపాయల విలువ గల ఇతర వస్తువులు, 20,090.38 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. 167 మందిపై కేసులు నమోదు చేసి 161 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువుల పై 340 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించారని, 221 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు, లైసెన్సు గల 2686 ఆయుధాలను డిపాజిట్ చేసినట్టు రోనాల్డ్ రోస్ తెలిపారు. గడిచిన 24 గంటల వ్యవధిలో రూ. 26,91,500/- నగదు, 33,839/- రూపాయల విలువైన వస్తువులను పట్టుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. ఎక్స్ సైజ్ శాఖ ద్వారా 101.61 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకుని, 7 గురిపై కేసులు నమోదు చేసి 6 మందిని అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. నగదు ఇతర వస్తువులపై 14 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించామని, 7 గురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. 93 లైసెన్స్ ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి ఇప్పటివరకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ద్వారా రూ. 2,94,76,740/-, పోలీస్, ఐటి శాఖ ద్వారా రూ.10,61,72,030/-, ఎస్ఎస్టి బృందాల ద్వారా రూ.15,79,690/- నగదు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.

# ఆర్గాలా రివైవ్' వైద్య పునరావాస కేంద్రం ప్రారంభం..!

**హైదరాబాద్, ఏప్రిల్ 14 (జనం సాక్షి)**
శస్త్రచికిత్స ముందు, తరువాత సేవలు, ఫిజియోథెరపీ సేవల కోసం ఏర్పాటు చేసిన 'అర్గాలా రివైవ్' వైద్య పునరావాస కేంద్రాన్ని జూబ్లీహిల్స్‌లో ఐటీ, ఈసీ, ఐసీ, లెజిస్లేటివ్ వ్యవహారాల మంత్రి డీ శ్రీధర్ బాబు ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఇది ప్రపంచ స్థాయి మల్టీ స్పెషాలిటీ సెంటర్. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఈ కేంద్రాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇది రోగులకు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ సందర్భంగా అర్గాలా హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శ్రీదేవి యడవల్లి మాట్లాడుతూ..ఆర్గాలా రివైవ్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన డే కేర్ మెడికల్ రిహాబ్ సెంటర్ అన్నారు. ఆర్థో, న్యూరో, కార్డియాక్, జెరియాట్రిక్ రిహాబ్‌లలో ప్రపంచ స్థాయి సేవలను అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అనుభవజ్ఞులైన వైద్య నిపుణుల నేతృత్వంలో నిర్దిష్ట లక్ష్యాలు, సమయానుకూల ఫలితాలతో కచ్చితంగా రూపొందించబడిందని తెలిపారు. రోగుల ప్రత్యేక అవసరాలు తీర్చేందుకు ఉద్దేశించిన ప్రత్యేక కేర్ జోన్‌లను ఈ సెంటర్ కలిగి ఉందని చెప్పారు. రోగి కోలుకోవడంలో శస్త్రచికిత్స ముందు, తరువాత పునరావాసం చాలా కీలకమన్నారు. ఉత్తమ ప్రోటోకలైజ్డ్ పునరావాసం పొందిన రోగులు సాధ్యమైనంత వరకు ఉత్తమమైన ఫలితాలు పొందుతారన్నారు. ఇది పూర్తిగా కోలుకోవడానికి, సాధారణ స్థితికి రావడానికి



సహకరిస్తుందన్నారు. కచ్చితమైన శ్రద్ధను నిర్ధారించడం చాలా కీలకమన్నారు. అర్గాలా రివైవ్‌లో డెడికేటెడ్ కేర్ జోన్‌లు అన్ని సూపర్ స్పెషాలిటీ పునరావాస సేవలను అందిస్తాయని తెలిపారు. అర్గాలా మల్టీ స్పెషాలిటీ రీహాబ్ కేర్ జోన్‌లలో కార్డియాక్ రిహాబ్, న్యూరో రిహాబ్, ఆక్వాథెరపీ జోన్, ఆర్థో రిహాబ్, పెయిన్ మేనేజ్‌మెంట్, జెరియాట్రిక్ కేర్ ఉన్నాయన్నారు. శిక్షణ పొందిన నిపుణులు, అత్యాధునిక పరికరాలు ఈ జోన్‌లో ఉన్న రోగులు వీలైనంత త్వరగా కోలుకోవడానికి అవకాశం కల్పిస్తాయన్నారు. సాధారణ దిన చర్యను ప్రారంభించేందుకు తగిన సంరక్షణ ఇస్తాయన్నారు.

# కిక్ బాక్సింగ్ క్రీడాకారిణికి హెూప్ ఫౌండేషన్ చేయూత

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 14 (జనం సాక్షి):**
వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగించడం ద్వారా ప్రతిభ కలిగిన, భవిష్యత్ సమాజంలో గొప్పగా ఎదగడానికి ఆస్కారం ఉన్న వివిధ రంగాల వ్యక్తులకు, ప్రజలకు, నిరుపేద వర్గాలకు చేతనైన సహాయ సహకారాలు అందించడం ద్వారా సమాజ హితానికి దోహదపడాలన్నదే హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు కిక్ బాక్సింగ్ రంగంలో తన ప్రతిభను చాటుతూ ముందుకు దూసుకెళ్తున్న యువ క్రీడాకారిణి శ్రీవల్లికి ఆర్థికచేయితలు అందించడంలో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ చేతుల మీదుగా ఆదివారం కొండా విజయ్ కుమార్ 30 వేల రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొండా విజయ్ మాట్లాడుతూ... శేరిలింగంపల్లి పరిధిలోని బెల్ ప్రాంతంలో నివాసముంటున్న కీర్తన శ్రీవల్లి గొప్ప సంకల్పంతో కిట్ బాక్సింగ్ రంగాన్ని ఎంచుకొని ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలవడంతో పాటు తాను ఎంచుకున్న రంగంలో విశేష ప్రతిభను కనబరుస్తుండడం శుభ సూచకమన్నారు. అలాంటి ప్రతిభ కలిగిన క్రీడాకారిణి మరింతగా రాణించేందుకు తమ వంతు ఉడతా భక్తిగా ఆమెకు 30 వేల రూపాయల నగదు ప్రోత్సాహాన్ని అందించడం జరిగిందన్నారు. మే నెలలో టర్కీ దేశంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ కిక్



బాక్సింగ్ పోటీలలో శ్రీవల్లి పాల్గొనడానికి తాము కొంత తోడుపాటునందించామని, అత్యుత్తమ ప్రతిపను కనపరచడం ద్వారా వ్యక్తిగత పేరును, తెలంగాణ రాష్ట్ర, భారతదేశ కీర్తి పతాకాలను టర్కీ గడ్డపై రెపరెపలాడించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, రవీంద్ర ప్రసాద్, దుబే మహేష్ గౌడ్, బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నిలిచిన విద్యుత్ సరఫరా

## 48గంటలు గడిచిన పట్టించుకోని అధికారులు

**బషీరాబాద్,ఏప్రిల్ 14 (జనం సాక్షి)**
బషీరాబాద్ మండల పరిధిలో అల్లాపూర్ (బి) గ్రామంలో త్రీఫేస్ కరెంటు సరఫరా నిలిచి 48 గంటలు గడిచినా కూడా అధికారులు స్పందించటం లేదు.వరి పంట సాగు చేస్తున్న రైతులు నీరు లేక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి పంట చేతికి వచ్చే సమయంలో పంటకు నీరు అందక వరి పంట ఎండు ముఖం పడుతుందని రైతులు దిగులు చెందుతున్నారు. ప్రస్తుతం ఎండాకాలం కావున నీరు వరిమడి నుండి ఇంకిపోవడం జరుగుతుందని ఈ దశలో నీటి శాతం ఎక్కువగా ఉండాలంటే విద్యుత్తు సరఫరా నిరంతరాయంగా జరగాలని రైతులు కోరుతున్నారు. రెండు రోజుల నుంచి విద్యుత్ సరఫరా ననిలిచిపోవడంతో విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చినా ఫలితం లేకపోయిందని ఇప్పటికైన అధికారులు స్పందించాలని రైతుల కోరారు.



# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

## ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు ఏప్రిల్ 14(జనం సాక్షి)**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో ప్రజాసంఘాలు ,మైనార్టీ సంఘాలు, విద్యార్థి సంఘాలు ,ఆధ్వర్యంలో అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. వెనుకబడిన జీవితాలలో వెలుగుల నింపిన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ స్వప్న ,కౌన్సిలర్స్ సోమశేఖర్ ,ప్రభాకర్ గౌడ్, నీరాజ బాల్ రెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ ,బీసీ మైనారిటీల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొత్తూరు చంద్రయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆనంద్ కుమార్,, నర్సింలు, సమిదాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అభిబ్ లాల, బలరాం, వై రాములు దాస్, నర్సిములు, రఘు, రవి కుమార్, నరేష్, రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మల్కాజ్గిరిలో బిజెపి జెండా ఎగరవేస్తాం

- మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్
- అహంకార ధోరణి కెసిఆర్ పతనానికి కారణం...
- ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

**ఎల్బీనగర్, ఏప్రిల్ 14 (జనం సాక్షి)**
యావత్ భారత దేశము నరేంద్ర మోడీ వెంటే నడుస్తుందని మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. ఆదివారం నాడు ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని చైతన్యపురి డివిజన్ న్యూ మారుతి నగర్ కమ్యూనిటీ హాల్లో స్థానిక కార్పొరేటర్ రంగా నర్సింహ గుప్త ఆధ్వర్యంలో జరిగిన చైతన్యపురి డివిజన్ వివిధ కాలనీల సంక్షేమ సంఘ నాయకుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈటెల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడవసారి ప్రధాని బాధ్యతలు చేపట్టడానికి సమయము ఆసన్నమైందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి రాష్ట్రాన్ని ఆర్థికంగా తోడేళ్ల లాగా పీక్కుతిన్నారని ఆరోపించారు. ప్రస్తుతము తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము అధికారాన్ని 6 గ్యారంటీ ల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. నా రాజ్యంలో సంఘాలు లేవు, ధర్నాలు లేవు, ప్రశ్నించే గొంతుకలు ఉండొద్దు, ప్రతిపక్షాలు ఉండొద్దు అనే అహంకారంతోనే కెసిఆర్ పతనానికి కారణమయ్యాడని, అదే బాటలో రేవంత్ రెడ్డి అలా కావద్దని కోరారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ఓటు వేస్తే మోరిలో వేసినట్లేనని ఓటు విలువను కాపాడడానికి ఒకటికి రెండుసార్లు ఆలోచించి బిజెపికి మద్దతు ఇవ్వాల్సిందిగా ప్రజలను కోరారు. దేశంలో ప్రధానిగా నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని సంకల్పము ప్రజలకు కలిగిందని అందుకే ఎక్కడికి ప్రచారానికి వెళ్ళినా ప్రజలు స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో



దేశవ్యాప్తంగా కేంద్రంలో ఎన్డీఏ కూటమికి నాలుగు వందల పైచిలుకు ఎంపీ స్థానాలను గెలుచుకోవడం ఖాయమని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.దేశంలో భద్రత పెరగాలన్న, పొజిషన్ పోవాలన్న, రైల్వే లైను రావాలన్నా, రోడ్లు, ట్రైను వ్యవస్థ బాగుపడాలన్న, ఐటీ హబ్ రావాలన్నా అన్ని చూసుకునే బాధ్యత నాది అని దయచేసి నన్ను నిండు మనసుతో ఆశీర్వదించి మల్కాజ్గిరి పార్లమెంటు ఎంపీగా గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్పొరేటర్ రంగా నర్సింహ కొత్త మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గంలో ఎంపీగా ఈటల రాజేందర్ని భారీ మెజారిటీతో గెలిపించి మోడీకి గిఫ్ట్గా ఇవ్వాలని ప్రజలను కోరారు, దేశంలో బీజేపీ గాలి విస్తున్నదని, ఒక సుపరిపాలన బీజేపీతో సాధ్యమని తెలిపినారు, చైతన్యపురి, ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలు ఈటలను ఆశీర్వదించి పార్లమెంట్‌కు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రంగా నర్సింహా గుప్తా, జిల్లా అధ్యక్షులు సమా రంగా రెడ్డి, రుద్రారపు శంకర్, వినోద్ యాదవ్, కృష్ణ ప్రకాష్, శ్రీనివాస్ కృష్ణ, శివ, శ్రీదేవి, రామ్ మోహన్, వెంకన్న, పలు కాలనీల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.



# బిజెపిలో చేరిన కౌన్సిలర్ గురువెల్లిని అభినందించిన ఈటల

**కీసర, ఏప్రిల్ 14 (జనంసాక్షి)**
మోదీ పాలనలోనే దేశం సుభీక్షంగా ఉందని, ప్రపంచ దేశాలతో భారతదేశం పోటీపడుతుందంటే ఈ ఘనత నరేంద్ర మోదీకే దక్కుతుందని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ బిజేపి అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. దమ్మాయిగూడ మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ గురువెల్లి వెంకటరమణ బిఆర్ఎస్ నుండి బీజేపీలోకి ఇటీవల బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమక్షంలో చేరిన సందర్భంగా ఆదివారం మల్కాజ్గిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి, మాజీ మంత్రి ఈటల రాజేందర్ ను వారి నివాసములో మేడ్చల్ జిల్లా బీజేపీ అధికారప్రతినిధి గాలి సంపత్ యాదవ్ తో కలిసి శాలువాతో సన్మానించారు.

### హ్యాట్రిక్ ప్రధాని మోదీ : కౌన్సిలర్ గురువెల్లి

ఎవరూ ఊహించని మెజారిటీతో మోదీ మూడోసారి ప్రధాని కావడం ఖాయమని, దేశంలోని యువత అంతా మోదీనే మరోసారి ప్రధాని కావాలని కోరుకుంటున్నారని, మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించడానికి నా వంతు శ్రయ శక్తుల కృషి చేస్తానని అన్నారు.

### మల్కాజిగిరి నుండి ఈటల విజయం ఖాయం:సంపత్ యాదవ్

మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి బిజెపి పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని మేడ్చల్ జిల్లా బిజెపి పార్టీ అధికార ప్రతినిధి గాలి సంపత్ యాదవ్ అన్నారు. ఈటెల రాజేందర్ తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు, ఉద్యమ నాయకులు, మాజీ మంత్రి, మచ్చలేని నాయకుడు ఈటెల రాజేందర్ ను మల్కాజిగిరి పార్లమెంట్ ప్రజలు ఆశీర్వదించి, భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వమే దేశానికి శ్రీరామరక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీలో సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూడాలి



- చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి
- కాంగ్రెస్‌కు ఓటు వేయడం అంటే అభివృద్ధికి ఓటు వేయడమే
- శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 14 (జనం సాక్షి) :**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం అర్హులైన నిరుపేదలకు అందేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని ప్రస్తుత పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం అంటే సెక్యులరిజానికి, దేశ ప్రగతికి ఓటు వేయడం అని చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వాలిదాసు జగదీశ్వర్ గౌడ్‌తో కలిసి రంజిత్ రెడ్డి పిలుపునిచ్చారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం కొండాపూర్ డివిజన్ పరిధి బొటానికల్ గార్డెన్ వద్ద ఆదివారం ఉదయం ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశానికి డాక్టర్ రంజిత్ రెడ్డి, వాలిదాసు ముఖ్యఅతిథిగా హాజరై మార్నింగ్ వాకర్స్ తో పలు విషయాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం భారతదేశ మతతత్వ శక్తుల చేతిలో చిక్కిందని, సెక్యులరిజానికి చిరునామాగా ఉన్న కాంగ్రెస్ పార్టీనే ప్రజలు ఓట్లేసి గెలిపించాల్సిన అవసరం ఉందని వారన్నారు. ఇదే విషయాన్ని వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులకు, మార్నింగ్ వాక్ కు విచ్చేసిన సీనియర్ సిటిజన్స్ కు వివరించడం జరిగిందన్నారు. ఎంపీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడం ద్వారా రాష్ట్రంలోని నిరుపేద వర్గాలకు బాసటగా నిలవాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ఇందులో భాగంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు అన్న మాటప్రకారం 100 రోజుల్లోనే ఇచ్చిన హామీలను పూర్తి చేయడం జరిగిందని, ఆ ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎలాగూ కాంగ్రెస్ ప్రభుత్వమే ఉందని, కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే దేశంలో అభివృద్ధి పరుగులు పెట్టడంతోపాటు ప్రపంచ స్థాయిలో భారతదేశం ఒక గొప్ప స్థానాన్ని అధిరోహిస్తుందని ఆయన ధీమాను వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్చార్జి వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అర్హులైన ప్రతినిరుపేదకు అందేలా నియోజకవర్గం పరిధి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త నిజాయితీగా కృషి చేయాలని సూచించారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీల హామీని ఎన్నికల మేనిఫెస్టోగా ప్రవేశపెట్టినప్పుడు విపక్షాలు హాస్యాస్పదంగా నవ్వుకున్నాయని, ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న తీరును చూసి ఆత్మరక్షణలో పడ్డాయని జగదీశ్వర్ గౌడ్ ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్నేతలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సెల్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# నిమ్స్ ఫౌండర్ డైరెక్టర్ ప్రొఫెసర్ కాకర్ల సుబ్బారావు 3వ వర్ధంతి

**ఖైరతాబాద్, ఏప్రిల్ 14 (జనం సాక్షి) :**
నిమ్స్ ఫౌండర్ డైరెక్టర్ ప్రొఫెసర్ కాకర్ల సుబ్బారావు 3వ వర్ధంతి సందర్భంగా నిమ్స్‌లో ఆదివారం ఆన్ కో ఇమేజింగ్ మీద సదస్సు నిర్వహించారు. ఇందులో జంట నగరాల కాన్సర్ స్పెషలిస్ట్స్, రేడియాలజిస్ట్స్, న్యూక్లియర్ మెడిసిన్ డాక్టర్స్ పాల్గొన్నారు. వారు ఈ సదస్‌లో వివిద కాన్సర్‌ల డైగ్నోసిస్, ట్రీట్మెంట్స్ లోని నూతన విధానములను చర్చించారు. సెంతి ల్ రాజప్ప ఈ సదస్సులో ప్రొస్టేట్ కాన్సర్ మీద ఒక ప్రత్యేక లెక్చరర్ ఇచ్చారు. నిమ్స్ డైరెక్టర్ డా.బీరప్ప, మెడికల్ ఆంకాలజి న్యూక్లియర్ మెడిసిన్ అధిపతులు డా.సదాశివుడు ఢా.మధుర్ కుమార్, శ్రీవాత్సవ, డా.కవిత(పూర్వఅధికారిణి) వారితో పాటు ఆయనను సత్కరించనున్నారు.

# ఫార్ములా ఈ, సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్స్ ఇండియా ఎంఓయు

**ఖైరతాబాద్, ఏప్రిల్ 14 (జనం సాక్షి) :**
ఫార్ములా ఈ సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్స్ ఇండియా ఆదివారం అన్ని ఫార్ములా ఈ రేసులను సోనీ స్పోర్ట్స్ నెట్ వర్క్, సోనీ ఎల్ఐవిలో భారత ఉపఖండంలో ప్రత్యక్ష ప్రసారం చేయడానికి కొత్త మూడు సంవత్సరాల మీడియా భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నట్లు సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్స్ ఇండియా, స్పోర్ట్స్ బిజినెస్‌హెడ్, డిస్ట్రిబ్యూషన్, ఇంటర్నేషనల్ బిజినెస్ చీఫ్ రెవిన్యూ ఆఫీసర్ రాజేష్ కౌల్,ఫార్ములా ఇ చీఫ్ మీడియా ఆఫీసర్ ఆర్తీ దబాస్ ఆదివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్పీఎన్ఐ ఛాంపియన్‌షిప్ పదో సీజన్‌లోని అన్ని రేసులను టెలివిజన్‌లో సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఛానెల్‌లలో ప్రసారం చేస్తుందన్నారు. దీని ఓటిటి ప్లాట్‌ఫారమ్ సోనీ ఎల్ఐవిలో అభిమానులు ఈ సీజన్‌లో అన్ని ప్రాక్టీస్ సెషన్‌లను, అలాగే క్వాలిఫైయింగ్, రేసులను ప్రత్యక్ష ప్రసారం చేస్తామ న్నారు. సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఈ జనవరిలో 2024 హాంకూక్ మెక్సికో సిటీ ఈ-ప్రిక్స్‌తో ఏబీబీ ఎఫ్ఐఏ ఫార్ములా ఈ వరల్డ్ ఛాంపియన్‌షిప్ కవరేజీని ప్రారంభించిందన్నారు. ఫార్ములా ఈ పదవ రేసింగ్ సీజన్ సోనీ స్పోర్ట్స్ నెట్ వర్క్‌లో భారతదేశం అంతటా ప్రత్యక్ష ప్రసారం చేయ బడుతుందన్నారు. కవరేజీ ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, భూటాన్, మాల్దీవులు, నేపాల్, పాకి స్తాన్, శ్రీలంకలకు విస్తరించ బడుతుందన్నారు. సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఫార్ములా ఈతో చరిత్రను కలిగి ఉందన్నారు. దాని కంటెంట్‌ను నాల్గవ, ఐదవ, ఆరవ సీజన్లలో ప్రసారం చేసిందన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్ మెట్టు ఆశాకుమారి

## అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరిక

## గ్యారంటీ పథకాలు అద్భుతంగా అమలవుతున్నాయి

**జవహర్ నగర్, ఏప్రిల్ 14 (జనం సాక్షి):**
సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో కార్పొరేటర్ మెట్టు ఆశాకుమారి చేరారు. ఈ మేరకు మేడ్చల్ నియోజకవర్గ ఇంఛార్జీ తోటకూర జంగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీతామహేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డిల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కార్పొరేటర్ మెట్టు ఆశాకుమారి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆశాకుమారి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు పేద ప్రజలకు అందేలా కృషిచేస్తానని, జవహర్ నగర్ కార్పొరేషన్లోనే 7వ డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ 7వ డివిజన్ అధ్యక్షుడు మెట్టు వెంకన్న, జవహర్ నగర్ యూత్ ప్రధాన కార్యదర్శి మెట్టు ప్రణీత్ కుమార్ సీఎం సమక్షంలో



పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
15 ఏప్రిల్ 2024

# బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి అంబేద్కర్



## జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాలన్నడిగడ్డ, మార్చి 14 (జనం సాక్షి)**

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన మహనీయుడు భారతరత్న డా.బిఆర్ అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ బిఎం. సంతోష్ అన్నారు. ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా షెడ్యూలు కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ తో కలిసి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి అందరికీ సమాన హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. మహిళల హక్కుల కోసం, వారి చదువు కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేశారని అన్నారు. ఆయన చదువుకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని, ఎన్నో కష్టాలు ఎదురైనా ఎంతో పట్టుదలగా చదువుకున్నారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఓ వీరబధ్రప్ప, బిసి సంక్షేమ శాఖ ఇంచార్జ్ అధికారిణి శ్వేత ప్రియదర్శిని, జెడ్పి సిఈఓ కాంతమ్మ, ఎస్సి కార్పోరేషన్ ఈడి రమేష్ బాబు, డి.వైఎస్ఓ బిఎస్ ఆనంద్, కలెక్టరేట్ సిబ్బంది, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.



## సిఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 15న సోమవారం సాయంత్రం నిర్వహించే సిఎం. రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి కోరారు. ఆదివారం సభ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం 4.30 గంటలకు చేరుకుని సభలో పాల్గొంటారని తెలిపారు సభలో లక్షమంది పాల్గొంటారని అందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే నారాయణపేట జిల్లాను సస్యశ్యామలం చేసే 69 జిఓను అమలు చేయడమే కాకుండా అడ్మినిస్ట్రేషన్ మంజూరు ఇచ్చి శంకుస్థాపన సైతం చేశారని అన్నారు. అలాంటి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపేందుకు సభకు ప్రజలు పెద్దఎత్తున తరలి రావాలని కోరారు.



## సమ సమాజ నిర్మాణమే బాబా సాహెబ్ అంబేద్కర్ లక్ష్యం

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

సమ సమాజ నిర్మాణమే బాబా సాహెబ్ అంబేద్కర్ లక్ష్యమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అంబెద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ప్రజలకు రక్షణ కవచంగా ఇచ్చిన ఆర్టికల్ 14, 19, 21ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ, గత పది సంవత్సరాలుగా సామాన్యుడి స్వేచ్ఛను హరించే విధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం నియంత ధోరణి అవలంభించిదని ఆయన ఆరోపించారు. అంబేద్కర్ అంటే కేవలం ఒక వర్గానికో, ఒక ప్రాంతానికో పరిమితం కాదని, ఆయన విశాల భారతావనికి సంబందించిన ఆనిముత్యమని, దేశ సర్వతోముఖాభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరుపురానివని, ఆయన జాతి నిర్మాణానికి చేసిన కృషి ఎంతో గొప్పదని అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం ద్వారానే ఈ దేశ పౌరులకు హక్కులు కలిగి ఉన్నారని, భారతదేశంలో నేడు పరిపాలన కొనసాగుతోంది అంటే అది ఆయన కృషి ఫలితమే అని ఆయన స్పష్టం చేశారు. ఈ దేశంలో కుల మత ప్రాంతీయ బేధం లేకుండా ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించిన ఘనత అంబేద్కర్ దే అన్నారు. ఆయన సిద్ధాంతాలను అనుసరించి, ఆయన చూపిన మార్గంలో పయనించి నప్పుడే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, చేరికలు కమిటీ చైర్మన్ సత్తూర్ చంద్రకుమార్ గౌడ్,సిజె బెనహర్, జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ సాయిబాబా, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ ఫయాజ్, ఐఎన్టియుసి రాములు, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, ఏర్పుల నాగరాజు, శ్రీనివాస్ గౌడ్, జేసిఆర్, జగదీష్, నవనీత, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## సమాజంలో సమానత్వం రావాలంటే రాజ్యాంగ స్ఫూర్తి కొనసాగాలి

### మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

సమాజంలో సమానత్వం రావాలంటే రాజ్యాంగ స్ఫూర్తి కొనసాగించాల్సిన అవసరం ఉన్నదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాల కోసం కలిసి పని చేయాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. ఆ దిశగా అందరం కలిసి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్దదైన 125 అడుగుల బాబాసాహెబ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆయనను గౌరవించుకున్నామని తెలిపారు. తాము ఏర్పాటు చేసింది విగ్రహం కాదు విప్లవం అని కేసీఆర్ ఆనాడే చెప్పారన్నారు. సచివాలయానికి బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. అంబేద్కర్ కేవలం ఒక్క జాతికి సంబంధించిన వ్యక్తి కాదని, ఆయన అందరి మనిషని చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఆంజనేయులు, మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ రవికిషన్, మాల మహానాడు జాతీయ నాయకులు మంత్రి నర్సింహా, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కిషన్ పవర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా ఉంటా

### తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు

### పలు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి

**వీపనగండ్ల ఏప్రిల్ 14 (జనం సాక్షి)**



మృతుని కుటుంబానికి అండగా ఉంటాలోకి వెళ్లిన కురుమయ్యను మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా కొన్ని రోజుల చికిత్స అనంతరం చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు మరియు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు వారి కుటుంబాన్ని ఇంటికి వెళ్లి పరామర్శించారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తెకు పెళ్లి అయిపోగా, చిన్న కుమార్తె పదవ తరగతి పూర్తి చేసింది. మృతుని కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర మంత్రి, మృతుని యొక్క చిన్న కుమార్తె చదువుకు ఆర్థిక సహాయం చేస్తూ భవిష్యత్తులో ఉన్నత చదువుల కోసం నేను అండగా ఉంటానని భరోసా చెప్పి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. అదేవిధంగా మృతుని భార్యకు చెయ్యి విరిగిపోవడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాలని ఖర్చుకు ప్రభుత్వం అండగా ఉంటుందని అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని చెప్పారు. అదేవిధంగా జూపల్లి అనుచరుడు, సోషల్ మీడియా ఇన్చార్జ్ కల్వరాల నరసింహ అన్నయ్య కుమారుడు దేవాన్ష్ పుట్టినరోజు వేడుకకు హాజరయ్యి చిరంజీవి దేవాన్ష్‌ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నరసింహ, వెంకట రాజయ్య, చక్ర వెంకటేష్, ఎండి అఖిల్, దయాకర్ మాజీ సర్పంచ్ హుస్సేన్, ఎస్. రవీందర్ రెడ్డి, ముదిగొండ గోపి, ముంత రాజు, సమీర్ మరియు తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దాం

### అంబేద్కర్ జిల్లా సంక్షేమ సంఘం నాయకులు

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని జిల్లా అంబేద్కర్ సంఘం నాయకులు పిలుపు నిచ్చారు.ఆదివారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఆయన జయంతి సందర్భంగా చిత్ర పటాన్ని,విగ్రహానికి విగ్రహానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అణగారిన బహుజనుల ఉద్ధరణ కోసం రాజ్యాంగాన్ని రచించిన మహాత్ముడు అంబేద్కర్ అన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లే దళితులు లాభ పడుతున్నారని అన్నారు.ఆయన ఆశయాలు కొనసాగించేందుకు దళితులపై అక్షరాస్యులు కావాలని అన్నారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశప్ప శరణప్ప లక్ష్మణ్, కృష్ణ, బుల్లెట్ రాజు, వెంకటేష్, టౌన్ బిల్డర్ వెంకట్ రాములు, సుజాత బాలు, ఆనందు వెంకటేష్, సూరి లింగరాజ్, భీమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారిగా అనుభవం ఉన్న వెంకట్రామిరెడ్డిని గెలిపించాలి



### కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి

### ఎంపి అభ్యర్థి వెంకట్రామిరెడ్డి

**తూప్రాన్ ఏప్రిల్ 14( జనం సాక్షి)**

ఉమ్మడి మెదక్ జిల్లా కలెక్టర్గా అధికారికంగా ప్రజా సేవలు అందించిన మెదక్ ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి జిల్లా పై అవగాహన ఉన్న వ్యక్తి అని ఎంపీగా గెలిస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేస్తూ జిల్లాను అగ్రగాన్ గా ఉంచే స్థాయికి చేస్తాడన్న నమ్మకం ఉందని అతనిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మెదక్ జడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్లు పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సేవలో, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల అమలులో ఎంత నిబద్ధతగా పనిచేసిందో ప్రజలకు వివరించి ఓట్లు అడగాలని ఎమ్మెల్సీ యాదవరెడ్డి బిఆర్ఎస్ కార్యకర్తలకు సూచించారు. ఆదివారం తూప్రాన్ పట్టణంలో దేవి గార్డెన్‌లో తూప్రాన్, మనోహరాబాద్ మండలాల బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఫుట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్ మాదాసు శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రశాంగించారు. మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి ని అధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు.వెంకట్రాంరెడ్డి మన మెదక్ జిల్లా ప్రజలకు కలెక్టర్‌గా ఎంతో సేవ చేశారు. అలాంటి మంచి వ్యక్తి ని పార్లమెంట్ కు పంపిస్తే మన కోసం కొట్లాడి మన మంచి కోసం పని చేస్తారని అన్నారు. ప్రతి పక్షాలు దొంగ మాటలు చెప్పి ఓట్ల కోసం వస్తున్నారని వారికి బుద్ధి చెప్పాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు గారడీతో ప్రజలను బురిడీ గెలిచించి అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను మరచారని విమర్శించారు ఎంపీ అభ్యర్థి ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ తాను తమ ఉమ్మడి కుటుంబ సభ్యుల అంగీకారం తోటి తన సొంత ద్వారా మందకోట్లను నిధులను విద్యార్థులకు యువకులకు శిక్షణ నైపుణ్యానికి వినియోగించుకోవడానికి కుటుంబ సభ్యులు అంగీకారం తెలిపారని యువతకు ఉపాధి లక్ష్యంగా తన ట్రస్టు సేవలు అందిస్తుందని తెలిపారు గెలిచిన ఏడాదిలోపు నర్సాపూర్లో ప్రజల అందరికీ ఉపయోగపడే ఒక ఫంక్షన్ హాల్ నిర్మిస్తానని తెలిపారు ఇంటర్ డిగ్రీ ఆపైన సర్వే విద్యార్థులు నిరుద్యోగులుగా ఉండకుండా వారికి తగు శిక్షణను ఇచ్చి తనకున్న పరిచయాలతో కంపెనీల ద్వారా ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు ఇప్పించడానికి కృషి చేస్తానని అన్నారు. జిల్లాపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తిగా 11 సంవత్సరాలు అనుభవం ఉన్నదని జిల్లా సమస్యల గురించి పార్లమెంటులో మాట్లాడే సత్తా తనకే ఉందని జిల్లాను రాష్ట్రంలో అగ్రకామి గ నిలపాలన్న తాపత్రయంతో తాను మెదక్ ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగానని ఆ విధంగా కృషి చేస్తానని తెలిపారు. ప్రతి కార్యకర్తకు ఏ కష్టం ఉన్న ఆదుకోవడానికి సిద్ధంగా ఉంటానని తనపై పూర్తి నమ్మకం ఉంచి విశ్వాసంతో ఓటు వేయాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మనోహరాబాద్ మండలాల బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, జెడ్పిటిసి రాణి సత్యనారాయణ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు బాబుల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, మనోహరాబాద్ ఎంపీపీ పురం నవనీత, పురం మాజీ మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్ గౌడ్, వెంకట గౌడ్, ఉద్యమకారులు శ్రీనివాస్ చంద్ర రెడ్డి, శేఖర్ గౌడ్, నాగరాజు, మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు సతీష్ చారి, గుమ్మడి శ్రీనివాస్ వెంకటరెడ్డి, సత్తార్ అహ్మద్ ప్రభాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, నాగభూషణం పాండు, దశరథ రేణు కుమార్, వెంకటేశం బాలకృష్ణ, తూప్రాన్ మనోహరాబాద్, తూప్రాన్ మున్సిపాలిటీ సంబంధించిన మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, గ్రామ పార్టీల అధ్యక్షులు కార్యకర్తలు భారీ స్థాయిలో హాజరయ్యార సభ ప్రారంభంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు నాయకులర్పించారు.

## అంబేద్కర్ ఆశయ సాధనలో నడవడమే మనమిచ్చే ఘనమైన నివాళి

### కలెక్టర్ ఉదయ్ కుమార్

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 14(జనం సాక్షి):**



భారత రత్న, రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలోను, పాటించడంలోను కృషి జరిపినప్పుడే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు. ఆదివారం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతిని నిర్వహించారు. నాగర్ కర్నూల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల ఎస్సీ కార్పొరేషన్ అధికారి రామ్ లాల్‌తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలోని అన్ని దేశాల రాజ్యాంగాలను పరిశీలించి భారతదేశ ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని దేశరాజ్యాంగాన్ని రచించడంతో మనందరికీ ప్రజాస్వామ్యం లభించిందన్నారు. అంటరానితనం, అసమానతలను రూపుమాపేందుకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సౌభాతృత్వాన్ని సమానంగా అనుభవించే విధంగా రిజర్వేషన్లు ప్రవేశపెట్టిన మహానుభావుడని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పూనుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే దేశ అభివృద్ధి..!

- భారీ మెజార్టీతో గెలిపించండి
- కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి
- డాక్టర్ మల్లు రవి
- ఎమ్మెల్యే కూచుకుల రాజేష్ రెడ్డి



**బిజినేపల్లి ఏప్రిల్ 14 (జనం సాక్షి)**

కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతోనే దేశం అన్ని రంగాలుగా అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి. ఎమ్మెల్యే కూచుకుల రాజేష్ రెడ్డిలు అన్నారు. ఆదివారం నాడు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కార్నల్ మీటింగ్ ఏర్పాటు చేశారు అనంతరం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మండలంలోనిప్రతి నాయకుడు కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం విస్తృతంగా పర్యటించి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన. చేపట్టబోతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కొనసాగితే అభివృద్ధిలో మరింత దూసుకుపోతామని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పక్షాన నిలబడే పార్టీ అని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు ప్రతి ఒక్కరూ సుభిక్షంగా ఉంటారని తెలిపారు. యువనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కష్టపడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత పార్టీ శ్రేణుల పైన ఉందని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం బీసీ కులగనన చేపట్టబోతున్నట్లు ఆయన తెలిపారు. 10 సంవత్సరాలు కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం దేశంలోని పేద ప్రజల నడ్డి విరిచిందని అన్నారు. నిరుద్యోగ యువతీ యువకుల పట్ల చిత్తశుద్ధితో ముందుకు వెళ్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిద్దె రాములు. అమృత్ రెడ్డి, తిరుపతయ్య, నజీర్, తదితరులున్నారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి

**బెజ్జంకి, ఏప్రిల్ 14, (జనం సాక్షి):**

మండల కేంద్రంలో ఆదివారం ఆకస్మికంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి సందర్శించారు. అనంతరం కలెక్టర్ రైతులతో మాట్లాడారు. మౌలిక వసతులు సరిగా లేవని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.అకాల వర్షాలకు రైతులకు తార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. రైతులు గవర్నమెంట్ నిర్ణయించిన ధరకు ఇక్కడే అందుబాటులో ఉన్న కేంద్రాల్లో అమ్ముకోవాలని, దళారులకు అమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన వారం రోజుల్లో రైతుల అకౌంట్లోకి డబ్బులు జమ అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. తాగడానికి మంచినీరు, సరిపడ గోనెసంచులు, టార్పాలిన్ కవర్లను, తాలు తీసే మిషన్లను, ఎలక్ట్రానిక్ తూకం మిషన్లను హమాలీలను అందుబాటులో ఉంచి రైతులకు ఇబ్బంది కలగకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారుల కు సూచించారు.ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఏ జయదేవ్ ఆర్య, అడిషనల్ డిఆర్డిఏ మదు, ఏపిఎంలు, ఆయా కేంద్రలా ఇన్చార్జులు, బీఓఎ, సిసిలు రైతులు పాల్గొన్నారు.

## యువత అంబేద్కర్ ఆశయల సాధన కొరకు కృషి చేయాలి

### ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

యువత అంబేద్కర్ ఆశయాలు సాధన కొరకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆదివారం డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత, దళిత హక్కులకు మార్గదర్శకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ.. భీంరావ్ రాంజీ అంబేద్కర్ ,ఒక ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అని అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పిఅని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశా నిర్దేశం చేసిన మహానీయుడని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా నేటి యువత నడుం బిగించి ఆయనను ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, ఆర్ ఐ నర్సింహ, ఆర్ ఎస్ఐ శివశంకర్, ఏఆర్ఎస్ఐ



స్పెషల్ పార్టీ పోలీసులు, ఆర్మడ్ రిజర్వు పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగ నివాళులర్పించారు.




# మహిళా స్వరాజ్యం

సోమవారం
15 ఏప్రిల్ 2024

తెలంగాణ

జనంసాక్షి
www.janamsakshi.org




# పాత సినిమాల్లో స్త్రీ పాత్రలు





మంచి సినిమా అంటే ఏమిటి అని ప్రశ్నిస్తే ఎవరి భావజాలాన్ని బట్టి వారు సమాధానం చెబుతారు. స్త్రీ పాత్రల విషయానికొస్తే పాతంతా మంచి అనేవాళ్ళు ఎక్కువ. సాధారణంగా ఆయా సమాజాలలో స్త్రీల పట్ల ఎలాంటి భావజాలం ఉంటుందో, ఆ ప్రభావం వల్ల స్త్రీల వ్యక్తిత్వం, ప్రవర్తన ఎలా ఉంటుందో అలాగే ఆ పితృస్వామ్య భావజాల చట్రంలోనే సినిమాలలోని స్త్రీ పాత్రలు ఉంటాయి. అందుకు భిన్నంగా మార్పుకు దోహదపడే అభ్యుదయ భావాలున్న స్త్రీ పాత్రలు వున్న సినిమాలు కూడా, సమాజంలో జరుగుతున్న పితృస్వామ్య ప్రతిఘటనా పోరాటాల ప్రతిఫలనాలుగా వస్తూ ఉంటాయి. సినిమా అనేది ఎక్కువమందిని ప్రభావితం చెయ్యగలిగే మాధ్యమం. నేను చూసిన సినిమాలలో ముఖ్యంగా పాత సినిమాలలో స్త్రీల పట్ల సమాజ దృక్కోణాన్ని మార్చడానికి దోహదపడే స్త్రీ పాత్రల్ని ఈ తరానికి పరిచయం చెయ్యడమే ఈ వ్యాసం ఉద్దేశ్యం.

అయితే ఈ అభ్యుదయాన్ని కూడా వ్యాపారం చేసుకోవాలను కొనే వ్యాపార సినిమాలే ఎక్కువగా ఉంటాయి. వాటిలో ఉండేది అరకొర అభ్యుదయం. ముఖ్యంగా మన తెలుగు సినిమాల్లో వ్యక్తిత్వం అంటే పొగరుగానూ, అహంభావం గానూ చూపిస్తూ చివరికి హీరో కాళ్ళు పట్టుకొనే పాత్రలే ఎక్కువ.

ముందుగా మన తెలుగు సినిమాల్ని తీసుకొంటే స్వాతంత్రో ద్యమం, సంస్కరణోద్యమ ప్రభావాలు వున్నప్పుడు మాలపిల్ల, మల్లీ పెళ్లి లాంటి స్త్రీ సమస్య ప్రధాన చిత్రాలు కొన్ని వచ్చాయి. తర్వాత గురజాడ కన్యాశుల్కం సినిమాగా వచ్చింది. పల్లెటూరిపిల్లలో అమ్మాయి పెళ్లి నిర్ణయం అమ్మాయిదే. స్త్రీలు మీ ఆనందానికేనా రాజకీయాలకు పనికిరారా వంటి అభ్యుదయ కరమైన సంభాషణలు, సన్నివేశాలు ఉంటాయి. చదువుకున్న అమ్మాయిలు, మిస్సమ్మ, కులగోత్రాలు లాంటి సినిమాలు నాయికకు తగు ప్రాధాన్యత, గౌరవం ఇచ్చినా సారాంశంలో అవి పితృస్వామ్యాన్ని ప్రశ్నించినవి కావు. సుమంగళి, మాంగల్యబలం లాంటి చిత్రాలైతే ఆచారాల్ని ఎత్తి పట్టాయి. ఇక 70, 80ల తర్వాత గ్లామర్ ప్రాధాన్యం పెరిగింది. ఈ సమయంలో స్త్రీ ప్రధాన చిత్రాలు అంటే కుటుంబం కోసం పెళ్లి చేసుకోకుండా త్యాగం చేసే పాత్రలు, పోలీస్ ఆఫీసర్ పాత్రలు ఇలా ఉండేవి. వీటి మధ్యలోనే స్త్రీల సమస్యల్ని భిన్న కోణంలో చూసే ప్రయత్నం కొన్ని సినిమాలు చేసాయి. "నాలాగా ఎందరో" సినిమా అప్పటి అమ్మాయిలపై చాల ప్రభావం వేసింది. ప్రతిసారి పెళ్ళిచూపులకి కూర్చోడం, ఊహించుకోవడం, వాళ్ళు కాదంటే మళ్లీ మరో పెళ్లి చూపులకి సిద్ధమవడం ఈ తతంగంలో ఆ అమ్మాయి మనో భావాలూ అవమానాలు సంగతేంటనే ప్రశ్నవస్తుంది. వరకట్న సమస్యతోపాటు స్త్రీ మనోభావాలను కూడా ప్రతిఫలించిన సినిమా ఇది. బాలచందర్ తన సినిమాలలో స్త్రీ పాత్రల్ని బలమైనవిగా చూపించినా చాలా వాటిలో చివరికి బలహీనపరుస్తాడు. అంతులేని కథ, ఇది కథ కాదు, 47 రోజులు, జీవిత రంగం, కోకిలమ్మ, తొలికోడి కూసింది, కల్కి ఈయన సినిమాలు. వీటిలో కల్కి అర్థం లేని ఫెమినిజాన్ని చూపిస్తుంది. 47రోజుల్లో నాయిక, మోసంతో జరిగిన పెళ్లిని అందులోని హింసనీ కాదని స్వతంత్రంగా బ్రతకడానికి నిర్ణయించు కుంటుంది. జీవితరంగంలో నాయిక పరిస్థితుల కారణంగా వేశ్యావృత్తిలోకి వెళ్లి, తన దగ్గరికి వచ్చిన వాడు తనను కులం పరువు తీశావని ఈసడిస్తే అతను చేస్తే తప్పు కానిది తాను చేస్తే ఎలా తప్పు అయిందని ప్రశ్నిస్తుంది. యవ్వనం కాటేసింది, కొత్తనీరు స్త్రీల సహజమయిన ఎమోషన్స్‌నీ లైంగికతనీ భిన్న కోణాల్లో చూపే ప్రయత్నం చేసాయి. ఫ్యూడల్ సమాజంలో నిమ్నకులాల స్త్రీలపై జరిగే లైంగిక దోపిడీని, దొరసానుల నిస్సహాయ స్వేచ్ఛారాహిత్యాన్ని సమర్థంగా చూపిన సినిమా దాసి. ఊరుమ్మడి బతుకులు లాంటి సినిమాలు కూడా ఊరి పెత్తందారీల లైంగిక దోపిడీని అకృత్యాలను మహిళల వ్యతిరేకతను చిత్రించాయి. కమ్లిలో లంబాడి స్త్రీ ఆస్పత్రిలో తనకు పుట్టిన బాబుని మార్చేసి అనాధ ఆడ శిశువుని అప్పగిస్తే భర్త గొడవ చెయ్యకు ఆడపిల్లని అమ్మేసి అప్పులు తీర్చుకుందాం అంటే కాదని గొడవ చేసి భర్త వదిలేసినా లెక్క చెయ్యక ధర్నా చేస్తుంది. భయపడిన ఆస్పత్రి సిబ్బంది కొడుకుని తెచ్చి అప్పగిస్తే అనాధ ఆడపిల్లని కూడా తెచ్చుకొని ఇద్దరినీ సమానంగా పెంచుకొంటుంది. 90ల తర్వాత స్త్రీని మరింతగా మార్కెట్ చేసుకోవడం ఎక్కువయ్యింది. కొన్ని చెప్పు కోవాల్సిన సినిమాలు 'తోడు'లో పెద్ద వయసులో సహచరుల్ని కోల్పోయిన స్త్రీపురుషులు కలిసి సహజీవనం చెయ్యడం కొత్త దృక్కోణాన్ని ఇస్తుంది. భర్త కుటుంబం కాదన్నా మానవతా విలువల కోసం పోరాడిన స్త్రీ అంకురంలో కనిపిస్తుంది. అత్యాచారం జరిగితే ఇంక చావే పరిష్కారం అని చాల సినిమాల్లో చూపించారు. శ్రీకారం సినిమా అత్యాచారం గురించి భిన్నమైన అభ్యుదయ కరమైన భావాల్ని చర్చకు పెట్టింది. సమాజంలో కూడా ఆ మేరకు మార్పు రావడాన్ని ఈ సినిమా ప్రతిఫలించింది. ఆత్మాభిమానం కోసం కోరుకొన్న వాడితో పెళ్లిని కాదను కొంటుంది ఆనంద్ సినిమా నాయిక. చలం కథ ఆధారంగా తీసిన గ్రహణంలో మూఢ నమ్మకాలతో, స్త్రీ శీలాన్ని శంకించి హింసించడాన్ని చూస్తాము. ఇటీవల వచ్చిన గార్గిలో నాయిక, తండ్రయినా సరే తప్పు చేస్తే న్యాయం వైపే నిలబడాలనే విలువను చూపిస్తుంది. చైల్డ్ అబ్యూస్ ని చూపించిన సినిమా "ఫ్రీడమ్ ఎట్ మిడ్నైట్" ఇది ఒక లఘు చిత్రమైనా ఆధునిక మహిళ స్త్రీ పురుష వివక్షని యెంత స్పష్టంగా గ్రహిస్తోందో, ఎదుర్కో గలదో బలంగా వ్యక్తీకరించింది. ఏమైనా యేవో కొన్ని తప్ప తెలుగులో మంచి సినిమాలుగా పేరొందిన మహిళా చిత్రాలేవీ చాలావరకు మహిళల హక్కుల్ని సరిగా ప్రశ్నించ లేకపోయాయి. పితృస్వామ్య సమాజాన్ని సంతృప్తి పరిచే పనినే ఎక్కువగా చేసాయి.

అదే సమయంలో హిందీ సినిమాల్ని పరిశీలిస్తే ముఖ్యంగా సమాంతర సినిమా బలంగా వచ్చిన కాలంలో స్త్రీల పాత్రలు వారి సమస్యల్ని ప్రతి బింబించడమే కాక అణచివేతకు మూల కారణాలని, ప్రతిఘటననీ కూడా రికార్డు చేసాయి అని చెప్పొచ్చు. సాహిబ్ బివి ఔర్ గులాం లో వున్నత వర్గ స్త్రీ ఒంటరి మనో వేదనని చిత్రిస్తే మదర్ ఇండియాలో కష్టాల కొలిమిలో కూడా పొలం పని చేస్తూ కుటుంబాన్ని చూసుకొనే కష్టజీవిగా నాయిక ఉంటుంది. "మిర్చి మసాలా" లో స్త్రీలు పోలీస్ పటేల్ చేసే లైంగిక అణచివేతను ఎదిరించి పోరాడుతారు. అంకుర్, నిశాంత్ స్త్రీలపై ఫ్యూడల్ సమాజం చేసే దోపిడీని, ఆ స్త్రీ నిరసననీ ప్రతిభావవంతంగా చిత్రించాయి. అర్థ్ సినిమా నాయిక భర్త మరో మహిళతో ప్రేమలో పడి విడాకులు అడిగితే ముందు తల్లడిల్లినా తర్వాత తన బలహీనతని జయించి తిరిగొచ్చిన భర్తని కాదని ధైర్యంగా జీవితాన్ని నిర్మించు కొంటుంది. మండి సినిమాలో వేశ్యావృత్తిలో స్త్రీలు పురుషులతో లైంగికంగానే కాక వ్యవస్థతో ఎలా ఆర్థికంగా దోపిడీ చేయబడతారో చూపించారు. రిహాయి సినిమాలో స్త్రీలు, స్త్రీ పురుషుల లైంగిక ప్రవర్తనలపై సమాజపు ద్వంద నీతిని ప్రశ్నిస్తారు. క్యా కైహెనా లో నాయిక గర్భవతి అయ్యాక ప్రేమికుడు కాదంటే, ఇందులో తనకు కూడా బాధ్యత ఉందని బిడ్డను కంటుంది. అన్ని అవమానాలు సహించాక, ఆ ప్రేమికుడు పెళ్లి చేసుకొంటానంటే వద్దని తనకు తోడుగా నిలిచిన స్నేహితుడ్ని ఎంచుకుంటుంది. దృష్టి, అస్తిత్వ సినిమాలు స్త్రీల లైంగికతపై చర్చ చేసిన సినిమాలు. శుభ లో నాయిక వ్యక్తిత్వం వున్న బలమైన పాత్ర. కమల సినిమా ఒక వాస్తవ ఘటన. ఒక ప్రాంతంలో కారు చౌకగా స్త్రీలను అమ్ముతారు అది ప్రపంచానికి చెప్పాలని ఒక జర్నలిస్ట్ ఒక స్త్రీని కొని తెస్తాడు. అమె అతని భార్యతో నిన్ను ఎంతకి కొన్నాడు అని అడుగుతుంది. స్త్రీలందరు అమ్మబడతారని నమ్ముతుంది ఆమె. ఘర్ అనే సినిమాలో సామూహిక అత్యాచారానికి గురైన నాయిక మళ్ళీ భర్తతో సాధారణ జీవితం గడపలేక న్యూనతకి గురైతే, ఒక ఆక్సిడెంట్ లాంటి సంఘటనతో ప్రేమ మారదనీ ఆమె తప్పేమీ లేదనీ అమె భర్తతో చెప్పించి మంచి ముగింపునిస్తాడు దర్శకుడు. ఇలాంటి ముగింపులు సమాజంలో మార్పుకి దోహదపడతాయి.

బాండిట్ క్వీన్ ఫూలన్ దేవి జీవితం ఆమె ఎదుర్కొన్న హింస, ప్రతిహింసల రికార్డు. నగేష్ కుకునూర్ లక్ష్మి సినిమా బాలికలతో వ్యభిచారం ఎలా వ్యవస్థీకృతంగా జరుగుతుందో చూపిస్తుంది. లక్ష్మి తన ప్రతిఘటనతో దాని నుండి బైట పడుతుంది. ఈయన డోర్ సినిమా కూడా బలమైన స్త్రీ పాత్రలున్న సినిమా. ఇటీవల వచ్చిన సినిమా పింక్. స్త్రీ కనుక నో అంటే నో అంతే అది ఆమె స్వేచ్ఛ్ అని బలంగా చెప్పింది. ఇటీవలే వచ్చిన గంగూబాయి వేశ్యల అణచివేత, వారి హక్కుల గురించి చర్చించిన చిత్రం. ఇది కూడా నిజజీవిత పాత్రే. విస్తృతమైన హిందీ సినిమా రంగంలో ఇంకా చాలానే గుర్తు చేసుకోవాల్సిన పాత్రలు వున్నాయి. వాటి గురించీ, ఇంకా ఇతర భాషలు, ఇతర దేశాల సినిమాల గురించి మరోసారి ప్రస్తావిస్తాను.

# బీజేపీ ఎన్నికల స్టంట్

## మహిళా రిజర్వేషన్ చట్టం - 2023



దుర్లభం. ప్రస్తుతం రాజకీయాల్లో ఎన్నికల్లో పోటీ చేసి గెలిచినా,దేశ ప్రయోజనాల గురించి మహిళల ప్రయోజనాల గురించి కాక సంకుచిత పార్టీ ప్రయోజనం, వ్యక్తిగత స్వార్థము ప్రధానం అవుతున్న దుస్థితి ఉన్నది. ఇటువంటి స్థితిలో స్త్రీలకు రాజకీయ అధికారం రావడం వల్ల ఆసంఖ్యాకంగా ఉన్న గ్రామీణ పేద స్త్రీలకు ఒరిగేది ఏమీ లేదు. గెలిచిన చట్టాలు అమలుకు నోచుకోక పోవడం వల్లమహిళల పరిస్థితిలో కొంత వరకు కూడా మార్పు రాలేదు. మహిళలు తమ నియోజకవర్గంలోని ప్తీల సమస్యలు తీర్చడం గానీ, పార్లమెంటులో స్వతంత్రంగా ఓటు వేయడం గాని, స్వతంత్రంగా ప్రవర్తించడం గానీ జరగదు. పార్టీ ఆదేశాలకు లోబడి ప్రవర్తించాల్సి ఉంటుంది. ఆయా సమస్యల విషయంలో ఆ పార్టీలోని స్త్రీల అభిప్రాయాలకు బలం ఉండదు. అసలు సాధారణ దళిత గిరిజన మహిళల బతుకులలో ఈ రిజర్వేషన్లు ఎంతవరకు అభివృద్ధికరమైన మార్పులు తెస్తున్నాయి? కేవలం చట్టసభల్లో మహిళల సంఖ్య పెరిగినంత మాత్రాన మహిళల సమస్యలు గట్టెక్కుతాయనుకోవడం సరికాదు. సమాజంలో సమానత్వం, స్వేచ్ఛ, ఆత్మగౌరవం, జీవించే హక్కు లాంటి ముఖ్యమైన అంశాలు సాధించకుండా కేవలం పంచాయితీల్లో, పార్లమెంట్లో సీట్లు రిజర్వ్ చేయడం వల్ల అసలు పరిష్కారం కావాల్సిన సమస్యలు పరిష్కారం కావు. చట్టసభల్లో స్త్రీలు ప్రవేశించడం వల్ల మహిళలకు సంబంధించిన చట్టాలను చేస్తారు కదా అనే వాదన కూడా ఉంది. మహిళలు పోరాడి సాధించుకున్న ఎన్నో చట్టాలు నేడు అమలులో లేవు. దీనికి ఉదాహరణ వరకట్న నిషేధ చట్టం. ఈ చట్టం కఠినంగా అమలు పరిస్తే వరకట్న వేధింపులు, హత్యలు ఆత్మహత్యలు జరగవు. ఇలాంటి ఎన్నో మహిళా చట్టాలు అమలుకు నోచుకోకపోవడం వల్ల మహిళల పరిస్థితిలో కొంత మేరకు కూడా మార్పు రాలేదు. ఉన్న వ్యవస్థ మారకుండా ఉన్న వ్యవస్థలోనే స్త్రీలు అధికారం సాధించాలనుకోవడం సాధ్యమయ్యే విషయమేనా? సమాజంలో నానాటికి బి పెరిగిపోతున్న ప్రీల అణచివేతకు కారణమైన పితృస్వామిక భావజాలాన్ని సమూలంగా పెకిలించాలి. దేశ ఆర్థిక రాజకీయ జీవనంలో స్త్రీలను నిర్లక్ష్యం చేయడానికి, వివక్షకు గురి చేయడానికి కారణమైన భూస్వామ్య సామ్రాజ్యవాద విధానాలు మారకుండా వ్యవస్థను మార్చడం అసాధ్యం. కేవలం ఎన్నికల రాజకీయాల్లో స్త్రీలు ప్రవేశించడం వల్ల స్త్రీలకు అధికారం రాదు. ఈ వ్యవస్థలో స్త్రీల విముక్తికి ప్రతిబంధకంగా ఉన్న అంశాలన్నిటిలో మౌలిక మార్పు వచ్చినప్పుడే స్త్రీల విముక్తి సాధ్యం. అదే మహిళల అసలైన విముక్తికి దారి తీస్తుంది.

### ఈటెల సమక్షంలో బీజేపీలో చేరిన

# బిఆర్ఎస్ నాయకులు మైసయ్య, సుదర్శన్



**శామీర్ పేట్ (జనంసాక్షి ):** బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుదర్శన్, సీనియర్ నాయకులు మైసయ్య 300 మంది అనుచరులతో కలిసి ఆదివారం బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ సమక్షంలో శామీర్ పేట్ లో బీజేపీ పార్టీలో చేరారు. వారికి ఈటెల కండువా కప్పి ఆహ్వానించారు. తుంకుంట అనురాగ్ అపార్ట్మెంట్ లో కత్తి వెంకటేష్ ఆధ్వర్యం లో 150 మంది బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఈటెల మాట్లాడుతూ.. రాబోయే ఎంపీ ఎన్నికలో బీజేపీ కి ఓటు వేసి నన్ను ఆశీర్వాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు విక్రం రెడ్డి, ఈశ్వర్ గౌడ్, నందా రెడ్డి, చంద్ర శేఖర్ యాదవ్, కరుణాకర్, నర్సింగ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# వీరశైవ సమాజాభివృద్ధికి తోడ్పాటు

- వీరశివ నిరుపేదలకు అన్ని విధాల ఆదుకుంటాం
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు ఏప్రిల్ 14(జనంసాక్షి) :**
వీర శైవ సమాజాభివృద్ధికి తోడ్పాటునందిస్తామని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తాండూరు పట్టణ సమీపంలోని వీరశైవ సమాజం ఆద్వర్యంలో సమాజం కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి సన్మానకార్యక్రం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కి సమాజం ఆద్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు.సమాజంలో నెలకోన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టి కి తీసుకోచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బసవేశ్వరుని అడుగు జాడలలో నదుచుకోవాలన్నారు. వీరశైవులంటేనే ప్రత్యేక గుర్తింపు అన్నారు.సమాజసేవలో, సేవకార్యక్రమంలో ఉంటారు.ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఓబిసిలో చేర్చేందుకు కృషి, ప్రభుత్వ ప్రకారం ఇండ్లు లేని పెదలకు అందజేస్తామన్నారు. రోడ్డు సౌకర్యం, నీటి సరఫరా చేయిస్తామన్నారు. ఎన్నికల కోడు ఉన్నందున పనులు నిలిచిపాయా అన్నారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాయకుడుగా కాకుండా సేవకుడిగా పనిచేస్తామన్నారు.ముఖ్యమంత్రి సకారంతో నియోజకవర్గ అబివృద్ధి చేస్తామన్నారు. బద్రేశ్వర ఆలయానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా జుట్టుపల్లి శ్రీరామస్వామి ఆలయ అబివృద్ధికి తోడ్పాటు అందిస్తామన్నారు.5సంవత్సరాలలో తాండూరు నియోజకవర్గ రూపురేఖలు మారుస్తాని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమళ్ ,కరణం పురుషోత్తం రావు, డాక్టర్ సంపత్ కుమార్ ,కౌన్సిలర్ సోమశేఖర్ ,కో అప్షన్ సభ్యులు ఉషా, సమాజం అద్యక్షకార్యదర్శులు అధ్యక్షులు అధ్యక్షులు ఆర్ బసవరాజ్, కార్యదర్శి రవికుమార్, వాలి శాంత్ కుమార్, చంద్రశేఖర్, సంపత్ కుమార్, వాలి శ్రావణ్ కుమార్,బద్రన్న, తదితరులు పాల్గొన్నారు.






# కార్పొరేట్ మతోన్మాద బిజెపిని ఓడించాలి

- మేడ్చల్ జిల్లా సిపిఎం పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :**
రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కార్పొరేట్ మతోన్మాద బిజెపిని ఓడించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య పిలుపునిచ్చారు. మేడ్చల్ జిల్లా సిపిఎం పార్టీ విస్తృతస్థాయి సమావేశం ఆదివారం కమలానగర్ లోని జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జె.చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య హాజరై ప్రసంగిస్తూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి పది సంవత్సరాలు గడుస్తున్నా, రాజ్యాంగ విలువలను ప్రజల యోగక్షేమాలను మరిచి, ప్రభుత్వ పథకాల అమలును నిర్వీర్యం చేస్తున్నారని, అదేవిధంగా పది సంవత్సరాల కాలంలో బీజేపీ ప్రభుత్వం మతోన్మాద విధానాలను, ప్రజలకు అంటగట్టి రాజకీయం చేయాలని చూస్తుందని వారన్నారు. మొదటి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, జన్ ధన్ యోజన కింద ప్రజల అకౌంట్లోకి 15 లక్షల రూపాయలు ఎక్కడ పోయాయని వారు ప్రశ్నించారు. అదేవిధంగా రైతుల పొట్టకొట్టే నల్లచట్టాలను తీసుకురావడం, పోరాడి సాధించిన కార్మిక చట్టాలను సవరణల పేరుతో తగ్గించడం, అనేక రకాల ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ మతం పేరుతో కులం పేరుతో ప్రమాదాన్ని ప్రేరేపిస్తుందని, దేశ అభివృద్ధిని మరిచిపోయి రైతాంగాన్ని కార్మిక వర్గాన్ని ఉపాధి విద్యను విస్మరిస్తుందని వారన్నారు.

రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలకి అనుకూలంగా, బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాశారని న్యూస్ క్లిక్ ఎడిటర్ నీ అరెస్టు చేసి, జైల్లో పెట్టారు. ఇంతవరకు బెయిల్ కూడా ఇవ్వలేదు. రాష్ట్రాల హక్కుల మీద దాడి రాష్ట్రానికి రావలసిన నిధులను ఇవ్వకుండా ఉండటం, వారికి వ్యతిరేకంగా ఉన్న ప్రభుత్వాలను కుల్చటం, రాజ్యాంగ సంస్థలని నిర్వీర్యం చేస్తున్నది, ఎలక్ట్రోల్ బాండ్లని చట్టం చేసి 8000 కోట్ల రూపాయలు పార్టీ ఫండ్ గా జమ చేసుకున్నది, సుప్రీంకోర్టు కలగజేసుకుని,

ఈ విధానం తప్పు ఎవరైతే బాండ్ల రూపంలో డబ్బుల వివరాలు బహిరంగపరచాలని సుప్రీంకోర్టు జోక్యంతో వివరాలు వెల్లడించింది అన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక నినాదంతో అధ్యక్ష తరహా పాలన తీసుకురావటానికి బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది అన్నారు.

బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వామపక్షాలతో కలిసి నిరుద్యోగం అధిక ధరలు అభివృద్ధి మీద దేశవ్యాప్తంగా బిజెపి పాలన వైఫల్యాలను ప్రజలకు చెప్పి సార్వత్రిక ఎన్నికలలో బిజెపి ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు.

**సిపిఎం కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు..**

అంతకు ముందు ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నర్సింగ్ రావు, జిల్లా కార్యదర్శి పి.సత్యం పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. స్వేచ్ఛ సమానత్వం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన, గొప్ప వ్యక్తి మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొనియాడారు. భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులు, బలహీనవర్గాల ప్రజలకు అందినప్పుడే ఆయనకిచ్చే నిజమైన నివాళులని అన్నారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కుల కోసం అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

### ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని

# ఘన విజయంతో గెలిపించాలి

### కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేఎల్ఆర్



**మహేశ్వరం,ఏప్రిల్ 14 (జనం సాక్షి) :** మహేశ్వరం నియోజవర్గంలోని మహేశ్వరం మండలం విఆర్ ఎం కాంప్లెక్స్ లో నిర్వహించిన మండల ముఖ్య నాయకుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మహేశ్వరం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కేఎల్ఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ.. మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను నాలుగు భాగాలుగా విభజించి నాలుగు క్లస్టర్‌గా ఏర్పాటు చేసి ఆ నాలుగు క్లస్టర్లలో ముఖ్యమైన నాయకులను ఇన్చార్జి గా నియమించాలని తెలిపారు ప్రతి బూత్ అధ్యక్షుల కింద తొమ్మిది మంది సభ్యులను చేర్చి పదిమంది సభ్యులుగా ఒక బూత్ కమిటీలు ఏర్పాటు చేయాలని తెలియజేశారు.ప్రతి బూతు స్థాయి నాయకుడు ఇరవై ఐదు ఇండ్లకు ఇన్చార్జిగా నియమించాలి ఆ ఇరవై ఐదు ఇండ్లకు సంబంధించిన ఓటర్ల వివరాలు సంభదిత బూత్ ఇన్చార్జి దగ్గర ఉండాలని అన్నారు. క్లస్టర్ ఇంచార్జ్ గా ఉన్న ముఖ్యమైన నాయకులు బూతుల్లో మన బూత్ కమిటీ సభ్యులు ఎలా పని చేస్తున్నారో నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. కింది స్థాయిలో ఎటువంటి సమస్యలైనా తలెత్తుతే క్లస్టర్ ఇంచార్జ్ కి తెలియజేయాలని సూచించారు. మీ అందరికీ తెలిసిన విషయమే నేను విజయం సాధించలేక పోయిన ఎల్లవేళలా మీకు తోడుగా నీడగా వుంటునాన్నని మీకూ అందరికీ తెలుసు. ఎంపీ విజయం కోసం మీరంతా సైనికులుగా పనిచేయాలని మన ఎంపీ ఎన్నికల తర్వాత జరగబోయే సర్పంచ్ ,ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎన్నికల్లో మిమ్మల్ని గెలిపించే బాధ్యత నాది అని సభాముఖంగా తెలియజేసారు. పాతా కొత్త ఇప్పటి నుంచి వదిలేయండి మన అందరం ఒక కుటుంబ సభ్యులాగా కలిసిమెలిసి ఎన్నికల్లో పని చేసి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ని ఘనవిజయంతో గెలిపించి ఆ గెలుపుని సోనియమ్మకి, రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డి కి బహుమతిగా అందజేయాలన్నారు . ఈ కార్యక్రమంలో ఇన్చార్జి నిజాముద్దీన్, తీగల అనిత రెడ్డి, దేపభాస్కర్ రెడ్డి, రఘుమా రెడ్డి, సునీత ఆంధ్య నాయక్, కూన యాదయ్య, రాకేష్ రెడ్డి, రఘుపతి ఆవుల యాదయ్య, అల్లెకుమార్,ఇజ్రాయిల్ ,పాల్గొన్నారు.



## అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు మరువలేనివి

**మహేశ్వరం, ఏప్రిల్ 14(జనం సాక్షి)**
దేశం గర్వించదగ్గ మేధావులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అగ్రగన్యుడని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం అన్నారు. ఆదివారం రాజ్యాంగ ప్రదాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మహా మేధావి, బహు ప్రజ్ఞాశీలి, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఎల్బీనగర్, ఈసీఐఎల్ చౌరస్తాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కౌలే జగన్నాథం మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. సమ సమాజ నిర్మాణం కోసం కృషి చేసిన అంబేద్కర్ ఆశయాలను కోనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, కౌలే అభిషేక్ పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం



**జవహర్ నగర్ ఏప్రిల్ 14 జనం సాక్షి :**
జవహర్‌నగర్ మహనీయుల ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో జయంతి వేడుకలు అంబేద్కర్ కలలు కన్న సమాజాన్ని నిర్మిద్దామని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేషియాదవ్ అన్నారు. ఆదివారం జవహర్ నగర్ కార్పోరేషన్లో మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షులు మండల సురేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ కులమతాలు పోవాలని కలలుకన్నా ఇప్పటి వరకు పోలేదన్నారు. 77 ఏండ్లు గడిచినా చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు రాలేదని, మహిళా రిజర్వేషన్ల అమలు జరగడం లేదన్నారు. భారత దేశ చరిత్రలోనె అన్ని కులాలు, మతాలు, ప్రజా సంఘాలు, రాజకీయపార్టీలతో కలిసి మహనీయుల ఉత్సవ కమిటీని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ ఉత్సవ కమిటీ హైదరబాద్కు వేదిక కావాలని దీన్ని దేశవ్యాప్తంగా అమలు జరిపేలా ప్రతీ ఒక్కరు ముందుకు రావాలన్నారు. ప్రజా కవి. అంబేద్కరిస్టు జయరాజు మాట్లాడుతూ సమాజంలో సమానత్వం రావాలని దీని కోసం కృషి చేస్తున్న మహనీయుల ఉత్సవ కమిటీని అభినందించారు. విద్యతోనే సమాజంలో మార్పు వస్తుందని ప్రతీ ఒక్కరు చదువుకోవాలని అప్పుడే అంబేద్కర్ ఆశయాలను సాదిస్తామన్నారు. అంబేద్కర్ ఆలోచనా విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు పాటుపడాలన్నారు. జవహర్ నగర్ పాలకవర్గంతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు. కుల సంఘాల నాయకులు, ఈకార్యక్రమంలో ప్రజాసంఘాల నేతలు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
15 ఏప్రిల్ 2024
తెలంగాణ

# కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

## బిజెపికి చరమగీతం పాడాలి : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**వైరా, ఏప్రిల్14 (జనంసాక్షి) :** ఖమ్మం జిల్లా ,వైరా నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ ఖమ్మం పార్లమెంటరీ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు సమావేశంలో ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గం ఇన్చార్జి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారుఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయం అని అన్నారు .రాహుల్ గాంధీని ప్రధానిగా చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కష్టపడాల నీ కోరారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వంకులాలను మతాలను రెచ్చగొట్టి ,రామ మందిరం పేరుతో రెండు సార్లు అధికారం చేపట్టింది వచ్చే ఎన్నికల్లో బిజెపికి చరమగీతం పాడాలని కోరారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీ పథకాలను ఇప్పటికే ఐదు అమలు చేసింది కాంగ్రెస్ పార్టీ నేతలు పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చింది కాంగ్రెస్ పార్టీ నేతలపై ఫోన్ టాపింగ్ సైతం పెట్టి ఇబ్బందులకు గురిచేసిన రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చింది ఫోన్ టాపింగ్ చేసిన నేతలపై రాబోయే రోజుల్లో చట్టపరంగా చర్యలు ఉంటాయి వారికి సువ్వలు లెక్కపెట్టే రోజులు దగ్గరపడ్డాయి ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు దోచుకున్నారు నీటిని స్టోరేజీ చేయటంలో విఫలమయ్యారు వేసవికాలంలో నీటి సమస్యను తెరమీదకు తెచ్చి ప్రజల వద్దకు వచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు గత ప్రభుత్వం లో అధికారం చేపట్టిన మంత్రులు సైతం భూ కబ్జాలకు పాల్పడ్డారు వారికి తగిన శాస్తి చూపిస్తాం అని హెచ్చరించారు వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో అన్ని పార్లమెంటు స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపు కాయం అని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గెద్దంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, ఐదు మండలాల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, వడ్డే నారాయణరావు, స్వర్ణ నరేందర్, తలారి చంద్ర ప్రకాష్, మంగీలాల్ నాయక్, వైరా సొసైటీ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, లేళ్ళ వెంకట రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల కృష్ణా ప్రసాద్, పోదిల హరినాథ్, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, రాంపూడి రోశయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ దర్జీ చెన్నారావు, బోళ్ళ గంగారావు, పల్లపు కొండలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె రత్నం, మరో మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య, ఐదు మండల కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దయెత్తున పాల్గొన్నారు.



## లోకసభ ఎన్నికల సహాయక కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ గౌతం

**ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** సాధారణ లోకసభ ఎన్నికలు-2024 సహాయక కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఆదివారం కలెక్టర్, నూతన కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన లోకసభ ఎన్నికల సహాయక కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లోకసభ ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థుల సహాయార్థం సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈ కేంద్రంలో ఎన్నికల సంఘం నుండి పంపబడిన నామినేషన్ పత్రాలు అభ్యర్థులకు అందుబాటులో ఉంచినట్లు, వారికి నామినేషన్ పట్ల సందేహాల ఉంటే నివృత్తి చేయనున్నట్లు ఆయన అన్నారు. పోటీ అభ్యర్థులు, ప్రపోజర్ల ఓటు ఉన్నది, ఏ పోలింగ్ స్టేషన్ పరిధిలో పార్ట్ నెంబర్, సీరియల్ నెంబర్లు తెలుపుటకు ఏర్పాట్లు చేసినట్లు, నామినేషన్ తో జతపరచు పత్రాల పట్ల అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఇట్టి సహాయక కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో అరుణ, ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు ఉన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారు

## జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 14 (జనంసాక్షి):** మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని, వారు చూపిన మార్గంలో నడవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఆదివారం డా. బి.ఆర్. అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కలెక్టర్, డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాణంలో డా. బి.ఆర్. అంబేద్కర్ కీలక పాత్ర పోషించారన్నారు. చాలా దేశాల్లో రాజ్యాంగం కొత్త తరాలకు కాలం చెల్లినదిగా మారడంతో తిరిగి క్రొత్త రాజ్యాంగ రూపకల్పన చేశారని, మన భారత రాజ్యాంగం నేటికి అనుసరణీయంగా ఉండి, ఒక దిక్సూచి గా ఉందని అన్నారు. రాజ్యాంగం మేరకు క్రొత్త రాష్ట్రాలు, తెలంగాణ ఏర్పాటు జరిగిందన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ గొప్ప మేధావి అని, రాజకీయవేత్త, సామాజికవేత్త, ఆర్థికవేత్త, గొప్ప స్కాలర్ అని కొనియాడారు. ఆయన ఎన్ని పుస్తకాలు రచించారని, విషయ పరిజ్ఞానంలో ఎంతో లోతుకు వెళ్లి, పరిశోధన చేసేవారని, అందరికి అర్థం అయ్యేలా ఆయన రచనలు ఉన్నాయని, మరెవ్వరూ ఇలా లేరని అన్నారు. నాలుగు సంవత్సరాల క్రితం ప్రతి సంవత్సరం డా. బి.ఆర్. అంబేద్కర్ రచించిన ఒక పుస్తకం చదవాలని అనుకున్నానని, దీనిని అమలుచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ జీవితమే ఒక సందేశమని ఆయన అన్నారు. చిన్నతనంలో తాను పడ్డ కష్టాలు మరొకరు పడకూడదని, రాజ్యాంగంలో అన్ని జాగ్రత్తలు తీసుకున్నారని ఆయన అన్నారు. చాలా దేశాల్లో ఇప్పటికి అందరికి ఓటుహక్కు లేదని, రాజ్యాంగం లోనే అందరికి సమానత్వం, అందరికి ఓటుహక్కు కల్పించారని అన్నారు. కుల, మత, ధన, అక్షరాస్యత అని ఎలాంటి బేధాలు లేకుండా అందరికీ ఓటుహక్కు కల్పన ఉందని ఆయన తెలిపారు. రాజ్యాంగం మనకు హక్కులతో పాటు బాధ్యతలు ఇచ్చిందని, రాజ్యాంగం మనకు భగవద్గీత, బైబిల్, ఖురాన్ లాంటిదని, బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న మనం రాజ్యాంగం మేరకు నడుచుకోవాలని కలెక్టర్ అన్నార ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి రాజ్యాంగం ద్వారా దిశా నిర్దేశం చేసిన మహనీయుడ అంబేద్కర్

## స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు

**తుంగతుర్తి ఏప్రిల్ 14 (జనంసాక్షి):** భారతదేశానికి దార్శనికునిగా మార్గదర్శగా భారత రాజ్యాంగం ద్వారా దిశా నిర్దేశం చేసిన డాక్టర్ అంబేద్కర్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. ఆదివారం డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత ,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న అవార్డు గ్రహీత దళితుల పట్ల నాడు ఉన్న వివక్షతను రూపుమాపేందుకు అంబేద్కర్ తన జీవితకాలం చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు. పోరాటం ఈ దేశ యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు,దేశంలోని సామాజిక విభజనపై,అసమానత్వంపై తన జీవితాంతం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమానత విలువను హక్కుగా చేసిన రాజ్యాంగ నిర్మాణ నాయకుడు,అణగారిన ప్రజల గుండెచప్పుడు అయిన బాబాసాహెబ్ అంబేద్కర్ చిరస్మరణీయుడు అన్నారు.అంబేద్కర్ తన శేష జీవితాన్ని దళిత సమాజం పునరుద్ధరణకు అంకితం చేశారని కొనియాడారు. అంటరానితనాన్ని రూపుమాపడానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని, కుల వ్యవస్థ నిర్మూలనకు తన గ్రంథాలతో ఎంతో ప్రచారం చేసి ప్రజలను చైతన్యవంతులను చేశారని అన్నారు.ఆధునిక భారతదేశంలో రాజకీయ విప్లవం కోసమే కాకుండా సామాజిక విప్లవం కోసం పోరాటం చేసిన గొప్ప దూరదృష్టి కలిగిన యోధుడని కొనియాడారు. నేటి యువత ప్రతి ఒక్కరు ఆ మహనీయుడి ఆశయ సాధన కోసం కృషి చేయాలని సూచించారు.. అంతకుముందు ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు,ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్,సిపిఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య,వివిధ విద్యార్థి సంఘాల,ప్రజా సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ. కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బి గ్రేడ్ జిల్లా అధ్యక్షులు కాసర్ల గణేష్. పెదబోయిన అజయ్. కొమ్ము జోహార్. గంగరాజు. ఉప్పుల రాంబాబు. ఎన్ శంకర్. నవీన్. తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర ఉన్నంతకాలం అంబేద్కర్ ఉంటారు..

## అంబేద్కర్ స్ఫూర్తితో కేసీఆర్ పాలన ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, తాతా మధు



**ఖమ్మంటౌన్, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసికెళ్లాలని బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఘనంగా నివాళు లర్పించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఖమ్మం లోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం నామ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తితో కేసీఆర్ పాలన సాగించి, దేశంలో ఎక్కడా లేని విధంగా హైదరాబాద్ లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారని అన్నారు. అంతేకాకుండా సచివాలయానికి కూడా ఆయన పేరు పెట్టడం జరిగిందన్నారు. నూతన పార్లమెంట్ కు ఆయన పేరు పెట్టాలని పార్లమెంట్ సాక్షిగా కేంద్రాన్ని డిమాండ్ చేసిన సంగతిని గుర్తు చేశారు.సమానత్వం కోసం, విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, ఆయన రూపొందించిన ఆర్టికల్ 3 వల్లనే తెలంగాణా రాష్ట్రం వచ్చిందన్నారు .ఆ మహనీయుని ఆశయాలను ముందుకు తీసుకెళదామని పేర్కొన్నారు.భారత్ చరిత్ర ఉన్ననాళ్లు అంబేద్కర్ చరిత్రలో నిలిచిపోతారని నామ అన్నారు. ఆ మహనీయుడు రాసిన రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుర్తు చేశారు. ఎంపి వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ అంబేద్కర్ బాటలో కేసీఆర్ నడిచారని అన్నారు.ఆయన స్ఫూర్తితో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేశారని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించి, ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధు ,మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మేయర్ పునుకొల్లు నీరజ, పార్టీ నాయకులు తాళ్లూరి జీవన్, పగడాల నాగరాజు, దిండిగాల రాజేందర్, బొమ్మెర రామ్మూర్తి, సుబ్బారావు, ఉప్పల వెంకట రమణ, చిత్తారు సింహాద్రి యాదవ్, శీలంశెట్టి వీరభద్రం,ముస్లిం మైనారిటీ నాయకులు తాజుద్దీన్, పార్టీ నాయకులు చెరుకుమల్లి రవి,వాకదాని కోటేశ్వరరావు, బెల్లం వేణు,మేకల సుగుణారావు, పలువురు కార్పొరేటర్లు జ్యోతిరెడ్డి, తదితరులతో పాటు నామ సేవా సమితి నుంచి రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.



# అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే రాగమయి

**కల్లూరు, ఏప్రిల్ 14 (జనంసాక్షి):** భారతదేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన సామాజికవేత్త భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను కల్లూరులో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కల్లూరు పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీలోని అంబేద్కర్ విగ్రహం కూడలి వద్ద అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జయంతి వేడుకలలో, అదేవిధంగా కల్లూరు పట్టణ మెయిన్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలోఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం, సమాచార ప్రచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమై, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, ముvva విజయబాబు, ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కల్లూరు పట్టణ మెయిన్ సెంటర్ లో ఏర్పాటు అంబేద్కర్ జయంతి వేడుకల కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోనీ సామాజిక అసమానతలను తొలగించి అణగారిన వర్గాలకు సమన్యాయం అందించాలని లక్ష్యంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక అంశాలకు చోటు కల్పించారని పేర్కొన్నారు. సమాజంలోని అట్టడుగు స్థాయి ప్రజల సాధికారత కోసం అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత శిఖరం..ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్

## జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** భారత రాజ్యాంగ నిర్మాతగా భారత దేశ ఔనత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత జ్ఞాన శిఖరం, ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్. అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లతతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో భారత కీర్తిని పెంపొందింపజేసిన ఒక ఉన్నత శిఖరం భారత రత్న డాక్టర్ బిఆర్. అంబేద్కర్ అని, వారి మహోన్నత సేవలు నాటికి, నేటికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.నవ సమాజ నిర్మాణం కోసం రాజ్యాంగం రచించబడిందని,ప్రపంచం గర్వించే విధంగా 32 డిగ్రీలు పొంది దేశానికి మహోన్నతమైన సేవలందించి ప్రపంచ ప్రజాస్వామ్య స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని వివరించారు.వారి మహోన్నతమైన సేవలకు గాను భారత రత్న బిరుదును కేంద్ర ప్రభుత్వం అందించిందని గుర్తు చేశారు.తదుపరి కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలో పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహోన్నత వ్యక్తులైన డాక్టర్ బిఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే,డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జీవిత చరిత్రలపై పది వేల పుస్తకాలు ముద్రించి అన్ని వసతి గృహాలు, పాఠశాలలో అందజేస్తామని, అందుకు గాను ముగ్గురితో ఒక కమిటీ వేసి తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.ఆయన రాసిన పుస్తకాలతో సహా 50 వేల పుస్తకాలతో రాజ్ గృహ అనే అతి పెద్ద లైబ్రరీ ఏర్పాటు చేసి నవ సమాజానికి స్ఫూర్తిగా నిలిచారని, అంతరాల దొంతరలు లేని సమాంతర సమాజం కోసం ఆయన తన జీవితాంతం కృషి చేశారని అన్నారు.రాజ్యాంగ స్ఫూర్తిని భావి భారత పౌరులకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ అప్పారావు, ఆర్డిఓ వేణు మాధవ్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి లలిత, తహశీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, జిల్లా అధికారులు, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తోంది

## మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి



**నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 14, (జనంసాక్షి):** రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అన్నారు. మిర్యాలగూడ లో ఆదివారం కార్యకర్తల సన్నాక సమావేశంలో ఆయన మాట్లాడుతూ,పేక్ కేస్లు,లీక్ లు తప్ప కాంగ్రెస్ కు పాలన చేతకాదనీ విమర్శించారు.పొలాలు ఎండిపోతుంటె ఎవ్వడు పట్టించుకోవడం లేదు,కేసీఆర్ వ్యతిరేక మీడియా కూడా విషం చిమ్ముతున్నదనీ తెలిపారు. సమైక్య పాలనలో నా ఫోన్ కూడా ట్యాప్ చేశారనీ గుర్తు చేశారు.లగడపాటి రాజగోపాల్ నా ఫోన్ ట్యాప్ చేశారనీ, వాళ్లపై చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు.తెలంగాణ ఉద్యమంలో నాయకుల ఫోన్లు ట్యాప్ చేశారనీ చెప్పారు.పదేళ్లు అధికారంలో ఉన్నాం,పోలీసులను ఏనాడు వాడుకోలేదు,అక్రమ కేస్ లు పెట్టలేదనీ, ఎండిన పంటలకు నీళ్లు ఇవ్వమంటే చేతకాని దద్దమ్మలు కాంగ్రెస్ వాళ్లనీ పేర్కొన్నారు.ఆత్మహత్య చేసుకున్న అన్నదాతలు లిస్ట్ ప్రభుత్వం కి ఇస్తే పట్టించుకోలేదన్నారు.ఇక జిల్లా మంత్రి ఎగిరెగిరి పడుతున్నాడనీ,మిము అధికారంలో వున్నప్పుడు సాగర్ డెడ్ స్టోరేజ్ లో కూడా నీళ్లు ఇచ్చినం,ఇప్పుడు సాగర్ లో నీళ్లు వున్నా ఇవ్వలేని,చేతకాని వేదవలు కాంగ్రెస్ పార్టీ వాళ్ళన్నారు.రేవంత్ చెప్పులు తుడుస్తున్నాడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఎక్కడ పదవి వస్తుందో,నా మంత్రి పదవి ఏడా పోతుందో అని కోమటిరెడ్డి బెంగ పెట్టుకున్నాడునీ దుయ్యబట్టారు. కాంగ్రెస్ చెప్పిన మాయ హామీలపై ఎక్కడికక్కడ నిలదియాలనీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.గ్రామాల్లో చైతన్యం రావాలి ప్రజలు మోస పోవద్దు,కేసీఆర్ మాత్రమే తెలంగాణ కు శ్రీరామరక్ష, గులాబీ జెండా వేసుకున్న యోధులు మన కార్యకర్తలనీ పేర్కొన్నారు.ఏ మాత్రం పోర పాటు చేసినా ఆగం అయితాము, ఇప్పటికే తెలంగాణ సర్వనాశనం అయింది.తెలంగాణ హక్కులను కాపాడేది కెసిఆర్ నని అన్నారు.

# చిట్యాలలో అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు



**చిట్యాల ఏప్రిల్ 14 (జనంసాక్షి):** అంబేద్కర్ జయంతి వేడుకలు పాల్గొన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,వేముల వీరేశం కోట్ల మంది జీవితాల్లో వెలుగు నింపి అక్షరాన్ని ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచ ఎల్లలు దాటించిన మహోన్నత మూర్తి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ అని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వేముల వీరేశం అన్నారు. అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా చిట్యాల పట్టణంలో కనకదుర్గ ఆలయ సెంటర్లో మహనీయుల విగ్రహాల వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం, సమానత్వం కోసం అంబేద్కర్ కృషి ఎనలేనిది అన్నారు.రాజకీయాలకు దిశా దశ చూపిన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు ఆయన అడుగుజాడల్లో అందరు పయనించాలన్నారు అంబేద్కర్ రాజ్యాంగం రచించి అందరికీ సమాన హక్కులు కల్పించిన వ్యక్తి అన్నారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు చదువుల్లో ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించి వారి ఉన్నత చదువులకు బాట లు వేసిన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు కాంగ్రెస్ ప్రభుత్వం వారి ఆశయ సాధనలో పనిచేస్తుందన్నారు భారత ప్రజలు స్వేచ్ఛతో హక్కులతో జీవిస్తున్నారంటే అది అంబేద్కర్ చేసిన కృషి అన్నారు ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీ



చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మహనీయుల విగ్రహాల వ్యవస్థాపక చైర్మన్ పోకల దేవదాస్ స్థానిక కౌన్సిలర్లు కోనేటి కృష్ణ రెమడాల లింగస్వామి జడల పూలమ్మ చిన్న మల్లయ్య యాదవ్ గుడిపాటి లక్ష్మీనరసింహ కాటం వెంకన్న ఎద్దులపూరి కృష్ణ ఏర్పుల పరమేష్ బోడ స్వామి బోడ శ్రీను సాగర్ల గోవర్ధన్ ఎండి ఇబ్రహీం కళ్లెం నరసింహ సల్ల రాజు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వినియోగదారుల మన్ననలను పొందాలి

## - మాజీ మంత్రి ఆర్డీఆర్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** వినియోగదారుల నమ్మకాన్ని పొందినప్పుడే ఏ వ్యాపారమైనా వృద్ధి చెందుతుందని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఏ మొబైల్స్ సేల్స్ అండ్ సర్వీస్ షాపును ఆయన ప్రారంభించి మాట్లాడారు. నాణ్యమైన, నమ్మకమైన వస్తు సేవలను వినియోగదారులకు అందించాలని సూచించారు.యువత స్వశక్తితో ఎదిగి ఆదర్శంగా నిలవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వేణారెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్లు అనంతుల యాదగిరి, రాపర్తి శ్రీనివాస్, ఎలిమినేటి అభినయ్, జహీర్, నాయకులు దిలీప్ రెడ్డి, శనగాని రాంబాబు గౌడ్, షాప్ నిర్వాహకులు బజ్జూరి నీలయ్య, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

విపణి

# పసిడి పరుగుకు బ్రేకులు

## ఎగుమతుల్లో డీలా..



**దిల్లీ:** గత ఆర్థిక సంవత్సరంలో వాహన ఎగుమతులు తగ్గుముఖం పట్టాయి. అంతకుముందు ఏడాదితో పోలిస్తే 5.5శాతం శాతం తగ్గినట్లు 'వాహన తయారీదార్ల సమాఖ్య వెల్లడించింది. విదేశీ మార్కెట్లలో ద్రవ్య సంక్షోభమే దీనికి కారణమని పేర్కొంది. 2023లో ఆర్థిక సంవత్సరంలో 47,61,299 యూనిట్లుగా ఉన్న ఎగుమతులు.. 2024 నాటికి 45,00,492కు పరిమితమయ్యాయి. ప్రయాణికుల వాహన ఎగుమతులు 6,62,703 యూనిట్ల నుంచి 1.4 శాతం పెరిగి 6,72,105కు చేరాయి. 2023లో 36,52,122 యూనిట్లుగా ఉన్న ద్విచక్ర వాహన ఎగుమతులు 2024 నాటికి 5.3శాతం తగ్గి 34,58,416కు పరిమితమయ్యాయి. వాణిజ్య వాహనాల ఎగుమతులు కూడా క్షీణించాయి. 2023లో 78,645 యూనిట్లుగా ఉండగా.. ఆ సంఖ్య 2024లో 65,816కు తగ్గింది. త్రిచక్ర వాహన ఎగుమతులు 3,65,549 యూనిట్ల నుంచి 18శాతం తగ్గి 2,99,977 యూనిట్లకు చేరాయి. మారుతీ సుజుకీ ఎగుమతులు 2,55,439 యూనిట్ల నుంచి 2,80,712కు చేరాయి. హ్యుందాయ్ మోటార్స్ 1,63,155, కియా మోటార్స్ 52,105, ఫోక్స్‌వ్యాగన్ 44,180 యూనిట్ల వాహనాలను ఎగుమతి చేశాయి. నిస్సాన్ మోటార్ ఇండియా 42,989, హోండా 37,589 యూనిట్ల కార్లను విదేశాల్లో విక్రయించాయి.

## రికార్డు లాభాల్లో నెట్‌ఫ్లిక్స్

**జనంసాక్షి:** ప్రముఖ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ తీసుకున్న ఒక్క కఠిన నిర్ణయంతో దాని లాభాలు అమాంతం పెరగనున్నాయి. 'వన్ డే' పాపులర్ షో విడుదల, పాస్‌వర్డ్ షేరింగ్ కట్టడి చర్యల తర్వాత నెట్‌ఫ్లిక్స్ లాభాలు కొత్త రికార్డును తాకనున్నాయి. వాల్ స్ట్రీట్ అంచనాల ప్రకారం.. ఈ స్ట్రీమింగ్ దిగ్గజం ఈ సంవత్సరంలో మొదటి మూడు నెలల్లో 4.7 మిలియన్ల మంది సబ్‌స్క్రైబర్‌లను సాధించింది. 2020 కోవిడ్ లాక్‌డౌన్‌ల తర్వాత సబ్‌స్క్రైబర్‌ల సంఖ్య పెరుగుదల ఇదే అత్యధికం. అయితే నెట్‌ఫ్లిక్స్ ఈ స్థాయిలో పుంజుకోవడానికి పాస్‌వర్డ్ షేరింగ్‌ను కట్టడి చేయడమే కారణంగా తెలుస్తోంది. అయితే 2022లో ప్రకటనలతో కూడిన చౌకైన నెలవారీ చెల్లింపు ప్లాన్‌ను ప్రవేశపెట్టినప్పటి నుండి నెట్‌ఫ్లిక్స్‌కు యూజర్ల సంఖ్య పెరిగింది. రీఫినిటివ్ డేటా ప్రకారం.. నెట్‌ఫ్లిక్స్ లాభాలు 50 శాతం కంటే ఎక్కువ పెరిగి దాదాపు రూ. 16 వేల కోట్లకు చేరుకోవచ్చని అంచనా. కంపెనీకి సంబంధించి ఏ ఆర్థిక సంవత్సరంలోనైనా మొదటి త్రైమాసికంలో ఇవే అత్యధిక లాభాలు కానున్నాయి.

## స్థిరంగా బంగారం ధరలు



**జనంసాక్షి:** బంగారం కొనుగోలు దారులకు భారీ శుభవార్త. నిన్న మొన్నటి వరకు ఆకాశమే హద్దుగా పెరిగిపోతున్న పసిడి ధరలకు బ్రేకులు పడ్డాయి. శనివారం నాటికి బంగారం ధరలు భారీగా తగ్గాయి. ఏప్రిల్ 13న 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారంపై రూ.700, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై రూ.760 తగ్గాయి. దేశంలోని వివిధ ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఇలా ఉన్నాయి హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం రూ.66,500 ఉండగా 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.72,550గా ఉంది విజయవాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం రూ.66,500 ఉండగా 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.72,550గా ఉంది వైజాగ్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం రూ.66,500 ఉండగా 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.72,550గా ఉంది గుంటూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం గుంటూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం రూ.66,500 ఉండగా 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.72,550గా ఉంది ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం రూ.66,500 ఉండగా 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.72,550గా ఉంది బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం రూ.66,500 ఉండగా 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.72,550గా ఉంది చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం రూ.67,800 ఉండగా 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.73,960గా ఉంది

## '28 రోజులు' టెన్షన్ లేదిక!


### ఎయిర్‌టెల్ కొత్త రీచార్జ్ ప్లాన్..


దేశంలోని ప్రముఖ టెలికాం ప్రొవైడర్‌లలో ఒకటైన ఎయిర్‌టెల్ సరికొత్త రీఛార్జ్ ప్లాన్‌ను పరిచయం చేసింది. నెలవారీ రీచార్జ్‌కు సంబంధించి టెలికాం కంపెనీలు సాధారణంగా 28 రోజుల వ్యాలిడిటీనే అందిస్తుంటాయి. అయితే తక్కువ వ్యాలిడిటీతో ఇబ్బందిపడే కస్టమర్ల కోసం ఎయిర్‌టెల్ 35 రోజుల వ్యాలిడిటీతో కొత్త ప్లాన్‌ను తీసుకొచ్చింది. రీఛార్జ్ ప్లాన్‌లలో తక్కువ వ్యాలిడిటీ పీరియడ్‌ల సమస్యకు ప్రతిస్పందనగా ఎయిర్‌టెల్ నుండి తాజా ఆఫర్ వచ్చింది. అంతరాయం లేని సేవల కోసం ప్రతి 28 రోజులకు ఒకసారి రీఛార్జ్ చేసుకోవడం వల్ల చాలా మంది వినియోగదారులు తరచుగా అసౌకర్యానికి గురవుతుంటారు. ఈ సవాలును గుర్తించి ఎయిర్‌టెల్ 35 రోజుల పాటు ఎక్స్‌టెండెడ్ వ్యాలిడిటీని అందిస్తూ రూ.289 ధరతో కొత్త రీఛార్జ్ ప్లాన్‌ను ఆవిష్కరించింది. ఎయిర్‌టెల్ కొత్త రూ. 289 రీఛార్జ్ ప్లాన్ అధిక వ్యాలిడిటీని అందించడమే కాకుండా వినియోగదారులకు అదనపు ప్రయోజనాలను కూడా అందిస్తుంది. చెల్లుబాటు వ్యవధిలో అపరిమిత కాలింగ్‌తో పాటు, రోజుకు 300 ఉచిత ఎస్ఎంఎస్‌లు చేసుకోవచ్చు. అయితే అధిక డేటా అవసరాలు ఉన్న వినియోగదారులకు ఇది సరైన ఎంపిక కాకపోవచ్చు. ఎందుకంటే మొత్తం చెల్లుబాటు వ్యవధికి 4జీ డేటా మాత్రమే ఈ ప్లాన్‌పై లభిస్తుంది.

## ఇక మేనేజర్లకు రాం..రాం..

### ప్రముఖ కంపెనీ సరికొత్త ప్లాన్

జర్మన్ ఫార్మాస్యూటికల్ దిగ్గజం బేయర్ వినూత్న ప్రణాళిక రచించింది. బిజినెస్ ఇన్‌సైడర్ నివేదిక ప్రకారం.. బేయర్ కొన్ని నిర్మాణాత్మక మార్పులు చేస్తోంది .కార్పొరేట్ బ్యూరోక్రసీని తగ్గించడం, ఉద్యోగులకు ఎక్కువ స్వయంప్రతిపత్తి కల్పించడం, వ్యాపారాన్ని సమర్థవంతంగా ఆవిష్కరించేలా చేయడం ఈ ప్రణాళిక లక్ష్యం. కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బిల్ ఆండర్సన్ దీనికి "డైనమిక్ షేర్డ్ ఓనర్‌షిప్" అని పేరు పెట్టారు. కంపెనీ నిబంధనలకు సంబంధించి 1,300 జీలకుపైగా ఉన్న లిటరల్ కార్పొరేట్ రూల్‌బుక్‌ను తగ్గించాలని యోచిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇది 'వార్ అండ్ పీస్' పుస్తకం కంటే ఎక్కువగా ఉందని చమత్కరించారు. మిడిల్ మేనేజర్‌లను తగ్గించి, ప్రాజెక్ట్‌లను ఎంచుకోవడంలో ఉద్యోగులకు వెసులుబాటు కల్పించాలని యోచిస్తున్నట్లు బిల్ ఆండర్సన్ తెలిపారు. వాల్ స్ట్రీట్ జర్నల్ ప్రకారం.. ఈ కొత్త వ్యవస్థ గురించి గురించి న్యూజెర్సీలో కొంతమంది ఉద్యోగులకు ఇప్పటికే అవగాహన కల్పించారు. నూతన ప్రణాళికలో భాగంగా తొలగించనున్న మేనేజర్ల సంఖ్యను కంపెనీ వెల్లడించలేదు. అయితే యూఎస్‌కు చెందిన వేలాది మంది మేనేజర్లకు కంపెనీ ఇతర ఉద్యోగాలు కేటాయించనుందని వాల్ స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. బేయర్స్ సీఈవో అండర్సన్ ప్రతిపాదన కంపెనీ సంస్థాగత ఖర్చులను సుమారు 2 బిలియన్ యూరోలు తగ్గిస్తుందని జర్మన్ కార్పొరేషన్ మార్చిలో పేర్కొంది. గత సంవత్సరంలో బేయర్ షేర్లు 60.40 యూరోల నుండి 27.64 యూరోలకు 50 శాతానికి పైగా పడిపోయాయి. కంపెనీ సుమారు 34 బిలియన్ యూరోల రుణంపై నడుస్తోంది.




## ఇండియాలో లక్షల మందికి షాకిచ్చిన ఎలాన్ మస్క్!



**జనంసాక్షి:** ఎలాన్ మస్క్ నేతృత్వంలోని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్ కార్ప్' (ట్విటర్) భారత్‌లోని 2 లక్షల మం దికి పైగా యూజర్లకు పైగా షాకిచ్చింది. పిల్లలపై లైంగిక దాడులు, అశ్లీలతను, ఉద్రిక్తతలను ప్రోత్సహించే కంటెంట్ కట్టడిలో భాగంగా ఒక నెల వ్యవధిలో ఏకంగా 2,12,627 ఖాతాలను నిషేధించింది. ఫిబ్రవరి 26 నుండి మార్చి 25 వరకు భారతీయ సైబర్‌స్పేస్‌లో ఉగ్రవాదాన్ని ప్రచారం చేసినందుకు 1,235 ఖాతాలను కూడా తొలగించినట్లు ఈ సోషల్ మీడియా దిగ్గజం వెల్లడించింది. 2021 కొత్త ఐటీ నిబంధనలకు కట్టుబడి ఎక్స్ కార్ప్ తన నెలవారీ నివేదికలో ఈ చర్యలను వెల్లడించింది. మొత్తంగా ఈ రిపోర్టింగ్ సైకిల్‌లో దేశవ్యాప్తంగా 213,862 ఖాతాలపై ఎక్స్ నిషేధం విధించింది. ఎక్స్ కార్ప్ ప్రకారం, ఫిబ్రవరి 26 నుండి మార్చి 25 వరకు భారతీయ వినియోగదారుల నుండి 5,158 ఫిర్యాదులు అందాయి. తమ గ్రీవెన్స్ రెడ్రెసల్ మెకానిజం ద్వారా వీటిని కంపెనీ పరిష్కరించింది.

## మూడో ప్రపంచ యుద్ధం దిశగా?



పరస్పర దాడులు ఆపాలని కోరుతున్న ప్రపంచదేశాలు

యుద్ధం చాలు, దాడులు చాలు,
హింస చాలు. శాంతి కావాలి. చర్చలు కావాలి

ఇరాన్ దాడులకు ఇజ్రాయెల్ స్పదించొద్దు
లేదంటే హింస పెరుగుతుంది: పోప్

ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడులు మొదలయ్యాయి. దాదాపు రెండు వందలకుపైగా డ్రోన్స్, మిస్సైల్స్‌ను ఇరాన్ ప్రయోగించింది. దీంతో, రెండు దేశాల మధ్య యుద్ధవాతావరణం నెలకొంది. ఇక, ఇరాన్ దాడులను ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇజ్రాయెల్‌కు అమెరికా మద్దతుగా ఉన్న విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా.. ఇరాన్ నుంచి వచ్చే డ్రోన్స్ ఇజ్రాయెల్‌కు రావడానికి గంటల కొద్దీ సమయం పడుతుందని వాటిని ఎదుర్కొనేందుకు తమ సైన్యం సిద్ధంగా ఉందని ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. మరోవైపు.. ఇరాన్ దాడుల నేపథ్యంలో ఇజ్రాయెల్‌కు అమెరికా మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ దేశానికి సమీపంగా క్షిపణి విధ్వంసక యుద్ధ నౌకలను మోహరించింది. ఇది ఇజ్రాయెల్‌లోని జొడియాక్ గ్రూప్‌నకు చెందిన నౌక. ఇరాన్ కమాండోలు సోవియట్ కాలం నాటి మిల్ ఎంఐ-17 హెలికాప్టర్ నుంచి తాడు సహాయంతో నౌకపై దిగిన దృశ్యాలు సోషల్ మీడియాలో ప్రత్యక్షమయ్యాయి. ఇరాన్ కమాండోల దుశ్చర్యపై ఇజ్రాయెల్ తీవ్రంగా స్పందించింది. పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చవద్దని హెచ్చరించింది. ఇరాన్ కమాండోలు స్వాధీనం చేసుకున్న కంటైనర్ నౌకలో ఉన్న 17 మంది భారతీయ నావికుల భద్రతకు చర్యలు తీసుకుంటున్నామని భారత వర్గాలు తెలిపాయి. దౌత్యమార్గాల్లో ఇరాన్‌ను అధికారులను సంప్రదిస్తున్నామని పేర్కొన్నాయి. ప్రతీకార చర్యలో భాగంగా ఇజ్రాయెల్‌పై శనివారం రాత్రి డ్రోన్లు, మిసైళ్ల వర్షం కురిపించిన ఇరాన్, ఆ దేశానికి ఆదివారం(ఏప్రిల్ 14) మళ్లీ వార్నింగ్ ఇచ్చింది. ఈ మేరకు అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ ఇరాన్‌ను హెచ్చరించారు. తాము చేసిన డ్రోన్ దాడులకు ఇజ్రాయెల్ ఎలాంటి ప్రతి దాడులకు దిగినా తమ స్పందన తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడుల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఆందోళన నెలకొంది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడుల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పందించారు. ఈ సందర్భంగా బైడెన్ మాట్లాడుతూ..'ఇరాన్ భీకర దాడులను ఇరాన్ ఎదుర్కోని వారిపై విజయం సాధించింది. శత్రువును ఓడించడంలో ఇజ్రాయెల్ అద్భుతమైన సామర్థ్యాన్ని చూపించింది. దీంతో శత్రువులు ఇజ్రాయెల్‌ను ఏమీ చేయలేరని వెల్లడించినట్లైంది. ఇజ్రాయెల్ రక్షణకు అమెరికా కట్టుబడి ఉంది. ఇరాన్ ప్రయోగించిన అన్ని డ్రోన్లు, క్షిపణులను కూల్చివేయడానికి సాయం చేశాం. మా సైనికులు అసాధారణ నైపుణ్యాలను ప్రదర్శించారు. భవిష్యత్తులో కూడా దీనిని కొనసాగిస్తాం. ఈ దాడులను నేను ఖండిస్తున్నాను' అని కామెంట్స్ చేశారు. ఇరాన్ దాదాపు 300 డ్రోన్లు, క్షిపణులను ప్రయోగించిందని ఇజ్రాయెల్ పేర్కొంది. వాటిల్లో అతి స్వల్ప సంఖ్యలో మాత్రమే తమ భూభాగాన్ని తాకాయని వెల్లడించింది. ఈ దాడిలో దక్షిణ ఇజ్రాయెల్‌లోని ఐడీఎఫ్ స్థావరం తీవ్రంగా దెబ్బతినగా.. ఒక వ్యక్తి గాయపడ్డాడు. ఇరాన్ తన భూభాగంపై నుంచి నేరుగా ఇజ్రాయెల్‌పై దాడి చేయడం ఇదే తొలిసారి. అమెరికా దళాలు ఇరాన్ ప్రయోగించిన దాదాపు 70కిపైగా డ్రోన్లు, మూడు బాలిస్టిక్ క్షిపణులను కూల్చివేశాయి. ఈ విషయాన్ని అమెరికా అధికారులు ధ్రువీకరించారు. మధ్యధరా సముద్రంలోని తమ యుద్ధ నౌకలు స్పందించాయని పేర్కొన్నారు. ఇరాన్ మొత్తం 100కుపైగా బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిందన్నారు. ఇజ్రాయెల్‌పై దాడుల నేపథ్యంలో భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ప్రాంతంలో శాంతి భద్రతలకు ముప్పు వాటిల్లడంపై ఆందోళన వ్యక్తపరిచింది. ఈ సందర్భంగా 'తక్షణమే ఇరు పక్షాలు వెనక్కు తగ్గాలని, సంయమనం పాటించాలని, హింస నుంచి వెనుదిరిగి, దౌత్య మార్గానికి తిరిగిన రావాలని పిలుపునిస్తున్నాం. మేము పశ్చిమాసియాలో పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నాం. ఆయా దేశాల్లో ఉన్న భారతీయులతో మా రాయబార కార్యాలయాలు టచ్?లో ఉన్నాయి. ఈ ప్రాంతంలో భద్రత, స్థిరత్వం ఉండేలా చూడటం చాలా ముఖ్యం' అని భారత్? విదేశాంగ శాఖ పేర్కొంది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడి నేపథ్యంలో యూకే అప్రమత్తమైంది. దాడులను నిరోధించడానికి ఎయిర్‌ఫోర్స్ జెట్‌లు, ఎయిర్ రీఫ్యూయలింగ్ ట్యాంకర్‌లను సిద్ధం చేసింది. మరోవైపు ఇరాన్ మద్దతు ఉన్న హెజ్‌బొల్లా గ్రూపు ఇజ్రాయెల్ రక్షణ ప్రధాన కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని డజన్ల కొద్దీ రాకెట్లను ప్రయోగించింది. ఇజ్రాయెల్‌పై దాడిని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ ఖండించారు. ప్రపంచం మరో యుద్ధాన్ని భరించే స్థితిలో లేదని తేల్చిచెప్పారు. ఇరు దేశాలు తక్షణమే కాల్పుల విరమణ పాటించాలన్నారు. ఐరాస భద్రతా మండలి అత్యవసర సమావేశానికి పిలుపునిచ్చారు. ఐరాస చార్టర్‌లోని ఆర్టికల్ 51 ప్రకారమే తాము దాడి చేసినట్లు తెలిపింది. మళ్లీ ఇజ్రాయెల్, అమెరికాలు తమపై దాడులు చేస్తే మాత్రం ఈసారి పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది. ఈ దాడుల నేపథ్యంలో ఇరాన్ ప్రజలు సంబరాలు చేసుకున్నారు. ఇరాన్ జాతీయ జెండాలు పట్టుకుని రహదారులపై ర్యాలీలు నిర్వహించారు. కాగా, శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడులు ప్రారంభించింది. ఆకాశంలో ఇజ్రాయెల్‌వైపుగా రెండు వందలకుపైగా డ్రోన్స్, మిస్సైల్స్‌ను ప్రయోగించినట్టు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ వెల్లడించింది. ఇక, ఈ డ్రోన్స్ ఇజ్రాయెల్ గగనతలంలోకి రాగానే సైరన్ శబ్ధంతో అట్టుడుకుపోయింది. అయితే, వీటిల్లో కొన్నింటిని సిరియా లేదా జోర్డాన్ మీదుగా ఇజ్రాయెల్ కూల్చివేసింది. ఉద్రిక్తతల నేపథ్యంలో ఇజ్రాయెల్, జోర్డాన్, లెబనాన్, ఇరాక్ తమ గగనతలాన్ని మూసివేశాయి. ఈ క్రమంలో సిరియా, జోర్డాన్ తమ వైమానిక దళాలను అప్రమత్తం చేశాయి. ఇరాన్‌లో డ్రోన్ దాడుల్లో ఒక బాలిక గాయపడినట్టు సమాచారం. వాటికన్‌సిటీ: ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధంపై పోప్ ఫ్రాన్సిస్ స్పందించారు. ఇరాన్ డ్రోన్ దాడులకు ఇజ్రాయెల్ స్పందించవద్దని లేదంటే హింస పెరుగుతుందని పోప్ అన్నారు.'యుద్ధం చాలు, దాడులు చాలు, హింస చాలు. శాంతి కావాలి. చర్చలు కావాలి'అని వాటికన్ సిటీలోని సెయింట్ పీటర్ స్క్వేర్ వద్ద సందర్శకులను ఉద్దేశించి పోప్ ప్రసంగించారు .కాగా, ఇజ్రాయెల్‌పై శనివారం(ఏప్రిల్ 13) రాత్రి వందల కొద్దీ డ్రోన్‌లతో ఇరాన్ దాడులు చేసింది. ఈ డ్రోన్‌లు, మిసైళ్లలో చాలా వాటిని ఇజ్రాయెల్ కూల్చివేసినట్లు తెలుస్తోంది. ఇరాన్ దాడులకు ఇజ్రాయెల్ ఎలా స్పందిస్తుందనేది ప్రపంచవ్యాప్తంగా భయాందోళనలకు గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్‌కు పోప్ సూచన కీలకంగా మారింది. సిరియాలోని ఇరాన్ రాయబార కార్యాలయంపై దాడి చేసి ఆ దేశ ఆర్మీ ఉన్నతాధికారులను ఇజ్రాయెల్ చంపినందుకే ఇరాన్ డ్రోన్‌లు, మిసైళ్లతో ఇజ్రాయెల్‌పై దాడులు చేసింది.

## దడ పుట్టిస్తున్న ఇరాన్ రాకెట్ ఫోర్స్

ఒకప్పుడు ఇరాన్, ఇజ్రాయెల్ సత్సంబంధాలు కలిగిన దేశాలు. ఇప్పుడు దానికి విరుద్ధంగా ఇరు దేశాలు బద్ధశత్రువులుగా మారాయి. ఈనెల (ఏప్రిల్) ఒకటిన సిరియా రాయబార కార్యాలయంపై జరిగిన దాడిలో 13 మంది ఇరాన్ సైనికులు మరణించారు. ఈ దాడిపై స్పందించిన ఇరాన్.. ఇజ్రాయెల్‌ను నిందించింది. ఇజ్రాయెల్‌పై చర్య తీసుకోవాలని అంతర్జాతీయ సమాజాన్ని కోరింది. అయితే ఈ ఆరోపణలను ఇజ్రాయెల్ ఖండించింది. దీని తరువాత ఏప్రిల్ 13న ఇరాన్ తన క్షిపణులు, డ్రోన్లతో ఇజ్రాయెల్‌పై దాడి చేసింది. నిజానికి ఇరాన్ నుండి ఇజ్రాయెల్‌కు వేల కిలోమీటర్ల దూరం ఉంది. అయినా ఇరాన్ దాడులను విజయవంతంగా నిర్వహించింది. దీనిని చూస్తే ఇరాన్ రాకెట్ ఫోర్స్ ఎంతో శక్తివంతమైనదని అర్థమవుతుంది. ఇరాన్ వద్ద అత్యంత శక్తివంతమైన తొమ్మిది బాలిస్టిక్ క్షిపణులు ఉన్నాయి. ఇవి వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇజ్రాయెల్‌పై దాడి చేసే శక్తిని కలిగివున్నాయి. ఈ క్షిపణుల్లో అత్యంత ప్రమాదకరమైనది 'సెజిల్'. ఈ క్షిపణి గంటకు 17 వేల కిలోమీటర్ల వేగంతో 2,500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యంపై దాడి చేయగలదు. ఖిబార్ క్షిపణి పరిధి రెండు వేల కిలోమీటర్లు. దీనితో పాటు, హజ్-ఖాసేమ్ దాడి పరిధి 14 వందల కిలోమీటర్లు.




జాతీయం అంతర్జాతీయం
జనంసాక్షి

## గేట్లెత్తేద్దాం

మారిన వారిని తిరిగి చేర్చుకోవాలి. ఉత్తర భారత్‌లో భాజపా ప్రాభవం తగ్గింది. అందుకే దక్షిణ భారత్‌పై భాజపా ఫోకస్ పెట్టింది. రాష్ట్రంలో భాజపాకు అవకాశం ఇవ్వొద్దు. కష్టపడి పనిచేస్తే రాష్ట్రంలో అన్ని సీట్లు గెలవొచ్చు" అని కేసీ వేణుగోపాల్ సూచించారు. ఈ సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ, సీతక్క, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షి, లోక్‌సభ అభ్యర్థులు హాజరయ్యారు. అభ్యర్థులను ప్రకటించాల్సి ఉన్న హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్ స్థానాలపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది.

## ఎన్ఐఏ కస్టడీలో బెంగళూరు పేలుళ్ల నిందితులు

మార్చి 1న చోటుచేసుకున్న ఆ ఘటన అనంతరం పారిపోయిన నిందితులు.. నెలన్నర రోజులుగా వివిధ రాష్ట్రాల్లో తప్పించుకు తిరిగారు. ఈ క్రమంలో 35 సిమ్‌లు, ఫేక్ ఆధార్, డ్రైవింగ్ లైసెన్సులతో దర్యాప్తు సంస్థలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ చివరకు ఓ సెల్‌ఫోన్‌ను రిపేర్‌కు ఇచ్చి పోలీసులకు దొరికిపోవడం గమనార్హం. కోల్‌కతాలో అరెస్టైన ముసావిర్ హుస్సేన్ షాజిబ్, అబ్దుల్ మథీన్ అహ్మద్ తాహాలను ఎన్ఐఏ కీలక నిందితులుగా అనుమానిస్తోంది. దాడి తర్వాత ఈ ఇద్దరు నిందితులు అనేక రాష్ట్రాలు తిరుగుతూ చివరకు పశ్చిమ బెంగాల్ చేరుకున్నారు. ఈ క్రమంలో అనేక హోటళ్లలో తలదాచుకున్నారు. సెల్‌ఫోన్లను తరచూ మార్చిన నిందితులు దాదాపు 35 సిమ్ కార్డులు వాడారు. కోల్‌కతాలోని ఎస్ప్లనేడ్ ప్రాంతంలోని కొన్నిరోజులు బసచేశారు. ఈ క్రమంలో ఓ నిందితుడి సెల్‌ఫోన్‌లో సమస్య తలెత్తింది. దాంతో అక్కడి చాందనీ చౌక్ మార్కెట్లోని ఓ దుకాణంలో రిపేర్‌కు ఇచ్చారు. ఫోన్‌లో మాత్రం సిమ్‌కార్డులు లేవు. మైక్రోఫోన్‌లో ఏదైనా సమస్య ఉందా అని తెలుసుకుందామనుకున్న దుకాణం యజమాని.. అతడి దగ్గరున్న ఓ సిమ్ కార్డును అందులో పెట్టి చూశాడు. అదే నిందితులను పట్టించేందుకు మార్గం చూపింది. ఆ సాయంత్రం నిందితుడు వచ్చి ఫోన్ అడిగినప్పటికీ.. ఇంకా రిపేర్ కాలేదని, మరుసటి రోజు రావాలని చెప్పడంతో వెనుదిరిగి పోయాడు. అప్పటికే నిందుతుల ఫోన్‌ను ట్రాక్ చేస్తున్న పోలీసులు.. ఆ మొబైల్‌లో వేసిన సిమ్‌కార్డు సిగ్నల్స్‌తో అప్రమత్తమయ్యారు. ఫోన్ ఐఎంఈఐ నంబరు ఆధారంగా ఫోన్ ఆచూకీ కనుగొన్నారు. మొబైల్ షాప్‌నకు చేరుకున్న దర్యాప్తు అధికారులు.. యజమాని స్టేట్‌మెంట్ రికార్డు చేసుకున్నారు. అందులో ఒకరు పెట్టుకున్న క్యాప్ కూడా వారి ఆచూకీ గుర్తించేందుకు దోహదపడినట్లు తెలిసింది. చివరకు కోల్‌కతా శివారులోని దిఘా ప్రాంతంలోని ఓ హోటల్‌లో ఉన్న ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. ప్రస్తుతం ఎన్ఐఏ కస్టడీలో ఉన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
15 ఏప్రిల్ 2024
తెలంగాణ

# న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తా..

## - రామగుండం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్..



గోదావరిఖని, ఏప్రిల్ 14, (జనంసాక్షి) :
రానున్న రోజుల్లో న్యాయవాదుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని రామగుండం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ఈ మేరకు ఆదివారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కాంప్లెక్స్‌లో ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత న్యాయ శాఖ మంత్రిగా, భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఓటు వజ్రాయుధమని ఓటు హక్కు కోసం ఆయన చేసిన కృషి నేడు దేశ ప్రజలంతా అనుభవిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో రామగుండం నగరపాలక సంస్థ ను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. న్యాయవాదుల డిజిటల్ లైబ్రరీ కొరకు తన వంతుసహకారం అందిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొదటిసారిగా కోర్టు ప్రాంగణానికి వచ్చిన ఆయనను ఘనంగా సన్మానించి సత్కరించారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్, కార్యవర్గ సభ్యులు రామటెంకి శ్రీనివాస్, గుజ్జేటి సత్యనారాయణ, చెలికల పద్మజ, పులిపాక ప్రవీణ్ కుమార్, భాస అనురాధ, దామ సంతోష్, ఇరుగురాళ్ల సంతోష్, భాను కృష్ణ, మహేందర్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు బల్మూరి అమరేందర్రావు, నడిపెల్లి కిషన్ రావు, చందాల శైలజ, సంజయ్ కుమార్, జాగిర్ రాజయ్య, గుర్రం నారాయణ, మేడ చక్రపాణి, ఆరె మధు, గోపాల్ రెడ్డి, వరలక్ష్మి, ఎండి ఉమర్, ముచ్చకుర్తి కుమార్, సానం మురళి, ఆసంపల్లి రవీందర్, కొమురెల్లి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# బాబా సాహెబ్ అంబేడ్కర్‌కు ఘన నివాళి..



గోదావరిఖని, ఏప్రిల్ 14, (జనంసాక్షి) :
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్ లిమిటెడ్ కర్మాగారంలో ఆర్ఎఫ్ సిఎల్ సైట్ ఇన్చార్జ్, సిజిఎం ఎస్.కె ఝూ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎస్‌కే.ఝూ మాట్లాడుతూ అంబేద్కర్ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, సంఘసంస్కర్త, భారత రాజ్యాంగాన్ని నిర్మించి బడుగు బలహీన వర్గాల హక్కుల పోరాటం కోసం కృషి చేసిన మహనీయులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఫ్ సిఎల్ అధికారులు, ఆర్ఎఫ్‌సీఎల్ యూనియన్ నాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..



గోదావరిఖని, ఏప్రిల్ 14, (జనంసాక్షి) :
ఎస్సీ,ఎస్టీ ఉద్యోగస్తుల సంఘం ఆర్జీ-వన్ ఉపాధ్యక్షులు ఈర్ల రాజేష్ ఆధ్వర్యంలో ఆదివారం గోదావరిఖని కూరగాయల మార్కెట్ వద్ద గల బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్ జీవన్ ఇంచార్జ్ జిఎం బానోతు సైదులు, డివైజియం పర్సనల్ లక్ష్మీనారాయణ పలువురు అధికారులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆర్‌జీ-వన్ ఎస్సీ లైసెన్ ఆఫీసర్ దొంత వెంకటేశ్వర్లు, ఎస్టి లైసెన్ ఆఫీసర్ కారం పద్మ, ఎస్సీ ఎస్టీ నాయకులు జనగామ నర్సయ్య,రామచందర్, గడ్డం శంకర్, వర్మ, శ్రీనివాస్ నాయక్, పొయ్యిల రాజేష్, నాగరాజు, తిరుపతి,జనగామ మల్లేష్, రాకేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక క్వారీ రద్దు చేయాలంటూ కొనసాగుతున్న దీక్షలు

## అంబేద్కర్ చిత్రపటంతో నిరసన తెలిపిన గట్టేపల్లి గ్రామస్తులు



సుల్తానాబాద్, ఏప్రిల్ 14(జనం సాక్షి):
మండలంలోని గట్టపల్లి గ్రామంలో ప్రభుత్వం ఇచ్చిన ఇసుక క్వారీ అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఆదివారం అంబేద్కర్ జయంతి కావడంతో అఖిలపక్ష కమిటీ నాయకులు అంబెద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష కమిటీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఇసుక క్వారీ అనుమతులను వెంటనే రద్దు పరచాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్ నాయక్ దామోదర్ రావు, మాజీ సర్పంచులు కోడి కనకయ్య , రాజమౌళి, గుర్రం శ్రీనివాస్ గౌడ్, మీసా సత్యనారాయణ, బలుమూరు వెంకటరమణారావు, సంపత్, ఎంపీటీసీ సభ్యులు శీలం శంకర్, తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం..

- సామాజిక సమస్యలపై సీఐటీయూ అవగాహన..
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్..
- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి..




గోదావరిఖని, ఏప్రిల్ 14, (జనంసాక్షి) :
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని అరెపల్లి రాజమౌళి అధ్యక్షతన జరిగిన గోదావరిఖని చౌరస్తాలోని శ్రామిక భవన్ సీఐటీయూ ఆఫీస్‌లో అంబేద్కర్ విగ్రహానికి భూపాల్, తుమ్మల రాజారెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భూపాల్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను కొన సాధిద్దామని, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించు కుందా మని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా వ్యవహరిస్తుందని 400 సీట్లు గెలిచి రాజ్యాంగాన్ని మార్చుతామని పగటి కలలు కంటున్నారని, ప్రజలు కార్మికులు ఐక్యతతో మతోన్మాద బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కుల,మత బేధాలు లేకుండా మానవ హక్కుల కోసం, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిన మహనీయులని, భారత రాజ్యాంగ నిర్మాత అని ఆయన సేవలను కొనియాడారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో మతోన్మాద కార్మిక చట్టాలను మారుస్తున్న, బిజెపి పైన ప్రజలు కార్మికులు ఐక్యంగా పోరాడి పార్లమెంటు ఎన్నికల్లో ఓడించి, భారత రాజ్యాంగాన్ని ప్రభుత్వ సంస్థలు బొగ్గు పరిశ్రమలను కార్మికుల హక్కులను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి అర్‌జీ-1అధ్యక్ష, కార్యదర్శులు, ఆరేపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఆసరీ మహేష్, ఇ.సాయరెడ్డి, పి ఆర్ చారి, దాసరి సురేష్, సాయికృష్ణ, ఏ.శంకరన్న, వంగల రామన్న, పి.సమ్మయ్య, వంగల శివరాంరెడ్డి, తిప్పరపు రాజు, శ్రీనివాస్, 50 మంది కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ 133వ జయంతి..



గోదావరిఖని, ఏప్రిల్ 14, (జనంసాక్షి) :
స్థానిక జనక్ భవన్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్. ఈ సందర్భంగా న్యాయకోవిదుడు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను పాటించి వారి అడుగు జాడలలో నడవాలని యావత్ కార్మిక లోకానికి వారు సూచించారు. ఆర్‌జీ-1 వైస్ ప్రెసిడెంట్ సదానందం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహరెడ్డి, సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, జనరల్ సెక్రెటరీ వంగ లక్ష్మీపతిగౌడ్, జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు వడ్డేపల్లి దాస్,సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంఛార్జి వికాస్ కుమార్ యాదవ్, సెంట్రల్ నాయకులు అరేపల్లి శ్రీనివాస్, బర్ల మనోహర్, పైడిపల్లి ప్రభాకర్, బత్తుల పోచయ్య, గుంపుల తిరుపతి, బ్రాంచ్ నాయకులు గుందేటి శ్రీనివాస్, నాగరాజు, రాజయ్య, గంగాధర్, నయీం, సంపత్, పృథ్విరాజ్, బేబీ శ్రీను, అల్లావుద్దీన్ , శ్రీనివాస్ , రవీందర్ , శ్రీనివాస్ , వెంకటేశ్వర్లు , ఆంజనేయులు, సదానందం, రాజేశం తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

## - ఆర్జీ-2 ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ





యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 14 (జనంసాక్షి) :
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ఆర్జీ-2 ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ నేటి యువతకు, ప్రజలకు, కార్మికులకు సూచించారు. ఆర్జీ-2 ఏరియా సింగరేణి కాలరీస్ కంపెనీ యాజమాన్యం ఆధ్వర్యంలో బారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని వేడుకలను అన్ని గనులు మరియు డిపార్ట్మెంటులలో ఘనంగా నిర్వహించారు. స్థానిక 8 ఇంక్లైన్ కాలనీలో నిర్వహించిన ప్రధాన వేడుకలకు ఏరియా జనరల్ మేనేజర్ ఆయన ముఖ్య అతిదిగా హాజరై బాబా సాహెబ్ డా॥ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, పంచశీల జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి జయంతిని నిర్వహించారు. సింగరేణి కాలరీస్ కంపనీ ఉద్యోగులకు, నాయకులకు పుర ప్రముఖులకు బారత రత్న బాబా సాహెబ్ డా.. బి.ఆర్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. సమసమాజ స్థాపనకు కృషి చేసి సమాజంలో అసమానతలు తొలగిపోవాలని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేశారన్నారు. అలాగే ప్రపంచంలో ఎక్కడ ఏదేశంలో లేని విధంగా బారతదేశంలో ఒకే విధమైన రాజ్యాంగంతో ప్రజలందరిని ఒకే తాటిపై నడిపించింది మన రాజ్యాంగమని, అంబేద్కర్ చేసిన సేవలను, ఆశయాలను గురించి కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలన్నారు. అలాగే పాల్గొన్న అతిధులు డా॥బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను గుర్తు చేస్తూ ప్రసంగించారు. ఈ సందర్భాన్ని పురస్కారించుకొని కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాస రచన పోటిలలో గెలుపొందిన పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ రెస్క్యూ శ్రీ ఎస్.వెంకటేశ్వర్లు, అఫిషియేటింగ్ ఎస్ఓటుజిఎం బచ్చ రవీందర్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షులు సుంకరి మధుసూదన్, డిజిఎం (పర్సనెల్), ఎస్సీ లైసనింగ్ అధికారి జి.రాజేంద్రప్రసాద్, ఎస్టి లైసనింగ్ అధికారి బుక్య దేశాయి, డిజిఎం సివిల్ ధనుంజయ, వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం ఐఇడీ మురళీకృష్ణ, పర్సనల్ మేనేజర్ ఎస్.అనిల్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డా॥ మహిపాల్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎం నల్లివెల్లి వేణుగోపాల్, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు బొక్కల శ్రీనివాస్, ఆరెల్లి మల్లేశ్, బి.శంకర్ నాయక్, అజ్మీరా కిషోర్, పేర్క మొగిలి, సంక్షేమాధికారులు సురేందర్, ఓంకారి బాబు, ఇతర సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నేతలు

సుల్తానాబాద్,ఏప్రిల్ 14(జనం సాక్షి):
ఆదివారం హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డిని యూత్ కాంగ్రెస్ మాజీ జాతీయ ఉట్ల వరప్రసాద్ తోపాటు పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమకు జరిగిన అన్యాయంపై పునరాలోచన చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు.

# అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



పెద్దపల్లి,ఏప్రిల్ 14(జనంసాక్షి) :
అఖిల భారత అగ్నిమాపక వారోత్సవాల వాల్ పోస్టర్, పాంప్లెట్స్, స్టికర్స్ లను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. అగ్నిమాపక అఖిలభారత వారోత్సవాలు ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ వారోత్సవాలలో ప్రతి రోజు ఒక ప్రజా సంచారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో మాక్ డ్రిల్ ఏర్పాటు చేసి, అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పిస్తారని, ప్రజలను అప్రమత్తం చేయడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 15న జిల్లాలోని రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, ప్రజా సంచార ప్రదేశాలు, ఏప్రిల్ 16న అపార్ట్మెంట్స్ నందు, ఏప్రిల్ 17న ఆసుపత్రులు, ఏప్రిల్ 18న పెట్రోల్ బంక్స్, గ్యాస్ సిలిండర్ గోదాములు, ఏప్రిల్ 19న వాణిజ్య ప్రదేశాలు మల్టీప్లెక్స్, సినిమా థియేటర్స్, విద్యాసంస్థలు, ఫంక్షన్ హాల్స్ లలో అగ్ని ప్రమాద నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమాలు, ఏప్రిల్ 20న ఫైర్ స్టేషన్ లో సెమినార్ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు పెద్దపెల్లి అగ్నిమాపక కార్యాలయంలో 1944వ సంవత్సరంలో ఏప్రిల్ 14న ముంబైలో ఒక భారీ నౌకకు అగ్నిప్రమాదం సంభవించి, అగ్ని ప్రమాదం నివారించే సమయంలో 66 మంది అగ్నిమాపక సిబ్బంది మరణించారని వారి యొక్క ఆత్మకు శాంతి కలగాలని శ్రద్ధాంజలి ఘటిస్తూ అగ్నిమాపక జెండా సగం వరకు ఎగరవేసి, 2 నిమిషాల పాటు మౌనం పాటిస్తూ వారికి జోహార్లు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి.శ్రీనివాస్, లీడింగ్ ఫైర్ మ్యాన్ ఎం.డి. సిరాజుద్దీన్, డ్రైవర్ ఆపరేటర్ పి.చంద్రయ్య, అగ్నిమాపక సిబ్బంది కే. శ్రీనివాస్, పి.నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వమానవమూర్తి బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కు నివాళులర్పించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి,ఏప్రిల్ 14(జనంసాక్షి) :
విశ్వమానవమూర్తి బాబా సాహెబ్ డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి బస్టాండ్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా, జిల్లా అధికారులు, సిబ్బంది, వివిధ సంఘాల ప్రతినిధులు బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగలైశ్వర్, అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలి

- అంబేద్కర్ ప్రపంచ మేధావి గొప్ప ప్రజ్ఞాశాలి
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- ఘనంగా అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు



సుల్తానాబాద్,ఏప్రిల్ 14(జనం సాక్షి) :
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని గొప్ప ప్రజ్ఞశాలి అని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సూచించారు . ఆదివారం డాక్టర్ బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమాన్ని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరు కాగా మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు జ్యోతి ప్రజ్వలన చేయగా, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం పంచశీల జెండా ఎగురవేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించిన అనంతరం కేక్ కట్ చేసి అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ అట్టడుగు వర్గం నుండి గొప్ప మేధావిగా పేరుపొందిన బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ తన మేధాశక్తిని ఉపయోగించి అన్ని వర్గాలకు అనుకూలంగా ఉండే విధంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా నేడు అమలవుతున్న చట్టాలు అంబేద్కర్ చలువేనని అన్నారు. అంబేద్కర్ అంటరానితనం నిర్మూలన కోసం పోరాటం చేసిన గొప్ప యోధుడని, అట్టడుగు అన గారిన వర్గాల అభ్యున్నతి అభివృద్ధి కోసం రిజర్వేషన్లు కూడా సాధించిపెట్టిన ఘనత బిఆర్ అంబేద్కర్ దేనని కొనియాడారు. నేడు భారత దేశంలో ప్రజాస్వామ్యం పరిరక్షించబడుతుందంటే కేవలం అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనని అలాంటి గొప్ప మేధాశక్తిగల నాయకుని జయంతి వేడుకలు జరుపుకోవడం ఎంతో గర్వకారణమని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడుతూ, అంబేద్కర్ ప్రపంచ మేధావులలో గొప్ప మేధావిగా గుర్తింపబడ్డాడని ఆదివారం అంటరానితనం నిరక్షరాస్యత రాజకీయ రంగాలలో రిజర్వేషన్ పొందుతున్నారంటే అంబేద్కర్ బిక్షే నన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు ,జిల్లా పరిషత్ సభ్యురాలు మినుపల స్వరూప ప్రకాష్ రావు, మాజీ ఉమ్మడి జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేగోళం అభయ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి రి మహేందర్, కౌన్సిలర్లు ఉట్ల వర ప్రదీప్, చింతల సునీత రాజు, దున్నపోతుల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు అమి రి శెట్టి రాజలింగం, తిరుపతి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర్, మాజీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కల్వల శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు న్యాతరి ప్రభాకర్, న్యాతరి శ్రీనివాస్, సంకనపల్లి లక్ష్మణ్, చిలుక రాజేశం, మంథని రమేష్, ఆర్నకొండ నరసయ్య, రుద్రారపు నరసయ్య, భారసోసియేషన్ అధ్యక్షులు పడాల శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు. తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్, మేనేజర్ అలీముద్దీన్, మున్సిపల్ సిబ్బంది విజయ్ , శ్రావణ్, రాజు, తో పాటు పలువురు పాల్గొన్నారు.



## పంజాబ్‌కు భారీ షాక్..

పదిహేడో సీజన్‌లో వరుసగా రెండు మ్యాచుల్లో ఓడిన పంజాబ్ కింగ్స్‌కు మరో షాకింగ్ న్యూస్. కెప్టెన్ శిఖర్ ధావన్ మరో వారం రోజులు ఆటకు దూరమయ్యాడు. శనివారం రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్‌కు దూరమైన గబ్బర్ భుజం గాయంతో బాధపడుతున్నాడు. ధావన్ కోలుకునేందుకు దాదాపు 10 రోజులపైనే పట్టనుందని ఆ జట్టు కోచ్ సంజయ్ బంగర్ తెలిపాడు. 'ట్రీట్మెంట్‌కు ధావన్ ఎలా స్పందిస్తాడు అనేది చూడాలి. ప్రస్తుతానికైతే అతడు వారం నుంచి 10 రోజుల పాటు మైదానంలో దిగే చాన్సే లేదు' అని బంగర్ వెల్లడించాడు. ఏప్రిల్ 18న ముంబై ఇండియన్స్, ఏప్రిల్ 71న గుజరాత్ టైటాన్స్‌తో జరిగే మ్యాచ్‌లకు ధావన్ దూరం కానున్నాడు. అతడి గైర్హాజరీలోఆల్‌రౌండర్ సామ్ కరన్ జట్టును నడిపించనున్నాడు.

ఐపీఎల్ 17వ సీజన్‌లో రెండు మ్యాచ్‌ల తర్వాత గెలుపు రుచి చూసిన పంజాబ్.. ఆ తర్వత మళ్లీ ఓటమి బాట పట్టింది. బౌలర్లు రాణిస్తున్నా.. బ్యాటర్ల నిలకడలేమితో వరుసగా రెండు మ్యాచులోనూ పంజాబ్ చతికిలబడింది. రాజస్థాన్‌పై ఆఖరి ఓవర్ వరకూ మ్యాచ్‌ను తీసుకెళ్లినా.. ఆర్షదీప్ సింగ్ రెండు సిక్సర్లు ఇవ్వడంతో సామ్ కరన్ బృందం నిరాశతో మైదానం వీడింది.

## కొత్త జెర్సీతో లఖ్‌నవూ..



కోల్‌కతా: లఖ్‌నవూతో మ్యాచ్‌లో కోల్‌కతా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. ఈ మ్యాచ్‌లో లఖ్‌నవూ జెర్సీ మారింది. కోల్‌కతాకు చెందిన మోహన్ బగాన్ ఫుట్‌బాల్ క్లబ్‌కు ట్రిబ్యూట్ ఇచ్చేలా గ్రీన్, మెరూన్ కలర్ జెర్సీలో ఆటగాళ్లు బరిలోకి దిగారు. గత సీజన్‌లోనూ కోల్‌కతాతో ఆడినప్పుడు ఇదే జెర్సీలో లఖ్‌నవూ ఆటగాళ్లు కనిపించారు. ఈ సీజన్‌లో ఈ ఇరు జట్లు తాము ఆడిన చివరి మ్యాచ్‌ల్లో ఓటమి పాలయ్యాయి. దీంతో ఈ మ్యాచ్‌లో విజయం రెండు జట్లకు కీలకం కానుంది.



## హార్దిక్ టీ20 వరల్డ్‌కప్‌కు ఎంపిక కావడం కష్టం



ముంబై ఇండియన్స్ సారథి హార్దిక్ పాండ్యాపై టీమిండియా మాజీ ప్లేయర్, బెంగాల్ క్రీడా మంత్రి మనోజ్ తివారీ సంచలన వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుత ఫామ్‌తో హార్దిక్ టీ20 వరల్డ్‌కప్‌కు ఎంపిక కావడం కష్టమని మనోజ్ అన్నాడు. హార్దిక్‌కు ప్రత్యామ్నాయంగా ఆల్‌రౌండర్ కోటాలో శివమ్ దూబేను ఎంపిక చేయాలని సూచించాడు. ఐపీఎల్‌లో హార్దిక్ బౌలర్‌గా పేలవ ప్రదర్శన చేస్తున్నాడని తెలిపాడు.

వరల్డ్‌కప్‌కు ఎంపిక కావాలంటే హార్దిక్ బౌలింగ్‌పై దృష్టి పెట్టాలని సూచించాడు. ఐపీఎల్‌లో హార్దిక్ గత మూడు మ్యాచ్‌ల్లో కలిపి కేవలం ఒకే ఒక ఓవర్ వేశాడని.. ఈ సీజన్‌లో అతని ఎకానమీ రేట్ 11కు పైగా ఉందని గుర్తు చేశాడు. భారత జట్టు తరఫున ఆల్‌రౌండర్‌గా ఆడాలంటే హార్దిక్ బౌలింగ్‌లో తప్పక రాణించాల్సి ఉందని అన్నాడు. బౌలర్‌గా సత్తా చాటకపోతే భారత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ హార్దిక్‌కు వరల్డ్‌కప్ జట్టుకు ఎంపిక చేయడని చెప్పాడు.

హార్దిక్‌కు ప్రత్యామ్నాయంగా ఎంపిక కావాలంటే దూబే కూడా బౌలింగ్‌లో రాణించాల్సి ఉంటుందని తెలిపాడు. కేవలం బ్యాటింగ్ మెరుపులతో శివమ్ దూబే వరల్డ్‌కప్ జట్టుకు ఎంపిక కాలేదని అన్నాడు. దూబే వరల్డ్‌కప్ జట్టుకు ఎంపిక కావాలంటే ఐపీఎల్‌లో ఎక్కువగా బౌలింగ్ చేయాలని సూచించాడు. ఒకవేళ దూబే వరల్డ్‌కప్ జట్టుకు ఎంపిక కాలేదంటే అది సీఎస్‌కే తప్పే అవుతుందని అన్నాడు. సీఎస్‌కే కెప్టెన్ దూబేను బౌలర్‌గా కూడా వాడుకోవాలని సూచించాడు. ఈ సీజన్‌లో దూబే బౌలింగ్ సేవలను సీఎస్‌కే పెద్దగా వినియోగించుకోలేదని గుర్తు చేశాడు. దూబే చాలా తెలివైన బౌలర్ అని మనోజ్ కితాబునిచ్చాడు. ఇలాంటి స్మార్ట్ బౌలర్‌ను సీఎస్‌కే ఎందుకు వినియోగించుకోవడం లేదో అర్థం కావట్లేదని ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. దూబే, వెంకటేశ్ అయ్యర్ (కేకేఆర్ ఆల్‌రౌండర్) లాంటి ఆల్‌రౌండర్లతో ఆయా జట్లు ఎందుకు బౌలింగ్ చేయించట్లేదో అంతు చిక్కడం లేదని అన్నాడు. కాగా, ఈ ఏడాది జూన్ 1 నుంచి మొదలయ్యే టీ20 వరల్డ్‌కప్ కోసం భారత జట్టును ఈ నెలాఖరులోగా ప్రకటించే అవకాశం ఉంది. టీమిండియా బెర్తులు ఎవరెవరికి ఖరారవుతాయనేది ఐపీఎల్ ప్రదర్శన లపై ఆధారపడి ఉంటుంది. శివమ్ దూబేను సెలెక్టర్లు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది.

# ఈడెన్స్ సాల్ట్ వీరంగం

## లక్నోపై కోల్‌కతా భారీ విజయం

- లక్నో జట్టును అవలీలగా ఓడించిన కేకేఆర్
- సొంతగడ్డపై అదరగొట్టిన నైట్ రైడర్స్
- లక్నోపై 8 వికెట్ల తేడాతో విక్టరీ
- 162 పరుగుల విజయలక్ష్యాన్ని 15.4 ఓవర్లలోనే ఛేదించిన కేకేఆర్

ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టింది. చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో ఓటమి నుంచి తేరుకున్న కోల్‌కతా.. బలమైన బౌలింగ్ కలిగిన లక్నో సూపర్ జెయింట్స్‌పై గెలుపొందింది. ఓపెనర్ ఫిలిప్ సాల్ట్(89 నాటౌట్) హాఫ్ సెంచరీతో కదం తొక్కడంతో 16వ ఓవర్‌లోనే మ్యాచ్ ముగించింది.

విధ్వంసక ఇన్నింగ్స్‌లకు కేరాఫ్ అయిన సాల్ట్ బౌలర్‌తో సంబంధం లేకుండా బౌండరీల మోత మోగించగా.. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(38 నాటౌట్) తొలిసారి చివరిదాకా నిలబడ్డాడు. వీళ్లు మూడో వికెట్‌కు 120 రన్స్ జోడించడంతో కోల్‌కతా 8 వికెట్ల తేడాతో లక్నోను చిత్తు చేసింది. సొంత మైదానంలో కోల్‌కతా గర్జించింది. తొలుత బౌలర్లు చెలరేగడంతో లక్నోను 161 పరుగులకే కట్టడి చేసింది. ఆ తర్వాత లక్ష్య ఛేదనలో 42 పరుగులకే రెండు వికెట్లు పడ్డారు. డేంజరస్ ఓపెనర్ సునీల్ నరైన్(6), యంగ్‌స్టర్ అంగ్‌క్రిష్ రఘువంశీ(7)లను మోహ్సిన్ ఖాన్ పెవిలియన్ పంపాడు. ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(38 నాటౌట్) జతగా ఓపెనర్ ఫిలిప్ సాల్ట్(89 నాటౌట్) బౌండరీల మోత మోగించాడు.

అతడి విధ్వంసానికి గబ్బా టెస్టు హీరో షమర్ జోసెఫ్, యశ్ ఠాకూర్‌లు బిక్కముఖం వేశారు. రవి బిష్ణోయ్ వేసిన 16వ ఓవర్ నాలుగో బంతికి బౌండరీ బాదాడు. దాంతో, కోల్‌కతా డ్రెస్సింగ్ రూమ్‌లో ఫ్రాంచైజీ సహ యజమాని షారుఖ్ ఖాన్ సహా అందరూ గెలుపు సంబురాల్లో మునిగిపోయారు.

### బౌండరీల మోత

లక్ష్య ఛేదనకు దిగిన కోల్‌కతాకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ నరైన్ (6) స్వల్ప స్కోరుకే వెనుదిరిగాడు. మోసిన్‌ఖాన్ వేసిన 1.3వ బంతికి షాట్ ఆడి.. స్టొయినిస్ చేతికి చిక్కిపోయాడు. వన్‌డౌన్‌లో వచ్చిన రఘువంశీ కూడా విఫలమయ్యాడు. వరుస వికెట్లు కోల్పోయినా సాల్ట్ ఏమాత్రం తగ్గలేదు. వరుస ఫోర్లు, సిక్సర్లు బాదుతూ మైదానాన్ని హోరెత్తించాడు. కేవలం 26 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేసి విజయానికి బాటలు వేశాడు. నీరుకు నిప్పు తోడైనట్లు రెండో డౌన్‌లో వచ్చిన శ్రేయస్ అయ్యర్ కూడా తనదైన శైలిలో బ్యాటు ఝులిపించాడు. ఇద్దరూ లఖ్‌నవూ బౌలింగ్‌ను ఎడాపెడా బాదేశారు. దీంతో మరో 26 బంతులు మిగిలుండగానే కోల్‌కతా విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. కోల్‌కతా ఇన్నింగ్స్‌లో మొత్తం 20 ఫోర్లు, 4 సిక్సర్లు నమోదయ్యాయి.

మెరూన్, గ్రీన్ జెర్సీతో బరిలోకి దిగిన లక్నో సూపర్ జెయింట్స్‌కు పవర్ ప్లేలోనే షాక్ తగిలింది. ఓపెనర్ డికాక్(10)ను వైభవ్ అరోరా రెండో ఓవర్లోనే వెనక్కి పంపాడు. ఆ కాసేపటికే స్టార్క్ బౌలింగ్‌లో దీపక్ హుడా(8) క్యాచ్ ఔట్ అయ్యాడు. రెండు కీలక వికెట్లు పడిన జట్టును ఆయుష్ బదొని(25)తో కలిసి కేఎల్ రాహుల్ ఆదుకున్నారు.

అయితే.. ఆండ్రూ రస్సెల్ బౌలింగ్‌లో సిక్సర్ బాదిన రాహుల్ మరో భారీ షాట్ ఆడి బౌండరీ వద్ద క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. ఆ తర్వాత మార్కస్ స్టోయినిస్(10)ను వరుణ్ చక్రవర్తి బోల్తా కొట్టించాడు. 95 పరుగులకే నాలుగు వికెట్లు పడిన దశలో బదొని(29), నికోలస్ పూరన్(45 32 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్లు)లు లక్నోకు పోరాడగలిగే స్కోర్ అందించారు. కోల్‌కతా బౌలర్లలో స్టార్క్ మూడు, వైభవ్ ఆరోరా ఒక వికెట్ పడగొట్టారు.

## వాళ్లపై నిషేధం విధించండి



ఐపీఎల్ 17వ సీజన్‌కు కొందరు స్టార్ ఆటగాళ్లు అనుకోకుండా దూరమయ్యారు. వ్యక్తిగత కారణాలతో, గాయలపాలై మెగా టోర్నీ నుంచి వైదొలిగారు. అయితే.. కొందరు మాత్రం తీరా సీజన్ ఆరంభానికి ముందు మేము ఆడట్లేదు అని బాంబ్ పేల్చారు. దాంతో, ఫ్రాంచైజీలు దిక్కుతోచని స్థితిలో పడడం చూశాం. భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితి మళ్లీ ఎదురవ్వకుండా ఉండేందుకు భారత లెజెండరీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ బీసీసీఐకి కీలక సూచన చేశాడు.

ఆఖరి నిమిషంలో ఐపీఎల్ నుంచి తప్పుకున్న ఆటగాళ్లకు శిక్ష ఉండాలని, వాళ్లపై నిషేధం విధించాలని కోరాడు. 'వ్యక్తిగత కారణాల సాకుతో ఆఖరి నిమిషంలో ఐపీఎల్ నుంచి వైదొలగడాన్ని తేలికగా తీసుకోవద్దు. అలా చేయడం వల్ల ఆయా ఫ్రాంచైజీల వ్యూహాలను బెడిసికొట్టేలా చేస్తుంది. అందుకని అలాంటి క్రికెటర్లపై నిషేధం విధించాలి. అప్పుడే మరొకరు అలా ప్రవర్తించరు' అని గవాస్కర్ బీసీసీఐకి విన్నవించాడు. వేలంలో కోట్లు కొల్లగొట్టి హ్యాండిచ్చే ఆటగాళ్లపై నిషేధం విధించడమే సరైన పనని అతడు అభిప్రయాపడ్డాడు.

ఢిల్లీ క్యాపిటల్స్ స్టార్ హ్యారీ బ్రూక్, రాజస్థాన్ రాయల్స్ స్పిన్నర్ ఆడం జంపాలు అనూహ్యంగా పదిహేడో సీజన్ ప్రారంభానికి ముందే ప్లేట్ ఫిరాయించారు. తాము మెగా టోర్నీలో ఆడబోమని చెప్పేసి ఫ్రాంచైజీకి భారీ షాక్ ఇచ్చారు. దాంతో, అయోమయానికి గురైన ఢిల్లీ, రాజస్థాన్‌లు వాళ్ల స్థానంలో మరొకరిని తీసుకున్నాయి.

**అందుకే ధోనీ 'తలా ఫర్ ఏ రీజన్': సునీల్ గావస్కర్**

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో చెన్నై సూపర్‌కింగ్స్‌ను అత్యంత విజయవంతం చేసిన సారథి ఎంఎస్ ధోనీ. 14 సీజన్లకు నాయకత్వం వహించి ఐదు టైటిళ్లు అందించాడు. ఈ సీజన్ ఆరంభంలో ధోనీ నాయకత్వ బాధ్యతల నుంచి వైదొలిగాడు. రుతురాజ్ గైక్వాడ్‌ను చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్‌గా నియమించింది. ప్రతిభ ఉన్న ఆటగాళ్లను వెన్నుతట్టి ప్రోత్సహించడంలో ధోనీ ముందుంటాడు. అతడి కెప్టెన్సీలో ఆడిన ఎంతోమంది ఆటగాళ్లు ప్రస్తుతం టీమ్‌ఇండియాలో కీలకంగా ఉన్నారు. ఐపీఎల్-17వ సీజన్‌లో భాగంగా ఏప్రిల్ 14న ముంబయి, చెన్నై తలపడనున్నాయి. ఈ సందర్భంగా భారత మాజీ ఆటగాడు సునీల్ గావస్కర్ ధోనీ కెప్టెన్సీలో ఉన్న ప్రత్యేకతను వివరించాడు. "నాకు రెండు జట్లపై అభిమానం ఉంది. నేను ముంబయికి చెందినవాడిని కాబట్టి ముంబయి ఇండియన్స్. మరొకటి టీమ్ చెన్నై సూపర్ కింగ్స్.ఐపీఎల్‌లో వివిధ దేశాల నుంచి, వివిధ నగరాల నుంచి జట్టులోకి వస్తుంటారు. వాళ్లందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి ఐపీఎల్ ట్రోఫీ లక్ష్యంగా సిద్ధం చేయాలి. ఆరు వారాల్లో టోర్నీ విజేతగా నిలిచి టైటిల్‌ను అందుకోవాలి.

## ఘనంగా డా బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

- ఈటల రాజేందర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి



**ఎల్ బి నగర్ ఏప్రిల్ 14 (జనం సాక్షి) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ ఎల్బీనగర్ చౌరస్తా నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి గారు పేర్కొన్నారు అనంతరం మన్సూరాబాద్ చౌరస్తా నందు మన్సూరాబాద్ మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ప్రతి గల్లీలో, ప్రతి గ్రామంలో అంబేద్కర్ జయంతిని పండుగ వేడుకగా ఘనంగా జరుపుకుంటారని అన్నారు. ప్రపంచంలోనే భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహానీయుడని, అన్ని కులాలకు వైవిధ్యమైన సమాన హక్కులు కల్పించి, పటిష్టమైన భారత నిర్మాణానికి దోహదపడ్డ మహా మేధావి, సమస్త దేశ సంపదను దేశ ప్రజలందరి అవసరాలు తీర్చే విధంగా భారత రాజ్యాంగాన్ని అందించిన మహాశక్తి అంబేద్కర్ గారని ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు సామా రంగారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విట్టల్ రెడ్డి, వివిధ కుల సంఘాల సభ్యులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## వాసవి శ్రీ నిలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు






**హైదరాబాద్, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** వాసవి శ్రీ నిలయంలో అంబేద్కర్ 133 వ జయంతి ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. వేడుకలలో భాగంగా శనివారం విద్యార్థులకు అంబేద్కర్ గురించి వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది.ఇందులో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలిచిన వారికి అంబేద్కర్ 133 వ జయంతి జేబీ రాజు జస్టిస్ చంద్రకుమార్ జస్టిస్ మురళి, జస్టిస్ చిన్న, సీనియర్ ఇంజనీరు యాదగిరి, వారి చేతుల మీదుగా బహుమతులు అందచేయడం జరిగింది. అంబేద్కర్ ఆశయాలు ముఖ్య అతిథులుగా వచ్చినటువంటి, చేసిన విద్యార్థులు నెరవేర్చాల్సిన అవసరం ఎంతె ఉందని తెలిపారు. వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ కొందరివాడు కాదని, అందరివాడు, అంబేద్కర్ మేధావులలో మొదటి వాడని ఆయన చదివిన పుస్తకాలు అంబేద్కర్ గురించి తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరు మీద ఉందని, తెలియజేశారు, ఆర్గనైజర్స్ శంకర్ ఎల్లయ్య సంజీవరావు, విద్యార్థులకు, ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు హనుమంతరావు అందజేశారు.

# ఆ సిఐ సంగతి మరిచారా..?

- అక్రమ కేసులతో వేధించిన సిఐ
- శాఖ పరమైన విచారణ చేపట్టాలని కాంగ్రెస్ శ్రేణుల డిమాండ్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14, (జనం సాక్షి):** ఖమ్మంలో బిఆర్ఎస్‌కు అంటకాగారని ఒక సిఐపై చర్యలు తీసుకున్నారు. జిల్లా నుంచే పంపించేశారు. వన్ టౌన్ సిఐగా పని చేసిన ఓ సిఐ పై చర్యలు తీసుకోవడంలో పోలీస్ శాఖ నిర్లక్ష్యం వహిస్తున్నట్లుగా తెలుస్తుంది. సిఐగా విధుల్లో ఉండి మాజీ మంత్రి చెప్పినట్లుగా వినడంతో పాటుగా మాజీ డిసిపి ఆడించినట్లు ఆడి అనేక మందిని వేధించిన సంగతి అందరికి తెలిసిందే. వన్ టౌన్ ప్రాంతంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఆహ్వానించిన మైనారిటీల ఇండ్ల వద్దకు వెళ్లి వారిపై దాడులు చేసి గంజాయి కేసులు పెడతానని బహిరంగంగా హెచ్చరించాడనే ఆరోపణలు ఉన్నాయి. వారి వ్యాపారాల పై దాడులు చేసి వారిని అనేక విధాలుగా హింసకు గురి చేసాడు. సాబీర్ అనే దివ్యాంగుడు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా సమావేశం ఏర్పాటు చేసేందుకు సిద్ధమైన విషయం తెలుసుకొని అతడిని బైండోవర్ కేసు పేరుతో అమ్మ .. ఆలిని ..తిట్టి అతన్ని మానసిక వేదనకు గురి చేసాడు. అతని వస్త్రాలను తొలగించడంతో విషయం తెలుసుకున్న తుమ్మల యుగంధర్ వన్ టౌన్ కు చేరుకొని చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని ఎంత చెప్పిన వినకుండా వేధించాడు. రహ్మాన్ అనే సామాజిక కార్యకర్త ఇంటికి తుమ్మల యుగంధర్ వెళ్లి వచ్చిన మరుసటి రోజున రహ్మాన్ ని పిలిచి రౌడీ షీట్ తెరిచాడు. ఎన్నికల సమయంలో బూత్ ఏజెంట్ గా వెళ్లకుండా ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు స్టేషన్ లో కూర్చోవాలని హుకుం జారీ చేసాడు. సిపిఐ పార్టీ నాయకుడు యాఖుబ్ అనే వ్యక్తిని స్టేషన్ కు తీసుకు వచ్చి నాటి అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించకపోతే రౌడీ షీట్ తెరుస్తానని హెచ్చరించి భయ భ్రాంతులకు గురి చేసాడనే ఆరోపణలు ఉన్నాయి. వన్ టౌన్ ప్రాంతంలో ఉన్న ఓ వైశ్య వ్యాపారస్థుడి ఇంటి పక్కన స్థలం విషయం కోర్టులో ఉన్నప్పటికి ఉదయాన్నే జీపులో వెళ్లి సెటిల్ చేసుకోరా.. కోర్టు .. గీర్టు జాంతనై అంటూ ఆ ఎలక్ట్రికల్ షాపు యజమానిపై బెదిరింపులకు పాల్పడ్డాడని సమాచారం. చిట్స్ లావాదేవిల వ్యవహారంలో కోర్టు కేసు ఉండగా అక్బర్ అనే న్యాయవాదిని, అతని క్లైంట్ ని బెదిరించడమే కాదు అంతు చూస్తానని హెచ్చరిక జారీ చేసినట్లు తెలిసింది. జర్నలిస్టులతో వివాదం పెట్టుకోగా జర్నలిస్టులు ఏసిపి కార్యాలయం ముందు ఆందోళనకు సిద్ధమైతే ఏసిపి కార్యాలయానికి డిసిపి వచ్చి బహిరంగ క్షమాపణ అడిగే లాగా చేసాడు. వీడియో జర్నలిస్ట్ వీడియో చిత్రీకరిస్తుండగా అతడి ఫోన్ లాక్కొని వన్ టౌన్ ముందుకు వెళ్లి జర్నలిస్టులు ధర్నా చేస్తే దిగి వచ్చి క్షమాపణ కోరాడు. బిఆర్ఎస్ కు వ్యతిరేకంగా తనకు వ్యతిరేకంగా వార్తలు రాస్తావా అంటూ త్రీ టౌన్ ప్రాంతంలో ఉన్న ఓ జర్నలిస్టును వెంబడించి తీసుకొచ్చి బైండోవర్ కేసు పెడతానని బెదిరించాడు. అధికారం ఎక్కడ ఉంటే అక్కడ ఉంటూ పెద్ద పెద్ద నాయకుల పై ఇష్టమొచ్చినట్లు నోరు జారే వ్యక్తి ట్రావెల్స్ నడుపుతున్న వ్యక్తి మాయమాటలు విని బిఆర్ఎస్‌లో ఉన్న యువజన విభాగం నాయకుడిపై ఎలాంటి విచారణ, సాక్ష్యం లేకుండా కేసు నమోదు చేసాడనే ఆరోపణలు ఉన్నాయి. దాంతో ఆ యువ నాయకుడు బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరాడు. వన్ టౌన్ ఎదురుగా పెద్ద స్థాయి వ్యక్తులని చూడకుండా నోటికొచ్చిన పరుషపదజాలంతో విరుచుపడే వాడని వారు కన్నీటి పర్యంతమయ్యారు. కాంగ్రెస్, బిజేపి అని తెలిస్తే చాలు వారిపై ఎలాంటి దాడులకైన తెగపడేవాడు. అతను వచ్చాడంటే కొత్త వివాదానికి పునాది పడినట్లేనని భావించాల్సి ఉండేది. పోలీస్ శాఖ లో పని చేసే అతని కింది స్థాయి సిబ్బందితో సరిగ్గా మెదిలేరకం కాదని సిబ్బందే చెబుతుంటారు. టూ టౌన్ ప్రాంతంలో కాంగ్రెస్ శ్రేణుల పిలుపు మేరకు మునిసిపల్ కార్పోరేషన్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న మహిళల జుట్టు పట్టి లాగి కొత్త వివాదానికి కారణం అయ్యాడు. మిక్కిలినేని నరేందర్, కార్పోరేటర్ మంజుల తో పాటు అనేక మంది పై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసాడు. జుట్టు పట్టి లాగేందుకు యత్నించే సమయంలో పక్కన ఉన్న మహిళ జుట్టు వదలమని చెప్పే క్రమంలో కరిచే విధంగా నోరు తెరిచింది. కరవక ముందే గాయమైనట్లు నటించి తీవ్ర అస్వస్థతతో ఉన్నట్లు ఏసిపి ద్వారా ప్రెస్ నోట్ రిలీజ్ చేయించి వారి పై కేసులు నమోదు చేయించాడనే ఆరోపణలు ఉన్నాయి. మహిళల పై దాడి చేసిన విషయాన్ని కప్పిపుచ్చుకునేందుకు తిరిగి మహిళల పైనే కేసులు నమోదు చేయించాడని వారు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ శ్రేణులను అరెస్ట్ చేయడంపై ప్రజా ప్రతినిధులు వెళ్లి మాట్లాడుతుండగా మహిళ నాయకులపై కేకలు వేసాడు. పోలీస్ స్టేషన్ లో తను ఉద్యోగిలా కాకుండా ఆ స్టేషన్‌కు సామంత రాజులాగా వ్యవహరించాడు. తుమ్మల నాగేశ్వరరావు ప్రధాన అనుచరుడు పత్తి శ్రీనివాస్‌పై నిరాధారంగా నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసాడు. ఏకంగా కత్తి తీసుకొచ్చి దాడి చేసారని చెప్పిన మరుక్షణమే కేసు నమోదు చేసి ప్రతి పక్షం పై అక్కసు వెళ్లగక్కాడు. ఈ సీఐకి గతంలో కొందరు సాటి మహిళా పోలీసులతో వివాహేతర సంబంధాలున్నాయి. రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన చరిత్ర ఉంది. పువ్వాడ అజయ్ కు అంత భారీగా మెజారిటీ తగ్గడానికి మాజీ డిసిపి ఎంత కారణమో .. మాజీ వన్ టౌన్ సిఐ అంతే కారణమనేది జగమెరిగిన సత్యం. తుమ్మల యుగంధర్ తో దురుసుగా ప్రవర్తించి , పొంగులేటి వర్గీయులను హింసించిన ఖాకీ పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## అందరివాడు అంబేద్కర్



**ఖమ్మం, ఏప్రిల్ 14, (జనం సాక్షి):** సమాజంలోని అసమానతలను ఎదుర్కొని చదువు అనే ఆయుధం తో దేశ చరిత్రను తిరగ రాసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరి వాడని టీఎస్జీవోస్ జిల్లా కార్యదర్శి ఆర్ వి ఎస్ సాగర్ అన్నారు. అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని టీఎస్జీవోస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గం భావితరాలకు ఆదర్శప్రాయమని, ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. దేశం కనిపించే విధంగా రాజ్యాంగాన్ని రచించి జాతికి అంకితం చేసిన ఘన చరిత్ర ఆయన సొంతమని కొనియాడారు. కార్యక్రమంలో టీఎస్జీవో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ నందగిరి శ్రీను, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చుంచు వీరనారాయణ, ఖమ్మం నగర కార్యదర్శి కట్టా నవీన్, మాజీ జిల్లా అధ్యక్షులు రంగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు సైదులు, బాధ్యులు సత్యనారాయణ, నారాయణ, ప్రసాద్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన ముద్దగొని సతీష్ కుమార్ గౌడ్



**ఎల్బీనగర్, ఏప్రిల్ 14 (జలం సాక్షి) :** బడుగు బల హీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా.బీ ఆర్.అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా ఆదివారం నాడు సాహెబ్ నగర్ గ్రామంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో ఘనంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దగోని సతీష్ కుమార్ గౌడ్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సతీష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నేటి యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని , వారు దేశానికి చేసిన సేవలను స్మరిస్తూ వారి ఆశయసాధనకు దేశ ప్రజలందరూ కృషి చేయాలని రాజ్యాంగ స్ఫూర్తిని నిలపాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో.ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ జగన్ మోహన్ బిక్షపతి గంగం శివశంకర్ మహేష్ గంగంరాజు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
15 ఏప్రిల్ 2024

# కవిత అరెస్టుపై అసత్య ప్రచారాలు



- మోడీతో జోడీ కట్టకపోతే ఈడీ, సీబీఐలతో దాడులా?
- బీఆర్ఎస్ నేత బాల్క సుమన్

హైదరాబాద్, ఏప్రిల్ 14 (జనంసాక్షి) : ఎమ్మెల్సీ కవిత అరెస్టుపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ దుర్మార్గపు పాలన సాగిస్తోందని.. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ చెప్పలేదా అని ప్రశ్నించారు. దేశంలో అనేక ఘర్షణలకు బీజేపీ విధానం కారణమన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ దుర్మార్గపు పాలన సాగిస్తోందని.. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ చెప్పలేదా అని ప్రశ్నించారు. దేశంలో అనేక ఘర్షణలకు బీజేపీ విధానం కారణమన్నారు. కర్ణాటక బీజేపీ ఎంపీ రాజ్యాంగాన్ని మారుస్తామని అన్నారని.. తెలంగాణ పుట్టుకను మోదీ అవమానించారన్నారు. తెలంగాణలో ఏడు మండలాలను ఆంధ్రాలో కలిపారని.. మోదీతో జోడీ కట్టకపోతే ఈడీ, సీబీఐ వస్తాయని ఆరోపించారు. ఉత్తర భారతంలో మోదీకి కొరకరాని కొయ్యగా మారిన అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారన్నారు. దక్షిణ భారతంలో కేసీఆర్ కుమార్తె కవితను అన్యాయంగా జైలులో పెట్టారన్నారు. లిక్కర్ కేసులో ఉన్న మాగుంట శ్రీనివాస్ రెడ్డి ఏపీలో ఎన్డీఏ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారన్నారు. అజిత్ పవార్, ప్రఫుల్ పటేల్, హిమంత బిశ్వ శర్మ, యామిని ఏపీలో సీఎం రమేశ్, కొత్తపల్లి గీత సుజనా చౌదరి, అమరీందర్ సింగ్, సువేందు అధికారి బీజేపీలో చేరగానే కేసులు మాఫీ చేశారన్నారు. బీజేపీ వాషింగ్ పౌడర్ నిర్మాగా మారిందన్నారు. ఢిల్లీ లిక్కర్ కేసులో ఏమి లేకపోయినా కక్ష కట్టి అరెస్టు చేశారన్నారు. కేసీఆర్‌ని ఏం చేయలేక కవితను అరెస్టు చేశారన్నారు. బీజేపీ మేనిఫెస్టోలో మొత్తం అబద్ధాలు ఉన్నాయన్నారు. బీజేపీ అబద్ధాల ఫ్యాక్టరీగా మారిందని.. కేసీఆర్, అరవింద్ కేజ్రీవాల్‌ను తట్టుకోలేకనే అరెస్టులు చేశారన్నారు. లిక్కర్ కేసులో ఉన్న వాళ్లు బీజేపీకి చందాలు ఇచ్చారన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు తెలంగాణ ప్రయోజనాకు అవసరం లేదన్నారు. తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు కర్రు కాల్చి వాత పెట్టాలన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఎవరిని పట్టించుకోవడం లేదన్నారు. మోదీతో కుమ్మకై తెలంగాణలో బలహీన అభ్యర్థులను పెట్టారన్నారు. బడే భాయ్, ఛోటా భాయ్ ఒక్కటి అయ్యారని.. పార్లమెంట్ ఎన్నికల తర్వాత రేవంత్ రెడ్డి బీజేపీలో చేరుతారన్నారు. శ్వేతపత్రాలు, కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ పేరుతో కాలం వెల్లదీస్తున్నారన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డికి మోదీ సహకారం అందించారన్నారు. బండి సంజయ్‌ని ఎందుకు అధ్యక్షుడుగా తొలగించారన్నారు. రైతుబంధును ఆపాలని రేవంత్ రెడ్డి సీఈసీకి ఫిర్యాదు ఇవ్వగానే రైతుబంధు ఆపారని.. బీజేపీని గెలిపించడానికి రేవంత్ రెడ్డి బలహీన అభ్యర్థులను పోటీలోకి దించారన్నారు. ధర్మపురి అరవింద్ రేవంత్ రెడ్డిని బీజేపీలోకి ఆహ్వానించి బయటపడ్డారన్నారు. బీఆర్ఎస్ పార్టీకి పది లోక్‌సభ స్థానాలు వస్తాయన్నారు. నిజామాబాద్‌తో సంబంధం లేకపోయినా లేకపోయినా జీవన్ రెడ్డికి ఎంపీ టిక్కెట్ ఇచ్చారన్నారు. పరాన్న జీవులకు రేవంత్ రెడ్డి టిక్కెట్లు ఇచ్చారన్నారు.

# రేవంత్‌కు భవిష్యత్ ఉంది.. కాంగ్రెస్‌కు లేదు

- అసమర్థుడిగా మారిపోతాడు..
- రేవంత్ రెడ్డిపై ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, ఏప్రిల్ 4 (జనంసాక్షి) : సీఎం రేవంత్ రెడ్డిపై నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మామూలుగా అయితే సీఎం రేవంత్ రెడ్డి సమర్థుడు అని అన్నారు. అదే కాంగ్రెస్‌లో ఉంటే ఆయన అసమర్థుడిగా మారిపోతారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి చాలా రాజకీయ జీవితం ఉందని.. మరో 15 ఏళ్లపాటు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉంటారని మాత్రం భవిష్యత్తు లేదని అన్నారు. అందుకే భవిష్యత్తు గురించి ఆలోచించుకోవాలని హితవుపలికారు. బీజేపీలో చేరాలని ఆహ్వానించారు. రేవంత్ బీజేపీలోకి వస్తే ఓ స్నేహితుడిలా స్వాగతిస్తానని అన్నారు. రేవంత్ రెడ్డి హిందువు అయితే జ్ఞానవాపి, మథురపై తన స్టాండ్ ఏంటో చెప్పాలని ధర్మపురి అర్వింద్ డిమాండ్ చేశారు. కేజ్రీవాల్ జైలు నుంచి పాలన చేయడాన్ని రేవంత్ రెడ్డి సమర్థిస్తున్నారని అన్నారు. అంటే రేవంత్ కూడా జైలు నుంచి పరిపాలన చేయడానికి ప్రిపేర్ అవుతున్నారా? అని ఎద్దేవా చేశారు.



# ఆర్థిక ఇబ్బందులతో ఆటో డ్రైవర్ ఆత్మహత్య

హైదరాబాద్, ఏప్రిల్ 14 (జనంసాక్షి) : గిరాకీలేక.. బతుకుదారి కనిపించక ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడుతుండటంతో వారి కుటుంబాలు రోడ్డునపడుతున్నాయి.

చేసిన అప్పులు కట్టలేక బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. తాజాగా చాంద్రాయణగుట్ట బార్కస్ ప్రాంతానికి చెందిన సాలెబిన్ అహ్మద్ మస్కతి(35) అనే ఆటో డ్రైవర్ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

ఇటీవల ఆర్థిక ఇబ్బందులు తలెత్తడం, అప్పులు కూడా ఎక్కువ కావడంతో అప్పు ఇచ్చిన వారు ఒత్తిడి తట్టుకోలేక పోయాడు. దీంతో అతడు చెట్టుకు ఉరేసుకుని చనిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మోటార్ సైకిల్ రేసింగ్ పెట్టుకుని నడిపితే కఠిన చర్యలు

- వరంగల్ ఏసిపి నందిరాం నాయక్

వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 14 (జనం సాక్షి) : వరంగల్ పోలీస్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లు మట్టవాడ, ఇంతేజర్గంజ్ మరియు మిల్స్ కాలనీ పరిధిలో కొంతమంది మోటార్స్ సైకిల్ వాహనదారులు రోడ్డుపై మోటార్ సైకిల్ రేసింగ్ పెట్టుకుని ఇతరులకు అసౌకర్యము కలిగిస్తూ రోడ్డు ప్రమాదాలకు కారకులు అవుతున్నారు, వాహనములు అతివేగంగా నడుపుతూ ప్రమాదలకు కారకులవుతున్నారు అలాంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ ఎ సి పి నందిరాం నాయక్ తెలిపారు. రాయల్ ఎన్ఫీల్డ్ మరియు ఇతర మోటార్ సైకిల్ వాహనదారులు అట్టి బండి యొక్క సైలెన్సర్ మార్చి మరియు హరన్ మార్చి సౌండ్ పొల్యూషన్ చేస్తూ వృద్ధులకు, చిన్న పిల్లలకు, మహిళలకు మరియు అనారోగ్యం ఉన్నవారికి అసౌకర్యం కల్పిస్తున్నారు మరియు తల్లి తండ్రులు తమ యొక్క మైనర్ పిల్లలకు డ్రైవింగ్ లైసెన్సు లేకుండా మోటార్ సైకిల్ ఇస్తున్నారు, పిల్లలు అట్టి మోటార్ సైకిల్ రోడ్డుపై అతి వేగంగా నడుపుతూ ప్రమాదాలకు కారకులవుతున్నారు. తల్లి తండ్రులు తమ యొక్క పిల్లలకు డ్రైవింగ్ లైసెన్సు లేకుండా మోటార్ సైకిల్ ఇవ్వ గూడదు. ఈ విధంగా ఎవరైనా చేస్తే వారిపై మోటార్ వాహన చట్ట ప్రకారం కఠిన చర్య తీసుకోబడును మరియు వారి యొక్క మోటార్ సైకిల్ ను సీజ్ చేసి న్యాయస్థానమునకు పంపించడం జరుగుతుందని ఏసిపి పేర్కొన్నారు




# ఆస్తి తగాదాల విషయంలో ఒకరికి రిమాండ్

పలిమెల, ఏప్రిల్ 14 (జనంసాక్షి) : పలిమెల మండల కేంద్రంలో ఆస్తి తగాదాల విషయంలో ఒకరిని రిమాండ్ నిమిత్తం జైలు కి పంపించారు. పలిమెల ఎస్సై తమాషా రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పలిమెల గ్రామం లోని దండెర భాను చందర్(30) తన బాబాయ్ అయిన దండెర మహేష్ తండ్రి చిన్న రామయ్య పై ఆస్తి తగాదాల విషయమై పథకం ప్రకారం దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. బాధితుడు దండెర మహేష్ భార్య అయిన దండెరా నిరోష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి జైలుకి తరలించడం జరిగింది అని తెలిపారు. ఆస్తి తగాదాల విషయంలో కానీ, పాత కక్షల వల్ల కానీ ప్రత్యక్ష దాడులకు దిగకుండా ఫిర్యాదు చేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని, గొడవలు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు అని ఎస్సై తమాషా రెడ్డి హెచ్చరించారు.

# చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయం

- రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త




హైదరాబాద్, ఏప్రిల్ 14 (జనంసాక్షి) : చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. హైదరాబాద్ లోని వనస్థలిపురంలోఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా కోశాధికారి చింతల రజనీకాంత్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తాను శాలువతో సన్మానించారు. తదనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా..టూరిజం పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ.. రోజురోజుకు ఎండ తీవ్రత బాగా పెరగడం వలన ప్రజలు వేసవి తాపానికి వేడిమికి గురి అవుతున్నారు. వేసవికాలంలో అనేక అవసరాలకు బయటికి వచ్చే వారికి, ప్రజలు.. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల తీవ్ర ఇబ్బందుల పడుతున్నారని అన్నారు. వారి ఇక్కట్లను గుర్తించి జన సంచార ప్రాంతాల్లో వారి దాహం తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం చాలా ఉపయోగకరమైనదన్నారు. ప్రజలు, ప్రయాణికులు బయటికి వచ్చినప్పుడు, ప్రయాణాలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. వేసవికాలంలో ప్రజలకు, దాహార్తిని తీర్చడం కొరకు స్వచ్ఛంద సంస్థలు ప్రత్యేక చొరవ తీసుకొని చలివేంద్రాలను ఏర్పాటు చేయడంలో వారి సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల రజినికాంత్, పిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు రాము గౌడ్ ప్రసన్న వనస్థలిపురం కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి, కటకం శ్రీనివాస్ గుప్తా, ఐవీఎఫ్ యూత్ ట్రెసరర్ నరేష్ గుప్త, సికింద్రాబాద్ జోన్ అధ్యక్షుడు రవికుమార్ , మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సంబు పాండయ్య గుప్త,వనస్థలిపురం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు విజయ్ కుమార్ ,వెంకటేష్ గుప్త,భావన శ్రీనివాస్ వెంకటేష్ గుప్తా, ఐవీఎఫ్ మహిళా సంఘం నాయకురాళ్లు, ఐవీఎఫ్ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ త్యాగాలు మరువలేనివి


- కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అబ్దుల్ జమీల్



కరీంనగర్, ఏప్రిల్ 14 (జనంసాక్షి) : భారత రాజ్యాంగ నిర్మాత విశ్వరత్న బాబా సాహబ్ అంబెడ్కర్ త్యాగాలు మరువలేనివని, ఆయన దేశం కోసం చేసిన సేవను భారతీయ ప్రజలు విలువ కట్టలేరని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అబ్దుల్ జమీల్ అన్నారు. బాబా సాహబ్ అంబెడ్కర్ 133వ జయంతి సందర్భంగా దుర్గమ్మగడ్డలోని అంబెడ్కర్ విగ్రహాన్ని ఆయన పూల దండ వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేకంగా బహుజన ప్రజలైన (ఎస్.సి, ఎస్.టి, బీసీ, మైనారిటీ) ఆత్మగౌరవం, సమానత్వం, ఉన్నత విద్య, సమాన అవకాశాలు, రాజకీయ చైతన్యం, సామాజిక చైతన్యం మరియు సమాజంలో జరుగుతున్న హింస దౌర్జన్యానికి వ్యతిరేకంగా ప్రశ్నించడం గల అద్భుతమైన సేవలు విస్మరించలేమన్నారు. ఆయన కలలను సంపూర్ణం చెయ్యడమే ఆయనను నిజమైన నివాళి అని, ఆ కలలు సాకారం కావాలంటే బహుజన ప్రజలు ఒకరిని మరొకరు గౌరవించుకుంటు బహుజనులలో ఐక్యత నిర్మాణం తప్ప వేరే దారి లేదని అన్నారు.

# వాసవి శ్రీ నిలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు





హైదరాబాద్, ఏప్రిల్ 14 (జనంసాక్షి) : వాసవి శ్రీ నిలయంలో అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలుఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా 13న నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుతులు జెబీ రాజు జస్టిస్ చంద్రకుమార్ జస్టిస్ మురళి, ఆంధ్రప్రదేశ్ కృష్ణాజిల్లా నుంచి వచ్చిన జస్టిస్ చిన్న, సీనియర్ ఇంజనీరు యాదగిరి, వారి చేతుల మీదుగా అందజేశారు. అంబేద్కర్ ఆశయాలు నేటితరం విద్యార్థులు, నెరవేర్చాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్ కొందరివాడు కాదని, అందరివాడు, అంబేద్కర్ మేధావులలో మొదటి వాడని ఆయన చదివిన పుస్తకాలు అంబేద్కర్ గురించి తలవాల్సిన అవసరం ప్రతి ఒక్కరు మీద ఉందని, తెలియజేశారు, ఆర్గనైజర్స్ శంకర్ ఎల్లయ్య సంజీవరావు, అక్కుర్రఘునందన్ అలివేలుమంగా, ఇంకా వాసవి వాసవి శ్రీ నిలయంలో , జరిగిన వేడుకలకు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, విద్యార్థులకు, ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు, కాంట్రిబ్యూట్ చేసినహనుమంతరావు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, విద్యార్థులు పుస్తక పఠనం చేస్తూ మేధావుల గురించి, రాజ్యాంగం గురించి, చదివి ఆయన చేసిన ఆడవాళ్ళ ఆకులు సమానత్వం సౌభాతృత్వం తెలుసుకోవాల్సిన అవసరం బాధ్యత మనందరి మీద ఉందన్నారు.

# ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో విరాళం



హైదరాబాద్, ఏప్రిల్ 14 (జనంసాక్షి) : హైదరాబాద్ నాగోల్ లోని ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంప్ కార్యాలయానికి ఖుషి కాలనీ, సురారం, సికింద్రాబాద్ కి చెందిన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నిరుపేద కుటుంబం రత్నప్రభ – చంద్ర శేఖర్‌ల కూతురు విష్ణు పల్లవి వివాహం కోసం ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో విరాళం ఇచ్చారు. ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త చేతుల మీదుగా మంగళ సూత్రం, మెట్టెలు,చీర, గాజులు అందజేశారు. కార్యక్రమంలో పెళ్లి కూతురు, శ్రీధర్, పల్లవి, జై దామోదరం కౌన్సిలర్,దాసు, నరేష్, రాకేష్, బాలరాజు, శివకుమార్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# సంస్కరణలకు ఆద్యుడు డా.బి.ఆర్ అంబేద్కర్

టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా



హైదరాబాద్, ఏప్రిల్ 14 (జనంసాక్షి) : సంస్కరణలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆద్యుడని టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. హైదరాబాద్ లోని చంపాపేట్ చౌరస్తాలో డా.బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని వివిధ సంఘాల, రాజకీయ పార్టీల నాయకులతో కలిసి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆ మహనీయుడు అందించిన సేవలను, సమ సమాజ భారత నిర్మాణం కోసం వారు చేసిన అజరామర కృషిని త్యాగాలను స్మరించుకున్నారు. అంబేర్‌లోని నాయకత్వ లక్షణాలను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో.. సామ రంగారెడ్డి చంపాపేట మాజీ కార్పొరేటర్,గణేష్, దళిత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNI No. APTEL/2002/12105